ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 08.12.2024 | సంపుటి : 11 సంచిక : 145 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ
Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



ఇకపై ఏటా 'ప్రపంచ ధ్యాన దినోత్సవం'..

డిసెంబరు 21న నిర్వహణ

ఏకగ్రీవంగా ఆమోదించిన ఐరాస

న్యూయార్క్(జనంసాక్షి): ఈ ఆధునిక యుగంలో నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే వారికి మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటివి అవసరమని చాలామంది నిపుణులు చెబుతుంటారు.

మిగతా 2లో..

ఇండియా కూటమికి సారథ్యం వహిస్తా

భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా

మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

కోల్‌కత్తా(జనంసాక్షి): ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై

మిగతా 2లో..

కేసీఆర్ ప్రజలకెందుకు దూరంగా ఉంటున్నారు?

ప్రతిపక్షపాత్ర ఎందుకు పోషించడం లేదు?

- ఓడినా మా నాయకులు ప్రజల్లో ఉన్నారు
- కానీ ఆయన ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు
- తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిది
- ప్రత్యేకరాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి ఈ ప్రాంతవ్యక్తే

గంధంవారి గూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్

నల్గొండ(జనంసాక్షి): ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష నేత పాత్ర పోషించారా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాల ప్రారంభోత్సవం, నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేసిన తర్వాత గంధంవారి గూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిది. ఉద్యమంలో ఆత్మబలిదానం

మిగతా 2లో..

- నల్గొండలో కృష్ణా జలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది
- గంధంవారి గూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్
- ఉదయసముద్రం ఎత్తిపోతల పైలాన్ ఆవిష్కరించి బ్యాలెన్సింగ్ జర్వాయర్‌లోకి నీటిని విడుదల చేసిన సీఎం

పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా..

- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్

2లో

అందుబాటులోకి వైటీపీఎస్ రెండో యూనిట్

జాతికి అంకితం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

2లో

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

9న కార్యక్రమానికి కేసీఆర్,కిషన్‌రెడ్డిలను ఆహ్వానించిన మంత్రి పొన్నం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈనెల 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం అందజేశారు. ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రిక ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమానికి తప్పకుండా రావాలంటూ పిలిచారు. ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి

మిగతా 2లో..

తెలంగాణతల్లి రూపం మార్చడంపై హైకోర్టులో పిటిషన్

విగ్రహ ప్రతిష్ఠ నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని జూలూరు గౌరీశంకర్ వినతి

2లో

అంబేడ్కర్‌వర్శిటీ వీసీగా ఘంటా చక్రపాణి

- టీఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నిర్మాత దిల్‌రాజు
- గవర్నర్ ఆమోదంతో ప్రభుత్వం ఉత్తర్వులు
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఇరువురు

హైదరాబాద్(జనంసాక్షి): డాక్టర్‌బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా సీనియర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియమితులయ్యారు. ప్రభుత్వ సిఫారసుతో ఆయన నియామకానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ఈ పదవిలో

మిగతా 2లో..

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు నూతన ఆవిష్కరణలు

- మంత్రి శ్రీధర్ బాబు
- హైగ్రేడ్ బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

హైదరాబాద్(జనంసాక్షి) : గ్రీన్ వర్భ్ బయో అనే సంస్థ హబ్సిగూడలోని సిఎస్ఐఆర్-ఐఐసిటి సాంకేతిక సహకారంతో రూపొందించిన జీవ శైథిల్య (మట్టిలో కలిసిపోయే) ప్లాస్టిక్ ఉత్పత్తులను కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజి మంత్రి డా. జితేంద్ర సింగ్, మంత్రి శ్రీధర్ బాబు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ జీవ శైథిల్య ప్లాస్టిక్ తో ఇళ్లలో ఉపయోగించే టేబుల్ వేర్, పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా తయారు చేసిన ఉత్పత్తులను గ్రీన్ వర్భ్ బయో మార్కెట్లోకి ప్రవేశ పెడుతుంది. ఒక్క సారి వాడి వ్యర్థాలుగా పారేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్థానాన్ని ఈ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ భర్తీ చేసేలా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇటువంటి పరిశోధనలను ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా అన్నారు. ఒక్క సారి మాత్రమే ఉపయోగపడే సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల తీవ్రమైన కాలుష్య సమస్య ఉత్పన్నమవుతోందని ఆయన వెల్లడించారు. సంప్రదాయ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి సుస్థిరాభివృద్ధి వైపు పయనించడానికి నూతన ఆవిష్కరణలు తోడ్పడతాయని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కాలుష్య రహిత ఉత్పత్తుల పరిశోధనలను తెలంగాణా రాష్ట్రం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఐక్యరాజ్య సమితి తీర్మానాల

మిగతా 2లో..

అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లిన కారు..

ఐదుగురు యువకుల జలసమాధి

చెరువులోకి దూసుకెళ్లిన కారు..

భూదాన్ పోచంపల్లిలోని జలాల్‌పూర్‌లో చోటు చేసుకున్న ఘటన

మృతులు హైదరాబాద్ వాసులుగా గుర్తింపు

భూదాన్ పోచంపల్లి(జనంసాక్షి): భూదాన్ పోచంపల్లి మండలంలోని జాలాల్ పూర్ గ్రామ శివారు ప్రాంతంలో మూల మలుపు వద్ద కారు అదుపు తప్పి చెరువులో పడిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుండి వలిగొండ వెళ్తుండగా మార్గ మధ్యలో భూదాన్ పోచంపల్లి మండలం, జలాల్ పూర్ గ్రామ శివారులోని మూల మలుపు వద్ద వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెరువులో పడిపోవడంతో కారులో ఉన్న 5 గురు యువకులు ఈత రాక మృతి చెందారు.

మిగతా 2లో..

మహిళలకు ఏటా రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు

వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తాం:ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి): మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.



తెలంగాణలో మరోసారి భూప్రకంపనలు

మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో కంపించిన భూమి

రిక్టర్ స్కేలుపై తీవ్రత 3.0గా నమోదు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1.22 గంటల ప్రాంతంలో కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని ప్రభావంతో కృష్ణ పరివాహక ప్రాంతంలో, జూరాల ప్రాజెక్టుకు ఎగువ, దిగువన ప్రాంతాల్లో భూప్రకంపలు వచ్చాయి. మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా

మిగతా 2లో..

ఇకపై ప్రతీ ఇంటికీ ఇంటర్నెట్ సేవలు

అత్యంత చౌకగా టి ఫైబర్ ద్వారా కనెక్షన్

రాష్ట్రవ్యాప్తంగా 2096 కి పైగా గ్రామపంచాయతీలో అందుబాటులోకి రానున్న సేవలు

ఈ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు

హైదరాబాద్(జనంసాక్షి): ఇకపై తెలంగాణలో అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది. ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబిబిఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ అందివ్వనుంది ప్రభుత్వం. ఇందులో పలు తెలుగు ఓటీటీలు కూడా అందుబాటులో ఉంటాయి. మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2096 కి పైగా

మిగతా 2లో..



AFFORDABLE INTERNET CEVECTION
300 HIGH-SPEED CONNECTION
AFFORDABLE INTERNET REVOLUTION

తెలంగాణలో బీజేపీకి అధికారం ఖాయం

పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. 13 రాష్ట్రాల్లో భాజపా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి పాలిస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో అత్యధిక సీట్లతో విపక్షంలో ఉన్నాం.. ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా గెలుస్తుందన్నారు. మహారాష్ట్రలోనూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో నడ్డా ప్రసంగించారు."కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోంది. ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిన పార్టీ కాంగ్రెస్. భాజపాతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గెలవలేదు. రేవంత్ ప్రభుత్వం

మిగతా 2లో..

గాజా ఆస్పత్రి వద్ద ఇజ్రాయెల్ వైమానిక దాడులు

ఘటనలో 29 మంది మృతి

గాజాస్ట్రిప్(జనంసాక్షి): గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఉత్తర గాజాలోని అద్వాన్ ఆస్పత్రి పరిసరాల్లో ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో నలుగురు వైద్య సిబ్బంది సహా 29 మంది పాలస్తీనా వాసులు మృతి చెందినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద చిక్కుకొని చాలా మంది గాయపడ్డారని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడులతో సుమారు లక్షమంది పాలస్తీనియన్లు సరైన ఆహారం, వైద్య సదుపాయాలు లేక అలమటిస్తున్నారని పాలస్తీనియన్ సివిల్ ఎమర్జెన్సీ సర్వీసెస్ పేర్కొంది. గాజాలోని ఆసుపత్రుల్లో వైద్య సామగ్రి, మానవ వనరుల కొరత అధికంగా ఉందని అక్కడి అరోగ్య శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో ఇప్పటి వరకు 44,600 మంది పాలస్తీనియన్లు మరణించారని..అందులో మహిళలు, పిల్లలు అధికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఓ వైపు ఒప్పందం దిశగా అడుగులు పడుతున్నా.. దాడులు మాత్రం తగ్గకపోవడం ఆందోళనకరంగా మారింది.

మిగతా 2లో..

లగచర్ల బాధితులపై వేధింపులు మానుకోవాలి

వారి పోరాటానికి అండగా ఉంటా :కేటీఆర్

అసెంబ్లీలో ఈ అంశం లేవనెత్తుతానని వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
08.12.2024

తెలంగాణలో మరోసారి భూప్రకంపనలు

భూ ప్రకంపనలు వచ్చాయి. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో దాని ప్రభావం కనిపించినట్టు పేర్కొన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇంతకుముందు 2018లో చివరిసారిగా తెలంగాణలో భూమి కంపించింది. కాగా 5 కన్నా అధిక తీవ్రతతో దక్షిణ భారతంలో భూమి కంపించడం 55 ఏండ్ల తరువాత అదే మొదటిసారి. భూకంపాలు సంభవించే ప్రాంతాలను, వాటి తీవ్రత దృష్ట్యా జోన్2, జోన్-3, జోన్-4, జోన్-5గా నాలుగు జోన్లుగా విభజించారు. జోన్-5 అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతం. అతితక్కువ తీవ్రత కలిగిన ప్రాంతం జోన్-2. ప్రస్తుతం తెలంగాణ అతి తక్కువ స్థాయి భూకంపాలు సంభవించే జోన్-2లో ఉంది. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫాల్ట్ జోన్ ఉంది. ఇది భూకంపానికి కారణమవుతుంది. ఫాల్ట్ జోన్ అంటే భూమి అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒకదానితో ఒకటి అకాస్మాత్తుగా జారిపోయే ప్రదేశం. ఒక్కోసారి అంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే అపారమైన శక్తి భూకంపాలుగా వస్తుంది. గోదావరి బేసిన్‌లో పలు చోట్ల పగుళ్లు, లోపాటు ఉన్నట్లు భూకంప శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇదే ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

స్వల్పకాలంలోనే మూడుసార్లు భూకంపం

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

ఇకపై ప్రతీ ఇంటికీ ఇంటర్నెట్ సేవలు

గ్రామపంచాయతీలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితోపాటు 30 వేలకు పైగా ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీ ఫైబర్ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. తొలి దశలో తెలంగాణలోని పలు జిల్లాలలో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి మీదగా టీ ఫైబర్ ట్రైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఈ తరహా పథకానికి శ్రీకారం చుట్టారు. సాధారణ స్పీడ్ తో పాటు హై స్పీడ్ సేవలను సైతం గ్రామీణ స్థాయి ప్రజలకి ప్రభుత్వం అందించనుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం టి ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు అత్యంత తక్కువ ధరకు ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తొలి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలోని పలు గ్రామాలకు ఈ ట్రయల్ సేవలను అందించనున్నారు%ూ%ఈ నెల 8 న సీఎం రేవంత్ రెడ్డి ఈ సేవల్ని ప్రారంభించనున్నారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు అధికారులు మ్యాప్ రెడీ చేశారు.

సంప్రదాయ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు నూతన ఆవిష్కరణలు

మేరకు పర్యావరణానికి పెను ప్రమాదంగా పరిణమించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరముందని చెప్పారు. అందులో భాగంగా బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులు పెద్ద ఎత్తున అందుబాటులోకి రావాలని ఆకాక్షించారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు గ్రీన్ వర్స్ బయో లాంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని శ్రీధర్ బాబు ప్రశంసించారు. బయో ప్లాస్టిక్స్ వినియోగం అన్ని రంగాల్లో అవసరమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ ఐఆర్-ఐఐసిటి డైరెక్టర్ డా. డి. శ్రీనివాస రెడ్డి గ్రీన్ బయోవర్స్ డైరెక్టర్ రిషికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇకపై ఏటా డిసెంబరు 21న ‘ప్రపంచ ధ్యాన దినోత్సవం’..

ఈ క్రమంలోనే యోగాను విశ్వవ్యాప్తం చేసేందుకు పదేళ్ల కిందట భారత్ చేసిన ప్రతిపాదనను ఐరాస ఆమోదించి ఏటా యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. తాజాగా ధ్యాన దినోత్సవం కూడా నిర్వహించేందుకు భారత్ సహా కొన్ని దేశాలు తీర్మానం తీసుకొచ్చాయి. దీనికి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. డిసెంబరు 21 తేదీని ‘ప్రపంచ ధ్యాన దినోత్సవం గా నిర్ణయించింది. ఈ విషయాన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు. “సమగ్ర శ్రేయస్సు, అంతర్గత పరివర్తన కోసం ఒక రోజు..! ఏటా డిసెంబరు 21న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించుకునేందుకు భారత్ సహా ఇతర దేశాలు తీసుకొచ్చిన తీర్మానాన్ని ఐరాస ఆమోదించింది. వసుధైక కుటుంబం అనే సూత్రాన్ని బలంగా విశ్వసించే భారత్.. ప్రపంచశ్రేయస్సు కోసం పాటుపడుతోంది. డిసెంబరు 21వ తేదీకి ఓ ప్రత్యేకత ఉంది. భారత సంప్రదాయం ప్రకారం శీతాకాల అయనాంతం అంటే ఉత్తరాయనంలో అడుగుపెట్టే రోజు ఇది. చాలా పవిత్రమైన రోజు” అని ఆయన రాసుకొచ్చారు. ఈసందర్భంగా పదేళ్ల క్రితం ఐరాసలో యోగాపై భారత్ చేసిన ప్రతిపాదనను గుర్తుచేసుకున్నారు. వేసవి అయనాంతం అంటే దక్షిణాయంలోకి ప్రవేశించేరోజు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని చేసిన ప్రతిపాదనకు 2014లో ఐరాస ఆమోదం తెలిపిందన్నారు. గత దశాబ్దకాలంలో ఇది ఉద్యమంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది యోగాను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకున్నారన్నారు. ధ్యాన దినోత్సవ నిర్వహణ కోసం లిచిటెన్‌స్టీన్ తీర్మానం తీసుకురాగా.. భారత్‌తో పాటు శ్రీలంక, నేపాల్, మెక్సికో, ఆండోరా, బంగ్లాదేశ్, లగ్జెంబర్గ్, పోర్చుగల్, బల్గేరియా వంటి దేశాలు కో-స్పాన్సరర్‌గా ఉన్నాయి. 193 మంది సభ్యులున్న ఐరాస జనరల్ అసెంబ్లీ శుక్రవారం (స్థానిక కాలమానం ప్రకారం) సమావేశమై దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఇండియా కూటమికి సారథ్యం వహిస్తా

భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు. కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయకపోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది. బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి.

కేసీఆర్ ప్రజలకెందుకు దూరంగా ఉంటున్నారు?

చేసుకున్న శ్రీకాం తాచారి నల్గొండ వ్యక్తే. నల్గొండలో అడుగుపెట్టి నప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుంది. నల్గొండలో కృష్ణా జలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారు. కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైంది. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ నష్టం జరిగింది. గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయి. ఈ జిల్లాలో కృష్ణా జలాలను ప్రవహింపజేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి దేశానికే తలమానికంగా తీర్చిదిద్దుతాం. వరి పండిస్తే ఉరేసుకున్నట్టే నని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 8,500 ఐకేపీల ద్వారా రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. 2.70లక్షల ఎకరాల్లో సన్న వడ్లను నల్గొండ జిల్లా రైతులు పండించారు. మూడ్రోజుల్లో రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులు చెల్లిస్తున్నాం. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. కేసీఆర్‌కు ఒక్కటే చెబుతున్నా.. గెలిస్తే అధికారం చలాయిస్తాం.. ఓడిపోతే ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతామనే విధానం సరికాదు. మే మంతా ఎన్నికల్లో ఓడినా గెలిచినా.. ప్రజల్లోనే ఉన్నాం. మా ఎమ్మెల్యేలను లాక్కున్నా ఎక్కడా వెనకడుగు వేయలేదు. ఏడాది గడుస్తున్నా.. ఎప్పుడైనా ప్రతిపక్షనేత పాత్ర పోషించారా? గెలిస్తే ఉప్పొంగిపోవడం.. ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదు. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తాం. సన్నాలనే రేషన్, మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తాం. మూసీ వద్దని అడ్డంపడే వాళ్లకు ఘోరీ కట్టే శక్తి మీకుంది. మూసీ ప్రక్షాళన చేయాలా? వద్దా? నల్గొండ జిల్లా ప్రజలు ఆలోచించాలి. ఎవరు అడ్డొచ్చిన మూసీ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

అందుబాటులోకి వైటీపీఎస్ రెండో యూనిట్

ప్రారంభించి జాతికి అంకితం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

దామరచర్ల(జనంసాక్షి): తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనం కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగాయి. ఒకవైపు పనులు ఊపందుకుంటున్న సమయంలోనే ప్లాంట్ నిర్మాణంలో ప్రభుత్వం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఈ ప్లాంట్ లో 50 శాతం దేశీయ బొగ్గును, 50 శాతం విదేశీ బొగ్గును వినియోగించాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వినియోగించనుందని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీ+ు%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. మరోవైపు కరోనా మహమ్మారితో 10వేల మంది కార్మికులు స్వరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో రెండేళ్ల పాటు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ సర్కార్ ఏర్పడింది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఎన్జీటీ క్లియరెన్స్‌ను తీసుకోవడంతోపాటు, ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి 22 కిలోమీటర్ల పైపు లైన్ తో చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బొగ్గు రవాణా కోసం సమీపంలో జాన్‌పహాడ్ రైల్వే క్రాసింగ్ నుంచి ప్లాంట్ వరకు రూ.100 కోట్ల వ్యయంతో 8కి.మీ రైల్వేలైన్ నిర్మించారు. ప్రతిరోజు ప్లాంట్‌కు అవసరమయ్యే 50 వేల టన్నుల బొగ్గును రామగుండం నుంచి యాదాద్రి పవర్ ప్లాంట్ కు తరలిస్తున్నారు. దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో అతిపెద్దదైన యాదాద్రి పవర్ ప్లాంట్.. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో కాంతులు విరజిమ్మనుంది. ప్లాంట్ పనుల పురోగతిపై ఎప్పటి కప్పుడు సందర్శించి అధికారులతో ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షిస్తున్నారు. దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్‌కు అనుసంధానం చేసేందుకు మార్గం సుగమమైంది. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నెలాఖరులోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన పురోగతి సాధిస్తున్నారు. అందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయువును విడుదల చేస్తూ ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేశారు. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి కావడంతో విద్యుత్ కాంతలు పంచేందుకు పవర్ ప్లాంట్ సిద్ధమైంది. ప్లాంటుకు అనుసంధానంగా రైల్వేలైన్లు పూర్తికావడంతో ప్లాంట్ ద్వారా తెలంగాణకు 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) రూ.928.52 కోట్ల అంచనాతో ఈ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిపను నిర్మించనుంది. మొత్తం 3,52,771.02 చ.మీ.ల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్ నిర్మాణం జరగనుండగా, 2,21,903.67 చ.మీ.ల విస్తీర్ణంలో నివాస గృహ సముదాయాలతో టౌన్ షిప్ ను నిర్మించనున్నారు. పవర్ ప్లాంట్ పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే 2025 మార్చి నాటికి వేల సంఖ్యలో ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర కార్మికులు ఇక్కడ రాత్రింబవళ్లు పనిచేయనున్నారు. వీరంతా తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉండాల్సి రావడంతో టౌన్‌షిపను జెన్‌కో నిర్మిస్తోంది. 11 అంతస్తుల బహుళ అంతస్తుల సముదాయాల్లో ఈ క్వార్టర్లు ఉండనున్నాయి. మరోవైపు కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపం కానుంది. వివిధ రాష్ట్రాలు, సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగియనున్న నేపథ్యంలో ఆ లోటును భర్తీ చేసేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఆశాదీపం కానున్నది. రాష్ట్ర విద్యుత్తు అవసరాల కోసం ఇతర రాష్ట్రాల పవర్ ప్లాంట్లతో చేసుకున్న కీలక ఒప్పందాల గడువు రెండు, మూడేండ్లలోనే ముగియనుంది. 2024-25లో 2,284 మెగావాట్లు, 2025 -26లో 2,400 మెగావాట్ల విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగుస్తాయి. వీటితో పాటు మరో 2,899 మెగావాట్ల సోలార్ విద్యుత్తు వినియోగ ఒప్పందాలు సైతం ముగియనున్నాయి. రామగుండం యూనిట్ -7కు చెందిన 87.76 మెగావాట్ల ఒప్పందం 2026 -27లో ముగియనుంది. 2028-29లో 583.9 మెగావాట్ల సింహాద్రి ఒకటో దశ ఒప్పందం ముగియనుండగా, అదే ఏడాదిలో వెయ్యి మెగావాట్ల ఛత్తీస్‌గఢ్ ఒప్పందం గడు వు సైతం 2028-29లో ముగియనుంది. ఈ నేపథ్యంలో యాదాద్రి పవర్ ప్లాంట్ రాష్ట్రాన్ని విద్యుత్తు కష్టాల నుంచి బయట పడేయనుంది. ప్లాంట్ లోని 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రెండవ యూనిట్ ను సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ గ్రిడ్ కు అనుసంధానం చేసి ప్లాంటును జాతికి అంకితం చేశారు. ఈ నెలాఖరు నాటికి మూడు యూనిట్ల ద్వారా 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మిగతా రెండు యూనిట్లను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి రాష్ట్రానికి వెలుగులు విరజిమ్మేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ఉన్నారు.

పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా..

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయాక,కాంగ్రెస్ గెలవడం.. ఆపై రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించడం ఏడాది పూర్తి చేసుకుంది. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14వ తేదీ నుంచి మొదలు సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9వ తేదీ వరకు.. ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరుపుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ‘పోరాటాలను, ఉద్యమాలను, త్యాగాలను.. ఆత్మబలిదానాలను, ఆకాంక్షలను, ఆశయాలను... అన్నింటినీ కలిపి వీలునామాగా రాసి... డిసెంబర్ 7, 2023 నాడు.. తెలంగాణ నా చేతుల్లో పెట్టింది. తెలంగాణ వారసత్వాన్ని సగర్వంగా... సమున్నతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను అప్పగించింది. ఆక్షణం నుంచి... జన సేవకుడిగా... ప్రజా సంక్షేమ శ్రామికుడిగా... మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో... సకల జనహితమే పరమావధిగా... జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా... సహచరుల సహకారంతో... జనహితుల ప్రోత్సాహంతో... విమర్శలను సహిస్తూ... విద్వేషాలను ఎదురిస్తూ... స్వేచ్ఛకు రెక్కలు తొడిగి... ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి... అవనిపై అగ్ర భాగాన ? తెలంగాణను నిలిపేందుకు... గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ...నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ... నిరంతరం జ్వలించే.. ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా... విరామం ఎరుగక... విశ్రాంతి కోరక...ముందుకు సాగిపోతున్నాను. ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి... సమస్త ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి‘ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రండి

విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథిగృహంలో కిషన్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. ప్రభుత్వ ప్రోటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

తెలంగాణతల్లి రూపం మార్చడంపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్(జనంసాక్షి):సచివాలయంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. విగ్రహ ప్రతిష్ఠ నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జూలూరు గౌరీశంకర్ పిటిషన్ దాఖలు చేశారు. విగ్రహం రూపం మార్చడం వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. గౌరీ శంకర్ దాఖలు చేసిన పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్న విషయం తెలిసిందే.

అదుపు తప్పి చెరువులోకి దుసుకెళ్లిన కారు

ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. మృతులంతా హైదరాబాదు ఎల్బీనగర్ వాసులుగా గుర్తించారు. వీరంతా కాలేజ్ విద్యార్థులు, స్నేహితులు మృతి చెందిన వారిలో హైదరాబాద్ చెందిన హర్ష(23), దినేష్(21), వంశీ గౌడ్(25),బాలు (19) జిల్లా వినయ్(20) గా పోలీసులు గుర్తించారు. మెడబోయిన మణికంఠ యాదవ్ బోడుప్పల్ కు చెందిన వ్యక్తి ప్రమాదం నుంచి బయట పడ్డాడు. మృతదేహాలను పోలీస్ లు, స్థానికుల సహకారంతో చెరువు నుంచి బయటకి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తెలంగాణలో బీజేపీకి అధికారం ఖాయం

ఏడాది పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామని మోసం చేసింది. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. రూ.15వేల రైతు భరోసా ఇవ్వలేదు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని మాట తప్పింది. ప్రతి మహిళకు రూ.2, 500 ఇస్తామని ఇవ్వలేదు. షాదీ ముబారక్ ద్వారా రూ.లక్ష నగదు, తులం బంగారం ఇస్తమని దగా చేసిందన్నారు

లగచర్ల బాధితులపై వేధింపులు మానుకోవాలి

భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరపున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరపున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరపున, న్యాయపోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులపై ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. వారి వాహనాలపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మరికొందర్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. రైతులు ధర్నాలు, ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఫార్మా సిటీ నోటిఫికేషన్ రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రీయల్ కారిడార్ వస్తుందని, ఫార్మా సిటీ కాదని మరో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

తుమ్మల వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపాటుడబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలే తప్ప.. అడుక్కుతినే బతుకు వద్దంటూ రైతులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంబేడ్కర్ వర్శిటీ వీసీగా ఘంటా చక్రపాణి

ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. దీంతో కరీంనగర్ జిల్లా వాసికి అరుదైన గౌరవం దక్కినట్లయింది. సీనియర్ ఆచార్యులైన ఆయనకు సమున్నత పదవిలో బాధ్యతలు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉమ్మడి జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివాదరహితుడిగా పేరొందిన చక్రపాణి గత ప్రభుత్వ హయాంలోనూ టీఎస్పీఎస్సీ చైర్మన్ గా తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించడంతో దూరవిద్యకు సేవనందించే అవకాశం లభించినట్లైంది. చక్రపాణి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014 నుంచి 2020 వరకు తొలి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) చైర్మన్ గా పని చేశారు. కరీంనగర్ సమీపంలోని ఎల్ఎండీ నిర్మాణంలో మునిగిన యాస్వాడ గ్రామంలో ఘంటా జన్మించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్టలో స్థిరపడ్డారు. యాస్వాడ, ఎలగందల్, రామగుండం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యనభ్యసించారు.

నిర్మాత దిల్‌రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి

టాలీవుడ్ నిర్మాత దిల్ రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా ఆయన్ని నియమించింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో దిల్‌రాజు రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. దిల్ రాజు అసలు పేరు వెంకటరమణారెడ్డి. 1990లో ‘పెళ్లి పందిరి’ సినిమాలో పంపిణీదారుడిగా కెరీర్ ప్రారంభించిన ఆయన ప్రస్తుతం ఇండస్ట్రీలో అగ్ర నిర్మాతగా కొనసాగుతున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సినిమాలను నిర్మిస్తున్నారు. 2003లో దిల్ సినిమాకు తొలిసారి నిర్మాతగా వ్యవహరించారు. ఆ చిత్రం విజయం సాధించడంతో ఆయన పేరు దిల్‌రాజుగా మారింది. ప్రస్తుతం ఆయన మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రామ్‌చరణ్- శంకర్‌ల కాంబోలో రానున్న భారీ బడ్జెట్ చిత్రం ‘గేమ్ ఛేంజర్’ను నిర్మిస్తున్నారు. ఇది వచ్చే ఏడాది జనవరి 10న ప్రేక్షకుల ముందుకురానుంది. అలాగే అగ్ర కథానాయకుడు వెంకటేశ్‌తో ‘సంక్రాంతికి వస్తున్నాం’ (రాజీనినితీజీనిబిప్త్రతినితి ఎజీబిబిప్త్రబీనిజీఏ) చేస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. ఈ చిత్రం కూడా వచ్చే ఏడాది జనవరి 14న విడుదల కానుంది. దీంతోపాటు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో రానున్న ‘తమ్ముడు’కు నిర్మాతగా వ్యవహరించనున్నారు.

సిఎంను కలిసిన చక్రపాణి, దిల్ రాజు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డా. బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తనను విసిగా నియమించినందుకు కృతజఒతలు తెలిపారు. అలాగే సిఎం రేంవత్ కూడా చక్రపాణిని అభినందించారు. ఇకపోతే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి టీమ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన దిల్ రాజు తదితరులు కూడా సిఎం రేవంత్‌ను కలిశారు. తనను ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా నియిమించినందుకు దిల్ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

సైనిక్, నవోదయలు తీసుకొస్తా

- స్థలం కేటాయించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ డికె.అరుణ సూచన

నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం సహకరించి స్థలం కేటాయిస్తే నారాయణపేటకు సైనిక్ స్కూల్, నవోదయ పాఠశాల తీసుకువచ్చే బాధ్యత తనదేనని పాలమూరు ఎంపీ డికె అరుణ భరోసా ఇచ్చారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పర్నిక రెడ్డి తో కలిసి ఎంపీ అరుణ అమృత్ స్కీమ్ 2.0 వాటర్ సప్లై పథకం, పార్క్,,కోట్లాది రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృత్ వాటర్ స్కీమ్ పనులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమృత్ స్కీమ్ ద్వారా రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీలకు కేంద్రం నిధులు ఇస్తున్నదని తెలిపారు. అందరికి మంచినీళ్లు అందించాలన్న సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సంకల్పిం చారనీ అన్నారు. పనులను త్వరితగతిన 10 నెలల సమయంలో ఈ పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. సకాలంలో వినియోగం చేసుకోవకోకపోతే ఉపయోగం ఉండదనీ అన్నారు.అన్ని ఇళ్లకు నీళ్లు ఇవ్వ బోతున్నామనీ తెలిపారు.ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలనీ లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా పి ఎం. ఆవాస్ యోజనకింద పెద్ద ఎత్తున ఇళ్లు రాబోతు న్నాయనీ తెలిపారు.ఈ దరఖాస్తులలో కడు బీదలు, వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలినీ సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్చైర్మన్ అనసూయ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రాఘుపాల్, కమిషనర్ సునీత, కౌన్సిలర్లు రమేష్ ,సలీం, మహేష్ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- సయ్యద్, పఠాన్, మొగల్, శాఫాయి తెగలను సైతం బిసిఈ లో కలపండి
- 20సంవత్సరాలుగా విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఈ నాలుగు తెగలు తీవ్రంగా నష్టపోతున్నాయి
- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో బీసీ డెడికేటెడ్ కమిషన్ కు వినతిపత్రం
- సానుకూలంగా స్పందించిన బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈసమస్యలను పరిష్కరిస్తామని హామీ

కరీంనగర్, డిసెంబర్ 7 (జనంసాక్షి) : జనాభా ప్రాతిపదికన దామాషా ఆధారంగా ముస్లిం మైనార్టీలకు తెలంగాణ రాష్ట్రంలో 12% విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్ బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. సయ్యద్, పఠాన్, మొగల్, షాఫాయి అనే ముస్లిం తెగలను ఏప్రాతిపదికన 4శాతం రిజర్వేషన్ల నుంచి తొలగించారో స్పష్టం చేయాలని, ఎలాంటి కారణం లేకుండా కేవలం ఒకే ఒక్క షేక్ తెగతో పాటు కొన్ని ముస్లిం తెగలను మాత్రమే అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ముస్లింలను సంతృప్తి పరచడానికి 10శాతం అని చెప్పి, 4శాతమే రిజర్వేషన్లు కల్పించి, పైన తెలిపిన నాలుగు మెజారిటీ తెగలను 4శాతం బీసీఈ రిజర్వేషన్ల కల్పన నుంచి పక్కన పెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ.. ఏఐఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆపార్టీ కార్పొరేటర్లు నాయకులు బీసీ కమిషన్ చైర్ పర్సన్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పనపై నిర్వహించిన బీసీ కమిషన్ బహిరంగ విచారణకు హాజరై ముస్లింల ఆవేదనను వినిపించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల తరహాలో బీసీ బి నీ మినహాయించి ముస్లింల అందర్నీ బీసీఈలో కలపాలని డిమాండ్ చేశారు. గత 20సంవత్సరాలుగా కేవలం ఒకే ఒక్క షేక్, మహమ్మద్ తెగలకు సంబంధించిన వారితో పాటు కొన్ని సంచార జాతుల వారికి ఈ బీసీ రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ముస్లింలలో సయ్యద్, పఠాన్, మొగల్, షాఫాయి తెగలకు సంబంధించిన వారు మెజార్టీగా పేదరికంలో దారిద్ర రేఖకు దిగువన ఉండి దుర్భర జీవితం గడుపుతున్నారని, ఈ నాలుగు తెగలలో పేదలుగా ఉన్న వారిని గుర్తించి బీసీలు రిజర్వేషన్లు కల్పించాలని, చాలావరకు ఈ నాలుగు తెగలకు సంబంధించిన వారు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. బీసీబి ముస్లిం తెగ వారిని బీసీఈ లో సర్టిఫికెట్లు పొందడాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్, రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించి నిరోధించేట్లు తక్షణ కర్తవ్యంగా చర్యలు చేపట్టాలని కోరారు. బీసీబీ రిజర్వేషన్లో చదువుకొని కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే బీసీఈలో దొంగ చాటున సర్టిఫికెట్లను పొందడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు, ఇందులో కొంతమంది రెవెన్యూ అధికారులు లంచాలు పుచ్చుకొని సరైన విచారణ జరపకుండానే బిసిబి ముస్లిం తెగవారిని బీసీఈ లో సర్టిఫికెట్ ఇస్తున్నారని, దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరుతూ తన అభిప్రాయాన్ని బీసీ కమిషన్ ఎదుట వెల్లడించారు. తక్షణమే స్పందించిన బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర రావు ఎంఐఎం పార్టీ చేసిన విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సయ్యద్, పఠాన్, మొగల్, షాఫాయి తెగలను బీసీఈ లో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తామన్నారు. అలాగే బీసీబి ముస్లిం తెగకు సంబంధించిన వారిని బిసిఈ లో సర్టిఫికెట్లు పొందకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామని, కరీంనగర్ జిల్లాలో సైతం ఈసర్టిఫికెట్లు తప్పుదోవలో తీసుకోకుండా నిరోధించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు గులాం అహ్మద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ,ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ, ఖమరుద్దీన్, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, కోశాధికారి ఇబ్రహీం, కోకార్పొరేటర్లు అలీ బాబా, అజర్ దబీర్, 3వ డివిజన్ అధ్యక్షుడు ఎండి సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మావోయిస్టు మల్లయ్య అంత్యక్రియలు

- భారీగా తరలివచ్చిన జనం, పలు సంఘాల నేతలు

మంథని, (జనం సాక్షి) : సరిహద్దు అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ లో చనిపోయిన మావోయిస్టు వేగోళపు మల్లయ్య అలియాస్ మధు ఉరఫ్ కోటి అంత్యక్రియలు శనివారం ఆయన స్వగ్రామమైన రాణాపూర్ లో జరిగాయి. ఈ నెల 1న ములుగు జిల్లా ఏటూరునాగారం సమీపంలోని చల్పాక వద్ద జరిగిన ఎన్ కౌంటర్ లు ఏడుగురు మావోయిస్టులు చనిపోయారు. వీరిలో పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ కు చెందిన మల్లయ్య కూడా ఉన్నారు. ఈ ఎన్ కౌంటర్ బూటకమని ఆరోపిస్తూ మల్లయ్య భార్య మీనా హై కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మల్లయ్య మృతదేహాన్ని ఏటూరునాగారంలోనే పోలీసులు ఉంచారు. మల్లయ్య మృతదేహానికి పోస్టు మార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం రాణాపూర్ కు తరలించిన ఆయన మృతదేహానికి కుటుంబ సభ్యులతో పాటు విప్లవ అభిమానులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చల్పాకలో మరణించిన మావోయిస్టులకు అన్నంలో విషం కలిపి తినిపించి చిత్రహింసలకు గురి చేసి చంపేశారని ఆరోపించారు. పౌర హక్కుల సంఘాల ప్రతినిధులతోపాటు రాణాపూర్, సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో మల్లయ్య అంతిమయాత్ర, అంత్యక్రియలు పాల్గొన్నారు.

కార్మిక, ధార్మిక క్షేత్రాలను జంట నగరాలుగా అభివృద్ధి చేసుకుందాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 (జనంసాక్షి) : కార్మిక,ధార్మిక క్షేత్రాలను జంట నగరాలుగా అభివృద్ధి చేసుకుందమని వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం వేములవాడ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన యారన్ డిపోలో నేతన్నలకి యారన్ పంపిణీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవలలో భాగంగా యారన్ డిపో ను ప్రారంభించుకోవడం శుభపరిణామన్నారు.యారన్ డిపో లో 12 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని, పూర్తి స్థాయిలో యారన్ డిపో అందుబాటులో కి వస్తుందన్నారు.రాబోవు రోజుల్లో వేములవాడ, సిరిసిల్ల లను జంట నగరాల్లగా అభివృద్ధి చేసుకుందమన్నారు. నేతన్నల 30 సంవత్సరల కోరిక నూలు డిపోను ఏర్పాటు చేసుకున్నమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మంత్రుల సహకారంతో నూలు డిపో ఏర్పాటు కావడం జరిగిందన్నారు.సిరిసిల్ల నేతన్నల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొని ముందుకు పోతుందని,సంవత్సరం కాలంలో చేనేత జౌళి శాఖ ద్వారా నేతన్నలకు రూ 375 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏనాడు కూడ నేతన్నలకు వ్యతిరేకంగా మాట్లాడలేదని,గత ప్రభుత్వం నేతన్నలకు పెట్టిన బకాయిలను చెల్లించమని,అనేక సార్లు నేతన్నలకు భరోసా కల్పించమన్నారు.చేనేత క్లస్టర్ గా ఉన్న వేములవాడకు యారన్ డిపో వస్తే కొంత మంది ఓర్వలేక పోతున్నారని,గతంలో 1000 కిలోమీటర్లు దూరం నుండి దరాం వస్తే చూస్తూ ఉన్నవారు నేడు 10 కిలోమీటర్లు దూరం నుండి దారం వస్తే తట్టుకోలేక పోతున్నారన్నారు.టెస్కో ద్వారా 90 శాతం క్రెడిట్ పై నూలు ఇవ్వడం జరుగుతుందని,సిరిసిల్ల నేతన్నలకి బహిరంగ మార్కెట్ లో ఉన్న రెట్ పై యారన్ ఇస్తమన్నారు.గత పాలకుల హయాంలో బతుకమ్మ చీరల పేరిట నేతన్నల బతుకులు ఆగం చేసారని,మన ప్రాంతంలోని పాలిస్టర్, కాటన్ పరిశ్రమను నిలువునా ముంచారన్నారు.చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నేతలలో సిరిసిల్ల బ్రాండ్ ఇమేజ్ పెంచేలా కృషి చేయాలని,యారన్ డిపోను రానున్న రోజులలో రూ 50 కోట్ల నుండి రూ 100 కోట్లకు పెంచేలా కృషి చేస్తానని,నిరుపేదలకు చెందవాల్సిన భూములు వారికే ఉపయోగపడేలా చేస్తమన్నారు. ఈ కార్యక్రమంలో జౌళి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ రావు, ఏడి సాగర్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బింగి మహేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గురుకులాలను నిర్వీర్యం చేయకండి

హైదరాబాద్, డిసెంబర్ 7 (జనంసాక్షి) : గురుకులాలను నిర్వీర్యం చేయొద్దని రాజకీయ పార్టీలను గురుకులాల జేఏసీ నాయకులు కోరారు. నాగోల్లోని గురుకుల జేఏసీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సి.శారద, డాక్టర్ సత్యశ్రీదేవి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గురుకులాలల్లోని ఆరు లక్షల మంది విద్యార్థులు పూర్తిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు చెందిన పేద మధ్యతరగతి వారు మాత్రమేనని, దురదృష్టవశాత్తు ప్రభుత్వ గురుకులాల్లో జరిగినటువంటి కొన్ని చిన్న చిన్న సంఘటనలను రాజకీయ పార్టీలు, వాటి అనుబంధ సంఘాలు తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించు కోవాలని చూస్తున్నారని తెలిపారు. గురుకులాలలో ఉన్నటువంటి చిన్న చిన్న అంశాలు 20 సంవత్సరాలుగా ఉన్నటు వంటివేనన్నారు. ఈ అంశాలు గతంలో ఎప్పుడు జరగలేనట్టుగా కేవలం ఇప్పుడే జరుగుతున్నట్టుగా కొన్ని రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని, ఇవి కేవలం మానవ తప్పిదాలే తప్ప వ్యవస్థ పరమైనటువంటి లోపాలు కాదని తెలిపారు. ఈ వ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తులు కూడా సమస్యను పక్కదారి పట్టిస్తూ ప్రభుత్వాన్ని, ఇందులో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాన్ని దోషులుగా చిత్రీకరించేలా చూస్తున్నారని తెలిపారు. గతంలో గురుకులాలలో ఉన్నటువంటి నియంతృత్వ పోకడల నుంచి ఇప్పుడిప్పుడే ప్రజాస్వామ్య కమైన వ్యవస్థలో పనిచేస్తున్నామనే భావనలో ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గం గురుకులాల్లో ఉందని, ఈ మధ్యకాలంలో రాజకీయ పార్టీల నుంచి వాటి అనుబంధ సంఘాల నుంచి వస్తున్నటువంటి ఒత్తిడి వల్ల 30 వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగ వర్గం తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. గతంలో జరిగినటువంటి అవినీతి అక్రమాల పైన ముఖ్యమంత్రి విచారణ కు ఆదేశిస్తే 2012 నుండి 2023 వరకు జరిగిన అన్ని అవినీతి అక్రమాలు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగులకు జరిగిన అనేక నష్టాలలో దోషులను శిక్షించడానికి, సాక్షాలతో సహా నిరూపించటానికి సహకరిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 28న గురుకుల చేసి పక్షాన ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించిన సందర్భంలో మొట్టమొదటి డిమాండ్ అయినటువంటి మేస్ చార్జీల పెంపుకు ప్రభుత్వం వెంటనే స్పందించి సుమారు 40 శాతం వరకు మిస్ చార్జీలు పెంచడం అనేటువంటిది ఒక చారిత్రకమైనటువంటి అంశమని తెలిపారు. గురుకులాలలో నాణ్యమైనటువంటి భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు.

తొలి ఏడాదిలోనే ఉత్తమ సీఎంగా రేవంత్

- సవాళ్లను అధిగమిస్తూ సువర్ణ పాలన వైపు అడుగులు
- రాష్ట్రంలో విద్య, వ్యవసాయ కమిషన్‌లు
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు
- తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 7(జనం సాక్షి) : తొలి ఏడాదిలోనే ప్రజల దృష్టిలో ఉత్తమ సీఎం గా రేవంత్ రెడ్డి నిలిచిపోయారని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ వెల్లడించారు. శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో చరిత్రలో నిలిచిపోయే విధంగా తన మార్క్ పాలనను అందిస్తున్నట్లు వివరించారు.సవాళ్లను అధిగమిస్తూ సువర్ణ పాలన వైపు తన అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ఉన్నతమైన లక్ష్యాల సాధన దిశగా విరామం లేకుండా అడుగులు వేస్తున్నారని ,నిత్యం ఎన్నో సమస్యలను మరిన్నో సవాళ్లను అధిగమిస్తూ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అందిస్తున్నారని తెలిపారు. అమలులో ఉన్న పథకాలను కొనసాగిస్తూనే మరోవైపు కొత్త పథకాలను ప్రజల ఆకాంక్ష మేరకు పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల కారణంగా కొన్ని పథకాల అమలు విషయంలో కొంత ఆలస్యం అవుతుందే, తప్ప ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేస్తూ వస్తున్నారని అన్నారు. రాష్ట్రం ఆవిర్భావం నాటికి 76,577 కోట్లు అప్పు ఉండగా అది డిసెంబర్ 2023 నాటికి 6, 71, 757 కోట్లకు చేరిందని, దీనివల్ల ప్రతినెలా సుమారు 7500 కోట్లు అప్పులకు వడ్డీగా చెల్లించాల్సి వస్తుందని వివరించారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగిస్తుందని కితాబు ఇచ్చారు. గతంలో తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మను విస్మరించినా, కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు చరిత్రలో నిలిచిపోయే విధంగా మహిళా యూనివర్సిటీకి ఆమె పేరు పెట్టిందని ,మరోవైపు కలం యోధుడు తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం తెలంగాణ వారిని గౌరవించుకోవడమే అని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని డిసెంబర్ 9న ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. విద్యావ్యవస్థలో సమగ్ర విధానం రూపొందించడం కోసం తొలిసారిగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని ఇదే విధంగా వ్యవసాయ రంగంలో మార్పులు చేస్తూ రైతు సంక్షేమానికి భరోసాగా నిలిచేందుకు వ్యవసాయ కమిషన్ సైతం తొలిసారిగా ఏర్పాటు చేశారనితెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజులలోనే సీఎం రేవంత్ రెడ్డి మూసీ నది ప్రక్షాళన అభివృద్ధికి శ్రీకారం చుట్టారని నగరంలో కబ్జాలకు చెక్ పెట్టేందుకు హైడ్రా ఏర్పాటు చేశారని సీఎం రేవంత్ రెడ్డిని ఒక విజనరీగా చెప్పుకోవచ్చునని ఏ పని చేసినా అది పది తరాలకు ఉపయోగపడేలా ఆలోచన చేస్తున్నారని హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలకు దీటుగా ఆధునిక మౌలిక సదుపాయాలతో అత్యాధునిక నగరంగా నాలుగో నగరాన్ని (ఫోర్త్ సిటీ) నిర్మించాలని సంకల్పంతో ముచ్చర్లలో ఈ సిటీ పునర్నిర్మాణానికి పునాది వేశారని తొలి ఏడాదిలోనే అన్ని రంగాలలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రగతిని సాధించిందని రాబోయే నాలుగు సంవత్సరాలలో మరెన్నో విజయాలు సాధించి తెలంగాణను అన్ని రంగాలలో నెంబర్ వన్ గా ప్రపంచ పటంలో నిలుపుతారని ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.

హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ

హైదరాబాద్, డిసెంబర్7 (జనంసాక్షి) : హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు.. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

భూదాన్ పోచంపల్లి రోడ్డు ప్రమాదం

- ఐదుగురు యువకులు జలసమాధి

భువనగిరి, డిసెంబర్7 (జనంసాక్షి) : చెరువులోకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. మృతులను వంశీగౌడ్, దినేశ్, హర్ష, బాలు, వినయ్‌గౌడ్‌గా గుర్తించారు. వారంతా 22 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్కులేనని వెల్లడించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు ఉన్నారని తెలిపారు. మణికంఠ అనే యువకుడు క్షేమంగా ఉన్నాడని పేర్కొన్నారు. వారంతా హైదరాబాద్ హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీకి చెందినవారని తెలిపారు. ఎల్బీనగర్ నుంచి పోచంపల్లి వెళ్తుండగా జలాల్‌పూర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద అదుపుతప్పిన కారు చెరువులోకి దూసుకెళ్లిందన్నారు. మృతదేహాలను భువనగిరి దవాఖానకు తరలించారు. వంశి డ్రైవింగ్ చేస్తున్నాడని, ఉదయం 4.30 గంటలకు ప్రమాదం జరిగిందని మణికంఠ వెల్లడించారు. ప్రమాద సమయంలో కారు వేగంగా ఉందని, కారు రెండు పల్టీలు కొట్టి చెరువులో పడిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దామరచర్లను ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు

- బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్
నల్లగొండ

నల్లగొండ, డిసెంబర్7 (జనంసాక్షి) : సీఎం రేవంత్ నల్లగొండ జిల్లా దామరచర్లలో నిర్మించిన యాదాద్రి విద్యుత్ కేంద్రంతోపాటు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఇప్పటికే దామరచర్లను పూర్తిగా ఆదీనంలోకి తీసుకున్న పోలీసులు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచే అరెస్టుల పర్వం మొదలైంది. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్ రావును హౌస్ అరెస్టు చేశారు. అదేవిధంగా నల్లగొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డితోపాటు పలువురు పట్టణ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇక మిర్యాలగూడ, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల్లో కూడా బీఆర్ఎస్ లీడర్లను ముందుస్తుగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. తామేం తప్పు చేశామని అరెస్టు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

ఏడాదిలో మార్పుపై ప్రచారం తక్కువే..

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలివుదీరి ఏడాది అయ్యింది.రెండో ఏడు మొదలు అయిపోయింది.ఈ ఏడాది పాలనలో ఒక ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం మినహా మిగిలిన రైతుల రుణమాఫీ, ఉద్యోగాల కల్పన, రైతు బందు లాంటి, అలాగే వైద్య, విద్యా శాఖల్లో ప్రగతి పైన ప్రచారం లేదు.జరగడం లేదు!ఏదో సభల్లో, సమావేశాల్లో, పత్రికలకు ఇస్తున్న భారీ ప్రకటనలలో మినహా ప్రత్యేకంగా గ్రాస్ రూట్ లెవల్ లోనికి వెళ్లి ప్రచారం చేసేవాళ్ళు లేరు!ప్రచారం కూడ జరగాల్సినంతగా జరగడం లేదు! జరుగలేదు. కొన్ని నియోజకవర్గం లలో మాత్రమే,కొంత మంది ఎమ్మెల్యే ల చొరవ వల్ల, కొంత నయంగా,అదికూడా గుడ్డిలో మెల్లలా ప్రచారం ఉంది. ప్రగతి, సంక్షేమ ప్రచారం కన్నా ఎక్కువ నెగెటివ్ ప్రచారమే ప్రభుత్వం మీద చేసే వారు పెరగడం వల్ల, నెగెటివ్ ప్రచారం ఎక్కువ జరుగుతున్నది.చాలా చోట్ల కొందరు ఎమ్మెల్యే ల మితిమీరిన అధికార యంత్రాంగం పనుల్లో జోక్యం, పొలిటికల్ దాదాగిరి, హంగామా తప్ప మరోటి కనిపించడం లేదు. రాజకీయంగా పాలసీలను, ప్రభుత్వం సాధించిన విజయాలను చెప్పే పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కి ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగం ఏమీ లేకపోవడం వల్ల జనం లోకి తీసుకుని వెళ్లడం లేదు.

ఆరు గ్యారంటిల అమలు

ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో అమలు ఎన్ని అయ్యాయి. అమలు అవుతున్న పథకాల పట్ల జనం ఏం అనుకుంటున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పరిస్థితి ఎలా ఉంది, ప్రభుత్వం మీద, ఏడాది పాలన పట్ల జనం ఏమనుకుంటున్నారు. సింగరేణి కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగుల్లో ఏమి టాక్ ఉన్నది. ప్రధాన విపక్షం అయిన బిఆర్ఎస్ పాత్ర మీద, ఈ ఏడాది అంతా వారి యాక్టివిటీ మీద జనం లో ఎలాంటి చర్చ ఉన్నది. ముఖ్యంగా ఉపాధి కల్పన మీద నిరుద్యోగుల్లో ఎలాంటి చర్చ ఉన్నది. రాష్ట్రం లో రానున్న స్థానిక ఎన్నికల లలో ఏడాది పాలన ప్రభావం పాజిటివ్ గా ఉంటుందా, నెగెటివ్ గా ఉంటుందా!

స్థానిక ఎన్నికల ఫలితాలు రెఫరెండమే..

గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వచ్చే ఫలితం ఒక విధంగా ఏడాది ప్రభుత్వ పాలన కు సంబంధించి రెఫరెండమే అవుతుంది అనవచ్చు!పార్టీ, ప్రజా సంఘాలను పటిష్టం చేస్తే తప్ప,తద్వారా వారంతా ఫీల్డ్ లోనికి పోతే తప్ప, ఎమ్మెల్యే లు, ఎంపీలు విజిట్ చేసినపుడు, వారి వెంట ఫోటోలు దిగడానికి ఆసక్తి చూపడం, రిబ్బన్ కటింగ్ కో, కొబ్బరికాయ కొట్టనికో వచ్చిన సందర్భంగా వెంట తిరిగే వారితో పెద్దగా లాభం ఉండదు!చేసిన పనులు చెప్పుకోడానికి, ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది అయినా ఒక పక్కా యంత్రాంగం తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ కి లేదు అనక తప్పదు!ఒక వైపు కాంగ్రెస్ ప్రభుత్వం ను విపక్షాలు అన్ని ఒక్కటి అయి నిలదీసే పనిలో పడ్డాయి. టీడీపీ, జనసేన లతో కలిసి బీజేపీ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని అంటున్నారు. బీజేపీ తెలంగాణ లో ఎప్పటికైనా పాగా వేయాలని చూస్తున్నది. ఒక వైపు దెబ్బ తిన్న పులిలా బిఆర్ఎస్ ఉండనే ఉన్నది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం చాలా అలర్ట్ గా ఉండాలి! సబ్కుచ్ టీక్ హై అని చంకలు గుద్దుకుంటే, అది అతి నమ్మకమే అవుతుంది.

అనుభవాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాలి

ఏడాది పాలన లోని పొరపాట్లను రివ్యూ చేసుకుని, అనుభవాలను గుణపాఠాలుగా తీసుకోవాలి! తొందరపాటు నిర్ణయాలు అస్సలు మంచివి కావు!పథకాల అమలు, గ్యారంటీల, హామీల అమలు ను జాగ్రత్తగా పరిశీలించాలి. మనసు పెట్టి, నిజాయితీ గా పని చేసే టీమ్ ను రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసుకోవాలి!అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యింది కాబట్టి, కాస్త జాగ్రత్తగా పని చేసుకోవాలి! రాజకీయంగా శత్రువుకు, శత్రువును, మిత్రుడికి, మిత్రులెవరో గుర్తించాలి! ముఖ్యంగా ఉపాధి కల్పన మీద, ధరల మీద, రైతుల సమస్యల మీద, వైద్యం, విద్య మీద దృష్టి పెట్టాలి.

వైరుధ్యాలు లేని తెలంగాణ తల్లి సాధ్యమా?

కుల మత ప్రాంత జాతి భావోద్వేగ రాజకీయాలు ఫ్యూడల్(రాజుల) కాలం నాటి కంటే పెట్టుబడిదారీ వ్యవస్థలో తీవ్రమైనవి. పెట్టుబడిదారి సమాజంలో పెట్టుబడిదారీ వర్గాలు తమ మార్కెట్ ప్రయోజనాల కోసం తమ రాజకీయ ప్రయోజనాల కోసం కుల మత జాతి ప్రాంతీయ సెంటిమెంట్లను మీడియా ద్వారా , విద్య ద్వారా మతము ద్వారా విస్తృతంగా ప్రజలను నిరంతరము రెచ్చగొడతారు. దీనికి మొట్టమొదటగా బలి అయ్యేది పెట్టి బూర్జువా వర్గానికి(మధ్య తరగతి) ప్రాతినిధ్యం వహించే విద్యాధికులే అవుతారు. వీరే ప్రచారకర్తలు.



రాజుల కాలంలో రాజ్యలక్ష్మి, భూదేవి వంటి భావనలు ప్రబలంగా ఉండేవి. రాజులకు అదృష్టాన్ని తెచ్చే దేవతగా రాజ్యలక్ష్మిని భావించేవారు. రాజ్యం అంటే రాజుకు భార్య వలే అని భావించేవారు. భూమిని దేవతగా భావించి, దాన్ని తల్లిలా పూజించేవారు. స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో భారతమాత అనే భావన బలంగా వ్యక్తమైంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి రాష్ట్రం తన ప్రత్యేకతను తెలియజేయడానికి 'తల్లి' అనే భావనను ఉపయోగించింది. ఉదాహరణకు, తెలుగు తల్లి, ఆంధ్ర మాత వంటి పదాలు వాడుకలోకి వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తెలంగాణ తల్లి అనే భావన ప్రబలంగా వ్యక్తమైంది. తెలంగాణ తల్లి అనేది సెంటిమెంట్. తెలంగాణ ప్రజల భావోద్వేగానికి సంబంధించిన విషయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని మార్చివేసి కొత్త విగ్రహాన్ని డిసెంబర్ 9వ తారీఖున ఆవిష్కరించబోతున్నది. ఇప్పుడు హాట్ టాపిక్ గా విగ్రహ రాజకీయాలు మారిపోయినవి.

దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులని గుర్తించని బూర్జువా పార్టీలు ప్రతి దానిని రాజకీయ కోణంలో ఆలోచిస్తున్న ఫలితమే తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలపై కీచులాటలు. తెలంగాణ తల్లి ఏర్పాటు ద్వారా శ్రామిక ప్రజలకు శ్రమ దోపిడీ అణచివేత వివక్షత ఏమి తగ్గదు. నిరంతరము పెట్టుబడిదారి వర్గాలు ప్రజలను పెట్టుబడిదారి వర్గాల దోపిడికి వ్యతిరేక చైతన్యం పొందకుండా అనేకమైన డైవర్షన్ రాజకీయాలను కొనసాగించడంలో భాగమే తెలంగాణ తల్లి విగ్రహం పై వివాదాలు.

ప్రజల సెంటిమెంట్ ప్రకారంగా విగ్రహము రూపురేఖలు ఏ విధంగా? : తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా ,తెలంగాణ రాష్ట్రం యొక్క సంస్కృతి, చరిత్ర, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాలి. వస్త్రధారణ, ఆభరణాలు, ముఖ కళా ప్రక్రియలు తెలంగాణ సంస్కృతిని తెలియజేయాలి. తెలంగాణ ప్రజలందరినీ ఒకటి చేసే ప్రతీకగా ఉండాలి. ఆమె రూపం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని ఇవ్వాలి. తెలంగాణ తల్లి విగ్రహము అనేది రాజకీయాలకు అతీతంగా ఉండాలి. ఇది అన్ని వర్గాల ప్రజలను ప్రతినిధిత్వం వహించాలి. కులం, మతం,ఉన్నత వర్గం వంటి వాటికి అతీతంగా విగ్రహం ఉండాలి.

బతుకమ్మను ప్రమోట్ చేసిన గుర్తింపు బిఆర్ఎస్ పార్టీ కలిగి ఉన్న స్థితిలో వీరు రూపొందించిన విగ్రహంలో" బతుకమ్మ" ఉండగా, కాంగ్రెస్ పార్టీ రూపొందించిన విగ్రహంలో తమ పార్టీ ఎన్నికల గుర్తు "చేయి "ఉన్నది. బి ఆర్ ఎస్ రూపొందించిన విగ్రహంలో అదృశ్య దేవత శరీరమంతా బంగారంతో కిరీటము ధరించి ఉండగా , కాంగ్రెస్ రూపొందించిన విగ్రహంలో మధ్య తరగతి స్త్రీ రూపంలో ఉన్నది.

తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించడంలో గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన విగ్రహము కానీ ,నేడు కాంగ్రెస్ రూపొందించిన విగ్రహం కానీ, తమ రాజకీయాలకు తమ వర్గానికి తమ మతానికి అనుగుణంగానే హిందూ మతానికి , సంపన్నులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. కానీ వైరుధ్యాలకు అతీతంగా భారతమాత విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించడం అసాధ్యమైనది. కారణం ఏమిటంటే దేశంలో వివిధ కులాలు వివిధ మతాలు వివిధ జాతులు వివిధ సంస్కృతులు ఉన్నప్పుడు ఒకే విగ్రహంలో సమస్త ప్రజలకు ప్రాతినిధ్యం ఉండే విగ్రహ రూపొందించడం అసంభవమైన విషయం.దేశ మాత ,రాష్ట్ర మాత విగ్రహాలు రూపొందించడమే అశాస్త్రీయమైనది. అసహజమైనది. మోస పూరిత మైనది. ఈ విషయాలు బూర్జువా వర్గాలకు తెలిసినప్పటికీ తమ రాజకీయ ప్రయోజనం రీత్యా తమ పార్టీ భావజాలానికి అనుగుణ్యంగా తమ వర్గ దోపిడీకి అనుగుణంగా తమ మతానికి అనుగుణంగానే విగ్రహాలు రూపొందిస్తారు. ఈ విషయాలను మార్క్సిజం ఆధారంగా పనిచేసే శ్రామిక వర్గ పార్టీ రాజకీయంగా బహిర్గతము చేయలేనప్పుడు బూర్జువా పార్టీలు ఆడింది ఆట పాడిందే పాట అవుతుంది. కమ్యూనిస్టులుగా సెంటిమెంట్లతో కూడిన భావోద్వేగాల విషయంలో బూర్జువా రాజకీయాలను విధానపరంగా వ్యతిరేకించాలి. అదేవిధంగా వివిధ భావోద్వేగాలలోని వైరుధ్యాలను తప్పనిసరిగా బహిర్గతం చేయాలి. సమాజ అభివృద్ధికి శ్రామికుల శ్రమే పునాది అనే విషయం స్పష్టం చేయాలి.

జంపన్న
మార్క్సిస్ట్ లెనినిస్ట్ రచయిత

సమాజంలో మితిమిరుతున్న సినిమా పిచ్చి

సినిమాపిచ్చి ఎందిరా సామీ..

అవును వాస్తవమే నేడు ఉన్న యువతను చూస్తే అలానే అనిపిస్తుంది, రోజు రోజుకి యువత సినిమా మరియు వాటి మోజులోనే ఎక్కువగా అలవాటు అవుతున్నారు, ప్రాంతం అనే తేడా లేకుండా విచ్చలవిడిగా సినిమా పిచ్చోడి లా తయారు అవ్వడం మనం చూడొచ్చు, సొంత పైసలు సైతం పెట్టీ బ్యానర్లు పెట్టడం, సంఘాలు పెట్టుకోవడం సర్వ సాధారణం అయిపోయింది, ఏదో కొంపలు మునిగి పోయినట్టు మొదటి రోజే సినిమా చూడాలని ఆరాటం ప్రజల్లో మనం చూడొచ్చు, గత మూడు నాల్గు రోజుల క్రితం విడుదల అయిన పుష్ప 2 మూవీ తొక్కిసలాట లో ఒక రేవతి అనే మహిళా చనిపోయింది, కొడుకు హీరో అభిమాని అవ్వడం వల్ల మొదటి రోజు సినిమా చూడాలని మారాం చేస్తే దాచుకున్న పైసలు సైతం అధిక ధరలు పెట్టీ మరి కొని వెళ్ళింది, హీరో అక్కడకి రావటంతో ఒక్కసారిగా వెళ్లిన జనం లో అదే తొక్కిస లాటలో రేవతి మరణించింది, ఇప్పుడు ఆ కుటుంబం రోడ్ మీదకి వచ్చింది, మరి అంతలా ఏముంది! హీరో అనే భ్రమంలోనే పిల్లల్ని పెంచడం, పెద్ద ఎత్తున హైప్ ఇచ్చుకోవడం సినిమా వాళ్ళకే మామూలే అయిపోయింది, దానికి ఎవరు బాధ్యులు వహించాలి? సినిమా వాళ్ల? సమాజమా? లేక టాకీస్ వాళ్ళ? హీరోనా? ఇవన్నీ ఎందుకు ఆలోచన చేయట్లేదు?

సినిమా ఒక వ్యాపారం: నేడు ఉన్న సమాజం కానీ యువత కానీ ఆలోచన చేయాల్సిన పెద్ద విషయం సినిమా ఒక వ్యాపారం అది కేవలం డబ్బులు కోసం మాత్రమే చేయడం జరుగుతుంది, వినోదం కోసం ముందుగా కొంత ట్రైలర్ విడుదల చేసి ప్రజల్లో బాగా ఎక్కించేసి కొద్ది రోజులు పాటలు విడుదల చేసి అందరినీ ఆకట్టుకుంటారు, నేడు ఉన్న సినిమాలన్నీ కమర్షియల్ విధానం లోనే ఉన్నాయి ఒక్క సినిమా కూడా సమాజం కోసం ఉపయోగ పడేవి లేవు! పుష్ప మూవీ చూద్దాం అది ఏమైనా నేడు ఉన్న సమాజానికి ఉపయోగ పడేదా! ప్రజలు సైతం ఆలోచన చేయాలి! రోజు రోజుకీ మనం ఎక్కడికి పోతున్నాం అని! కొన్ని వందల కోట్లు హీరో తీసుకొని నటించడం జరుగుతుంది, ఇక్కడ ఎవరు నష్ట పోతున్నారు, మొదటి రోజే షో చూడాలని ఎంతో డబ్బులు పెట్టీ మరో వెళ్తున్న నేటి సమాజం ఆలోచన చేయరా! వినోదం మంచిదే అది మరో ఎక్కువ కాకూడదు! సినిమా వాళ్లు అంటే అధిక లభలూ గడించడం కోసం ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటారు, పేద మధ్య తరగతి కుటుంబాలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది, అందులో నేడు ఉన్న యువత కూడా మీకోసం కష్ట పడండి, మీ కుటుంబం కోసం కష్ట పడండి! మీ హీరో వచ్చి మిమ్మల్ని బ్యానర్ కట్టమని చెప్పలేదు! నేడు అన్యాయంగా ఒక మహిళ చనిపోయింది, ఆ కుటుంబం రోడ్ మిద పడ్డది, దానికి యావత్ సమాజం సిగ్గు పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సినిమా నీ సినిమాలనే చూడండి.

సమాజ సేవ తక్కువే? : సినిమా వాళ్ళకి సమాజ సేవ చాలా తక్కువ ఉంటుంది, కొన్ని వందల కోట్ల అస్తిపరులు ఉంటారు, మనం గమనిస్తే కరోనా వచ్చినప్పుడు ఎంత మంది సహాయం చేశారు. నేడు ఉన్న హీరోలు వాళ్లు చేసే సహాయానికి చాలా సిగ్గు అనిపిస్తుంది, మనం చూడొచ్చు నార్త్ నటుడు సోను సూద్ అనే నటుడు కొన్ని వందల మందికి హెల్ప్ చేసిన రియల్ హీరో అనిపించుకున్నాడు, ఎంతో మందికి అనాథలకు ఆశ్రయం ఇచ్చాడు, వలస కార్మికులకు బస్ సౌకర్యం కల్పించాడు, పేద రైతులకు ట్రాక్టరు లు ఇప్పించాడు, అది సేవ అంటే అనిపించుకున్న వ్యక్తి సోను సూద్ అది జీర్ణించుకోలేక ఎక్కడ రాజకీయంగా ఎదుగుతాడో అని కొంత మంది సోను సూద్ పై తప్పుడు ఆరోపణలు చేయడం జరిగింది, ఇంత డబ్బు ఎక్కడిది అని ఆరా తీయడం చేశారు? మరి మన తెలుగు హీరోలు ఏం చేశారు? అర కోరగా ఇచ్చి ఇయ్యనట్టు ఏదో పేపర్ కోసం ప్రకటన ఇచ్చుకోవడం జరిగింది? కాబట్టి ప్రతి ఒక్కరూ నేడు ఉన్న సమాజం యువత ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సినిమా కోసం అధిక పిచ్చి లేకుండా కుటుంబం కోసం పాటు పడే విధంగా ఉండాలి, యువతకు నిజమైన హీరోలు మీ అమ్మ నాన్న నే అని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది, రెండు గంటలు ఏదో నటన చేస్తే హీరో అయిపోడు, కాబట్టి యువత ఇలాంటి మార్గం లో వెళ్లొద్దని కోరుకుందాం! జై హింద్

కిరణ్ ఫిషర్
సామాజిక రచయితల సంఘం

సురక్షితంగా మన ఇంటిని చేరుకుందాం..!

ఆధునికత మాయలో 5G ప్లస్‌గా అప్డేట్ అవుతూ అన్ని రంగాల్లో వేగంగా వెళ్ళడం తప్పని పరిస్థితి.శాస్త్రసాంకేతిక రంగాల్లో వచ్చిన ఇంటర్ నెట్ విప్లవాత్మక మార్పుల వల్ల ప్రపంచపు అన్ని దిక్కులా "వేగం"నేటియువతరపు తారక మంత్రం అయ్యింది.ముఖ్యంగా పెద్ద పెద్ద నగరాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు ఆఫీస్ కు వెళ్లాలని, కాలేజ్ కు వెళ్లాలని, మీటింగ్ కు సరైన సమయంలో హాజరు కావాలని, ఒక్కమాటలో చెప్పాలంటే గమ్యాన్ని తొందరగా చేరుకోవాలనే తాపత్రయంలో సరిగ్గా లేని రహదారుల గుండా వాహనాలను అదుపుచేయలేని వేగంతో నడుపుతూ కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, హెల్మెట్ ధరించక పోవటం,సీటు బెల్టులు వాడకపోవడం వంటి తప్పిదాల వల్ల ప్రతి రోజు ఎన్నో రోడ్డు ప్రమాదాలతో కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.చాలా సందర్భాల్లో ఏమాత్రం సంబంధం లేని సామాన్య ప్రజలు కొందరు చేసే తప్పిదాల వల్ల విగతజీవులుగా మిగులుతున్నారు.

"వేగం కంటే ప్రాణం ముఖ్యం"
"రద్దీ ప్రదేశాల్లో ట్రాఫిక్ రూల్స్ మనందరికీ సెఫ్టీ టూల్స్"
"మనం బ్రతికుండాలంటే ట్రాఫిక్ నిబంధనలు బాధ్యతగా పాటించాలి"
"హెల్మెట్ ధరిద్దాం.రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం"
"సీటు బెల్టులు వాడుకుందాం.సురక్షిత ప్రయాణంలో గెలుద్దాం. వంటి కొటేషన్లు వాల్ పై రాతలుగా కాకుండా మన బాధ్యత తాలుకూ ప్రతిబింబాలైతే రోడ్లపై నెత్తుటి మరకలు కనిపించవు.

రోడ్లపై దారుణమైన యాక్సిడెంట్స్ జరగడానికి అదుపు చేయలేని వేగంతో వాహనంను నడపడంతో పాటు, రద్దీ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ లేకపోవడం, పార్కింగ్ కు స్థలం కేటాయించకపోవడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనను పెంచే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించక పోవడం,రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు మరియు నిర్వహణ సరిగా లేకపోవడం వంటి తదితర అంశాలను కొన్ని కారణాలుగా మనం చెప్పవచ్చు.ప్రభుత్వాలు ప్రతిదీ రాజకీయ కోణంలో కాకుండా భవిష్యత్తు తరాలకు ఉపయోగాపడేలా ఆలోచించాలి.ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో, మండలాల్లో సరైన రోడ్డు రవాణా మార్గాలు లేక రోజుకు కాలినడకన కొన్ని కిలోమీటర్లు నడుస్తున్నారు.చదువుకు, నాగరిక సమాజానికి దూరమవుతున్నారు.దీనివల్ల బ్రతకడం కోసం కట్టుబట్టలతో పల్లెలను వదిలి పట్టణాలకు వలస జీవులుగా వెళ్లి పోతున్నారు.గ్రామాలే మన దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్ముడి మాటలను మనం మరచిపోవడం ఆందోళన కరం.మంచి రవాణా మార్గాలే ఆధునికంగా మనం ఆర్థికంగా, సామాజికంగా,నాగరికంగా ఎదగడానికి దారులుగా నిలుస్తాయి.నేడు అభివృద్ధి చెందిన దేశాలను మనం గమనించినట్లైతే ఈ విషయం మనకు బోధపడుతుంది.

పిల్లల్ని బాగా చదివించుకోవాలని,అన్ని వసతులు పట్టణాల్లో వుంటాయని,ఏదైనా పని చేసుకోని జీవన సమరాన్ని గెలవాలని ప్రజలంతా పట్టణాల్లోకి చేరడం వల్ల పట్టణాల జనాభా పెరగడం,నేడు ప్రతి ఇంట్లో టూ వీలర్ వంటి వాహనాలు విరివిగా వాడటం వల్ల నగరాల్లో ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడంలో ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి.ఏదైనా యాక్సిడెంట్ జరిగినప్పుడు సామాన్య ప్రజల స్పందన తమ ఫోన్ కెమెరా ద్వారా రికార్డ్ చేయడంలోనే బిజీ అవుతోంది తప్ప తక్షణ సాయం విషయంలో మానవత్వం ప్రదర్శించడంలో కనిపించడంలేదు. ఇలాంటి సందర్భాల్లో బాధితులను ఆదుకొన్న వ్యక్తులకు కూడా పోలీసులు, డాక్టర్లు సతాయించకుండా సహకరించాలి.సామాజికంగా తోటి మనుషులకు సాయపడే వ్యక్తులను ప్రభుత్వాలు, మీడియా వారు,స్వచ్ఛంద సంస్థలు అభినందించాలి.

క్లబ్ లు,పబ్ లు, ఫాంహౌస్‌లు, స్టార్స్ రేటింగ్స్ గల రెస్టారెంట్లు వంటి వాటిల్లో సామాజికంగా,ఆర్థికంగా పెద్ద స్థాయిలో వుండే వ్యక్తులు, వ్యవస్థలు జాగ్రత్తలు తీసుకోకుండా అట్టహాసంగా అర్ధ రాత్రులు నిర్వహించే పార్టీల వల్ల డ్రంక్ అండ్ డ్రైవ్ సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి.మద్యం,డ్రగ్స్ మత్తులో ప్రయాణం తోటిప్రయాణికులకు కూడా ఎన్నో సమస్యలను సృష్టిస్తున్నాయి.ట్రాఫిక్ మరియు పోలీసు వ్యవస్థ సిబ్బంది చాలా వరకు రోడ్డుప్రమాదాలను అరికట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇంకా మెరుగైన వ్యవస్థలు, ప్రమాదాల నివారణ కార్యక్రమాలు అవసరం. ప్రభుత్వాలు, ప్రజలు పరస్పర సహకారంతో ఈ ప్రమాదాలను అరికట్టాలి. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు రోడ్డు ప్రమాదాల నివారణపై ఎన్నో విన్నూత్న అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలి.పిల్లలకు తమ వాహనాలను ఇచ్చే సందర్భంలో కూడా తల్లిదండ్రులు తగుజాగ్రత్తలు తీసుకోవాలి.పిల్లల వయస్సును, డ్రైవింగ్ సామర్థ్యాన్ని పరిశీలించాలి. మనమంతా బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ప్రభుత్వాలు రోడ్ల మార్గాల మరమ్మతులను పూర్తి చేస్తూ సాఫీగా సాగే జీవన ప్రయాణంలో ముందుకు వెళ్దాం. సరైన జాగ్రత్తలు పాటించకుండా ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవ్ చేయరాదు. "మనలో మనమే లేని మత్తులో వాహనం నడపడం మరణానికి దారి వెతకడమే..!"

అందరం బాగుందాం.
జర్నీని ప్రేమిద్దాం.
సురక్షితంగా మన గమ్యాన్ని (ఇంటిని)చేరుకుందాం.

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

ఏఐ, డేటా సైన్స్, బిగ్ డేటా సాఫ్ట్‌వేర్ కోర్సులు మీకోసం..!

తెలంగాణవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం



నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏఐ, డేటా సైన్స్, బిగ్ డేటా కోర్సులతో పాటు 100కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో ఆన్లైన్ శిక్షణ ఇవ్వనుంది. శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ప్రోగ్రామ్ ఇంటర్ పాస్, ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది. దరఖాస్తు దారులు100కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. సైబర్ సెక్యూరిటీ, ఏఐ డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, ఎథికల్ హ్యాకింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ ఉన్నాయి. అదనపు కోర్సులలో ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ కోర్సు లతో పాటు 100కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు ఉన్నాయి. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించ బడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహి స్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 6 నెలల వరకు ఉంటుంది, సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ ప్రోగ్రామ్ యొక్క ప్రత్యేకత ఏంటంటే వెనకబడిన వర్గాల వారికి SC, ST, BC, EBC, OBC, మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులు, వికలాంగులు (PH), మహిళా అభ్యర్థులు మరియు మాజీ సైనికులు మరియు వారి పిల్లలు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80% ఫీజు తగ్గింపునకు అర్హులు. అప్లికేషన్ సమాచారం ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.inలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్ 9505800050 నంబర్‌పై సంప్రదించండి.

సాయి శ్రీమాన్ రెడ్డి
(ప్రోగ్రాం కోఆర్డినేటర్)
నేషనల్ స్కిల్ అకాడమీ

ఎదిగేవారిని ఎదగనివ్వండి..!

ఎక్కేవారిని ఎక్కనివ్వండి...
ఎదిగేవారిని ఎదగనివ్వండి...
నవ్వేవారిని నవ్వనివ్వండి...
ఏడ్చేవారిని ఏడవనివ్వండి...
అన్నది సమతా వాదుల...
సంఘసంస్కర్తల నిత్య నినాదం

కానీ కాళ్లుపట్టి క్రిందికి లాగి
అగాధంలోకి నెట్టేవారిని
కాస్త కనిపెట్టి ఉండండి...
చేతులు నరికే వారికి
చేతులందివ్వకండి...

కమ్మని కలలతో
జీవించండి...
ఎగరడానికి రెక్కలు తొడుక్కోండి...
ఎవరినీ సంకెళ్ళతో
బంధించకండి...

తలెత్తుకొని ఆత్మ గౌరవంతో
ప్రాణం నిండిన ఉద్వేగంతో
ఉల్లాసంతో...ఉత్సాహంతో
సాహసంతో ముందుకు సాగండి...
ప్రతి అడుగు ఒక మెట్టుగా
కలలు ప్రత్యక్షమయ్యే
ఎవరెస్టు శిఖరాన్ని
అధిరోహించండి...
అట్టడుగున పడిపోకండి...
మొదటి మెట్టు దగ్గరే ఆగకండి...

ఎవరి చేతులో పట్టుకుని
వ్రేలాడకండి ప్రాధేయపడకండి...
చేతులు కట్టుకొని అతివినయంతో
ఎవరి ముందు దోషిలా
నిలబడకండి...

ఎవరికీ చేతులు జోడించి
మీరే మాకు దిక్కని మ్రొక్కకండి...
ఎవరికాళ్ళ దగ్గర మోకరిల్లకండి...

అడుగులు ముందుకే వేయండి...
పిడుగులు వేయి నెత్తిన పడినా
తగ్గేదేలేదంటూ తలెత్తుకు
తిరగండి...
బాణంలా ముందుకు
దూసుకెళ్ళండి...
గట్టి పట్టుదలతో గమ్యాన్ని
చేరుకోండి...

"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్

చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో డిసెంబర్ 07(జనంసాక్షి) : జిల్లాలోని చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన, చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈసందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో వెల్టూరు, అమరచింతలో చేనేత కార్మికులు పనిచేస్తున్నారని, వారి నేసిన దుప్పట్లు ఇతర రాష్ట్రాలకు సైతం రవాణా అవుతాయని తెలియజేశారు. వెల్టూరు చేనేత సంఘానికి 240 లక్షల వర్కింగ్ క్యాపిటల్ గా ప్రతిపాదనలు పంపడం అయిందన్నారు. చేనేత కార్మికులకు ఎప్పటి నుంచో బకాయిలు ఉన్న త్రిఫ్ట్ ఫండ్‌ను సైతం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.జిల్లా కలక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రస్తుతం సమాజంలో ఉన్న వ్యాపార పోటీని తట్టుకొని, నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలని, వారికి అవసరమైన సహకారం ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు.అనంతరం ప్రముఖ చేనేత కార్మికులను శాలువా, ప్రశంసా పత్రాలతో సన్మానం చేశారు. చేనేత రంగం పై పాఠశాలల్లో పెట్టిన వ్యాస రచన పోటీల్లో మొదటి ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం వస్త్ర ప్రదర్శనను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారి గోవిందయ్య, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, కౌన్సిలర్ నక్క రాములు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఒడిస్సా ముఠా సభ్యుల అరెస్ట్

- 26 కిలోల గంజాయి, 1 కారు, 2 బైకులు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం
- మీడియాకు వివరాలు వెల్లడించిన పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు

శామీర్‌పేట డిసెంబర్ 07 (జనంసాక్షి) : ఇతర రాష్ట్రాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు నగరంలో విక్రయిస్తున్న గంజా యి ముఠాను పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. శనివారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ లో పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు వివరాలను మీడియాకు వెల్ల డించారు. శామీర్‌పేట పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండల మజీద్ పూర్ గ్రామంలోని బావార్చి హెూటల్ ఎదురుగా ఉన్న ఓపెన్ వెంచర్ వద్ద గంజాయిని సరఫరా చేస్తున్న ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 14 ప్యాకెట్‌లలో ఉన్న 26 కిలోల గంజాయి, ఒక ఫోర్డ్ ఫిగో కారు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీటి విలువ మొత్తం సుమారు 15 లక్షల వరకు ఉంటుందని ఏసిపి రాములు తెలిపారు. గంజాయి సరఫరా చేసే వ్యక్తులు ఎవరికీ అనుమానం రాకుండా కార్ లో ఒక కుటుంబం లాగా ఏర్పడి దేశంలోని పలు రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నారని ఏసిపి చెప్పారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కాగా హైదరాబాద్ పాతబస్తీకి చెందిన మరో నలుగురు కొనుగోలు చేస్తున్న వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. ఈ ఏడుగురిలో ఓ మైనర్ బాలికతో పాటు గీత మండల, రితా మిశ్రా మహిళలు ఉండగా నయన్ దాస్, రోహిత్, రాజ్ సింగ్ తోపాటు అనికేష్ సింగ్ పాత నేరస్థుడి గా పోలీసులు గుర్తించారు. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి మీనా భాయ్ పరారీలో ఉన్నట్లు ఏసిపి రాములు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఏసిపి చెప్పారు. సమాజంలో యువత చెడు అలవాట్ల భారిన పడకుండా, అసాంఘిక కార్యపాలపై ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసిపి రాములు కోరారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, డిఐ గంగాధర్, ఎస్ఐలు కె. హారిక, దశరత్, పరుశరామ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామాగా నార్సింగి మున్సిపాలిటీ

ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,డిసెంబర్ 7(జనంసాక్షి) : నార్సింగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు ఆయా ప్రాంతాల్లో రూపురేఖలు మారుస్తు న్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 6,9,10, 14,15వ వార్డులలో రూ.14.25 కోట్లతో అభివృద్ధి పనులను నార్సింగ్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు నార్సింగ్ గ్రామం లో కనీసం మౌలిక వసతులు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండే వారని, దశాబ్దాలుగా తాను నార్సింగ్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషిచేసి తీర్చిదిద్దానన్నారు. అభివృద్ధి పనులుగా మహిళా శక్తి క్యాంటీన్, జంక్షన్లు, పార్క్, సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ నరసింహ రెడ్డి, వైస్‌చైర్మన్ గోపాల విజయ్, కౌన్సిలర్స్ పత్తి ప్రవీణ్, కె. లక్ష్మీ ప్రవల్లిక కిరణ్ ,జి.అమరేందర్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, లంకల పద్మ జి. వెంకటేశ్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, డిఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్, ఎఈ. శ్రీనివాస్, అకౌంటెంట్ క్రిష్ణయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఎండిఏ భూములకు విముక్తి

- పోలీసుల బందోబస్తు మధ్య హెచ్ఎండిఏ భూములలో అక్రమ వ్యాపారాలు తొలగింపు
- భూ సేకరణలో డబ్బులు తీసుకొన్నా భూ యజమాని
- అదే స్థలంలో కబ్జాకు ప్రయత్నించిన మరో నాయకుడు
- అధికారులతో వాగ్వాదానికి ఎదిగిన వ్యాపారస్తులు
- ఓఆర్ఆర్ అడిషనల్ కలెక్టర్ షర్మిల ఆధ్వర్యంలో చర్యలు
- కబ్జాలో ఉన్నవారు తమ దగ్గర ఉన్న పత్రాలను తీసుకురావాలి
- పత్తా లేకుండా పోయిన ఓ ప్రజా ప్రతినిధి
- హెచ్ఎండిఏ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

శంషాబాద్, డిసెంబర్ 7 (జనంసాక్షి) : అత్యంత ఖరీదైన హెచ్ఎండిఏ భూములకు అధికారులు విముక్తి కలిగించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నేషనల్ హైవే 44 ను ఆనుకొని ఉన్న ఖరీదైన భూములను కొంతమంది కబ్జాలు చేసి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు సాగిస్తున్నారు. కబ్జా పై ఫిర్యాదులు అందడంతో కబ్జా విషయం గుర్తించిన అధికారులు ఔటర్ రింగ్ రోడ్డు అడిషనల్ కలెక్టర్ షర్మిల ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అక్రమ నిర్మాణాలు తొలగించారు. ఓఆర్ఆర్ భూ సేకరణ భూములలో అనుమతులు లేకుండా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి అందులో హెూటల్లు, కార్ సెంటర్లు, ఇసుక దందాలు, పాన్ డబ్బాలు, హెూర్డింగులు, ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వాటిని అధికారులు జెసిబిలతో తొలగించారు. కొంత మంది వ్యాపారులు ఓఆర్ఆర్ అధికారులతో వాగ్వాదానికి దిగి చుట్టుముట్టారు. తమకు నోటీసులు ఇవ్వకుండా తమ స్థలాల్లో నిర్మాణాలను కూల్చివేయడం ఏయమైన చర్య అంటూ అధికారులను గైరావ్ చేశారు.

ఈ భూములను అద్దెకు ఇవ్వడంతో ఇక్కడ పెద్ద ఎత్తున వ్యాపారాలు వెలిశాయి. హెచ్ఎండిఏకు చెందిన భూముల్లో అక్రమ నిర్మాణాలను తాము గుర్తించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. వ్యక్తికి చెందిన భూమికి నష్టపరిహారం చెల్లించాం, అయినా ఆ భూమిలో చుట్టుముట్టు బౌండ్రి వాళ్ళు నిర్మించారు. అతను ఈ భూమి తమది అంటూ వాదిస్తూ తమకు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారు అంటూ వ్యాపారస్తులను రెచ్చగొడుతున్నారు. మీ దగ్గర ఉన్న పత్రాలను చూపించండి అనడంతో నాయకుడు అక్కడ నుంచి పత్త లేకుండా పోయాడు. స్థలము ఒకరిది స్థల యజమానికి నష్టపరిహారం తీసుకున్నారు. మరొకరు ఆ స్థలంలో కబ్జాలో ఉన్నాడు. ఆ స్థలంలో చుట్టుముట్టు బౌండరీ వాళ్ళు నిర్మించారు. ఇక్కడ ఉన్నవారందరికీ నష్టపరిహారం చెల్లించాము.

ఓ ఆర్ ఆర్ అడిషనల్ కలెక్టర్ షర్మిల మాట్లాడుతూ శంషాబాద్ రాళ్లగూడ సర్వేనెంబర్ 282లో 37 గుంటలు, 283లో 1.29 ఎకరాలు, 287లో 1.14 ఎకరాల భూమిని 2007లో అప్పటి ప్రభుత్వం హెచ్ఎండిఏ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం ఇతర అవసరాల కోసం భూసేకరణ చేసిందని తెలిపారు. అందరికీ భూనష్టపరిహారం చెల్లించమన్నారు. ఇద్దరు భూ యజమానులు భీమ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి లకు చెందిన భూమికి సంబంధించిన డబ్బులు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. ఇందులో భీమ్ రెడ్డి కోర్టుకు వెళ్లగా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చిందని దీన్ని సవాల్ చేసిపై కోర్టుకెళ్లారు.రెండు రోజుల సమయంలో ఇక్కడి నుంచి తమ వస్తువులను తీసుకొని వెళ్లాలని సూచించారు. లేకపోతే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. అక్కడున్న వస్తువులను వ్యాపారస్తులే స్వయంగా తొలగించకుంటామని సమయం అడిగితే సమయం ఇచ్చామని అన్నారు. సమయం దాటితే తామే కూల్చివేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్ఐ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రేస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో ఉన్న

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్, ఖాజా మహమ్మద్..

యాచారం డిసెంబర్ 7(జనం సాక్షి) : కాంగ్రేస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో నెల కొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్, నాయకులు ఖాజుమహమ్మద్ డిమాండ్ చేశారు. శనివారం యాచారం మండల పరిధిలోని శంషాబాద్ గురుకుల పాఠశాల, కళాశాలను గురుకుల బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నాయకులను గురుకుల పాఠశాల యాజమాన్యం లోపలికి రాకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల బయటనే ఉండి సమస్యలను తెలుసకుంటుంటే ఉపాధ్యాయులు విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. కనీస వసతులు లేక కిటికిలు లేక విద్యార్థులు చలికి వణుకుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెనేతెట్టలను చూసి విద్యార్థులు భయవడుతున్నారని అన్నారు. విద్యార్థులకు సరిపడ బాతు రూంలు లేక ఇబ్బందులు ప డుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయికిరణ్ తదితరులు పాల్గోన్నారు.

ఈనెల 10న సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి

- ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

తాండూరు డిసెంబర్ 7(జనంసాక్షి) : రాష్ట్రంలోని లక్షలాదిమంది పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల స్కాలర్షిప్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లు ఆర్డీవో కార్యాలయాలు ముట్టడి చేపడుతున్నామని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి ఒక ప్రకటన విడుదల చేశారు,ఆర్ కృష్ణయ్య పిలుపులో భాగంగానే ఈనెల 10వ తేదీన తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని, గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ స్కాలర్షిప్ లని వెంటనే విడుదల చేయాలని తాండూర్ లో ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని గురుకుల పాఠశాలల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాజ్ కుమార్ తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

- ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి
- మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాములుకు ఎల్వోసి అందజేత

యాచారం, డిసెంబర్ 7 (జనం సాక్షి) : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా ఉందని ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాములుకు రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడ్డం రాములు అనారోగ్యం రిత్యా అసుపత్రి ఖర్చుల నిమిత్తం కాంగ్రేస్ పార్టీ యాచారం మండల వర్కింగ్ ప్రెసిడేంట్, మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం సహకారంతో గడ్డంరాములు కుటుంబానికి ఎల్‌వోసి అందజేసినట్లు తెలిపారు. ఆపద సమయంలో ఎవ్వరు సహయం కోసం వచ్చిన ఎప్పుడు తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని అన్నారు. నియోజక వర్గంలోని పేద ప్రజల సమస్యలను పరిష్కరించడానిక తాను ఎప్పుడు ముందుండి పని చేస్తానని అన్నారు. అధికారులు, నాయకులందరు సహకారం అందిస్తే నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి కాంగ్రేస్ పార్టీ నాయకులు బన్నే జంగయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు ముంత గణేశ్, గడ్డం శ్రీకాంత్, గడ్డం కుమార్ తదితరులు పాల్గోన్నారు.

నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

- చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూధన్ రెడ్డి

చేవెళ్ల, డిసెంబర్ 07 (జనంసాక్షి) : చేవెళ్ళ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ చదవాలనే తపన, ఆసక్తి ఉంటే సాధించలేనిది ఏమీ లేదని, విద్యకు ధనిక, పేద అనే బేధం లేదని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ళ మండల కేంద్రంలో విద్యార్థులకు, యువతకు ఉపయోగపడే విధంగా మండల కేంద్రంలో రూ.1 కోటి 80 లక్షల నిధులతో గ్రంథాలయ భవననికి భూమి పూజ చేశామన్నారు. అలాగే బీసీ, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షి యల్ స్కూల్స్, కళాశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నదన్నారు. రాబోవు తరాలు మంచి నైపు ణ్యం, విద్యను పొందడం కొరకు ఈ గ్రంథాలయం ఉపయోగపడుతుందన్నా రు. పోటీ ప్రపంచంలో గ్రంధాలయాలు విద్యా బండాగారాలుగా నిలుస్తూ కీలక పాత్ర పోషిస్తున్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బి రాములు, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మర్పల్లి కృష్ణా రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పడాల రాములు, మాజీ సర్పంచ్లు పడాల ప్రభాకర్, రామచంద్రయ్య, జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అభియన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, డిసెంబర్ 07 (జనంసాక్షి) : సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను తీర్చడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం విచారకరమని, వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని మాజీ వ్యవసాయశాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో తమ కోర్కెల సాధనకు సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని మాజీ మంత్రి సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించారు. భావి తరాలకు బంగారు బాటలు వేసే విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కనీస ఉద్యోగ భద్రత లేకుండా జీవితములో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 19600 మంది ఉద్యోగులు పాఠశాల విద్యా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్స్ నేరవేర్చడానికి నిర్లక్ష్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టే నిరసన కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నిరంజన్ రెడ్డితో మాట్లాడుతూ మాపై ప్రేమతో శిబిరాన్ని సందర్శించి మాకు సంఘీభావం తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరనీ రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా రూ.20 లక్షల సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య భీమా రూ.10లక్షలు ఇవ్వాలని, ఉద్యోగులకు పదవి విరమణ సందర్భంగా బెనిఫిట్స్ క్రింద రూ.20లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ మరియు విద్యాశాఖలో వెయిటేజి ఇవ్వాలని,పీటీఐలకు 12నెలల జీతం ఇవ్వాలన్న తమ డిమాండ్లని వెల్లడించారు.వీటి సాధనకు తాము చేసే ఆందోళనలకు మద్దుతు ఇవ్వాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు కోరారు.

ప్రజా సమస్యలపై పోరాడుతున్నా...

ప్రజల మన్నలను పొందలేకపోతున్నాం

- పొత్తులు మూన్నాళ్ళ ముచ్చట్లు... అయిన పొత్తులు తప్పడం లేదు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- బాల మల్లేష్ మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు : ప్రొఫెసర్ హరగోపాల్

శంషాబాద్, డిసెంబర్ 7 (జనంసాక్షి) కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బికేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అకాల మరణం చెందిన ఎన్ బాల మల్లేష్ మరణం విప్లవ పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆయన సంతాప సభను శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ హెూటల్లో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ సిపిఐ ముఖ్య నాయకులు సంతాప సభలో పాల్గొన్నారు. హరగోపాల్ మాట్లాడుతూ పుట్టుక చావు సాధారణమైన విషయాలే కానీ పేదల కోసం అనునిత్యం పోరాడుతూ ప్రజా జీవితమే తన జీవితంగా భావించి ప్రజల కోసం పనిచేస్తు అశువులు బాపి త్యాగాలతో కూడుకున్నవి అని ఆయన తెలిపారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ ఒక్క రోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా జీవిస్తే ఆ విలువే వేరే అన్నారు. కమ్యూనిస్టుల ప్రతి అడుగు ప్రజల శ్రేయస్సు కోసమే అన్నారు. సహకార సంఘాలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పట్ల పోరాటాలు కమ్యూనిస్టు పార్టీ అయినా సిపిఐ చేస్తుంది. సమస్యలు తమతో విన్నవించుకుంటూ ఓట్లు మాత్రం ఇతర పార్టీలకు వేయడం వల్ల చట్టాల రూపకల్పనలో తమ బాధ్యత ఎక్కడుంటుందన్నారు. సమస్యలతో పాటు ఓట్లు కూడా తమ పార్టీకి వేస్తే ప్రజా వ్యతిరేక చట్టాలను దరిచేర కుండా చూస్తామన్నారు. సిపిఐ పార్టీ ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ క్యాడర్ని బస్తీల్లో గ్రామాల్లో ప్రజలను ఓట్లుగా మల్చాలన్నారు. అప్పుడే కమ్యూనిస్టు ప్రజా వ్యతిరేక చట్టాలు లేకుండా ప్రజల రాజ్యాంగ తీర్చిదిద్దీ అవకాశముంటుందన్నారు. కార్యక్ర ̃మంలో బికేఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి నిర్మల్ పాండే. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్ర చారి. డీకేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆర్ వెంకట రాములు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కావలి నరసింహ, ముత్యాల యాదిరెడ్డి, కే రామస్వామి, బికేయంయు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య, జిల్లా అధ్యక్షుడు అంజయ్య, బికేయంయు రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, శేఖర్ రెడ్డి, ప్రభు లింగం, నరసింహ, శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌కు నవోదయ విద్యాలయం

రాష్ట్రానికి 7 జవహర్ నవోదయ విద్యాలయాలు

కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం.. హామీ నిలబెట్టుకున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో (జనంసాక్షి) : రాష్ట్రానికి 7 జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర క్యాబినెట్ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో మహబూబ్ నగర్ తో పాటు మేడ్చల్, సంగారెడ్డి, జగిత్యాల, కొత్తగూడెం, సూర్యాపేట, నిజామాబాద్ లకు జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుత మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో "డీకే అరుణ హామీ, మోదీ గ్యారంటీ" అంటూ మహబూబ్ నగర్ కు నవోదయ విద్యాలయం తెస్తానని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ కు జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేసిన సందర్భంగా శుక్రవారం ఎంపీ డీకే అరుణ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 7 నవోదయ విద్యాలయాలు మంజూరు చేయడం పట్ల మహబూబ్ నగర్ బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అందులో మహబూబ్ నగర్ జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేయడం పట్ల శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ మోదీ పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు మెట్టు కాడి శ్రీనివాసులు, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, ఎడ్ల కృష్ణయ్య, జయశ్రీ, నిరంజనమ్మ, వేణమ్మ, బుచ్చిరెడ్డి, క్రిస్టియ నాయక్, అచ్చు గట్ల అంజయ్య, యాదయ్య, కే సతీష్ కుమార్, వెంకటయ్య రాజు గౌడ్ ఎం. తిరుపతిరెడ్డి, పాండురంగారెడ్డి, నారాయణ యాదవ్, సంపత్ కుమార్, ఆంజనేయులు, నాగరాజు, బొంగు గంగన్న, జాజం సుబ్రహ్మణ్యం, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్, డిసెంబర్ 7 (జనంసాక్షి) : నారాయణఖేడ్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో టియుఐఎఫ్ బిసి నిధులతో రూ. 20 కోట్ల రూపాయల నిధులతో నారాయణఖేడ్ పట్టణంలోని 15 వ వార్డులో(నెహ్రూనగర్ కాలనిలో) నూతన సీసీ రోడ్లకు , సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చేసిన అనంతరం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గతంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సిద్దిపేట నారాయణపేట ఒక కన్ను అని చెప్పి నారాయణఖేడు అభివృద్ధి చేయకుండా మోసం చేశారన్నారు. బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే క్రీస్తు శేషులు పట్లోళ్ల కిష్టారెడ్డి ఆయంలో చేసిన అభివృద్ధి పనులకు బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నారన్నారు. మిషన్ భగీరథలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యంగా నారాయణ విద్యుత్ సమస్య ఉండడంతో దానికోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని వారు తెలిపారు. నారాయణఖేడ్ అభివృద్ధి కోసం అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ తమాయంలోనే ఎక్కువ అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నారాయణఖేడ్ అభివృద్ధి చెందలేదు అన్నారు. పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే క్రమశిక్షణ పార్టీ అని అభివృద్ధిని చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గము అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నమన్నారు. కాంగ్రెస్ సాయం లోని చేసిన రోడ్లు ఇప్పటివరకు రోడ్డు వేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్, మాజిద్, నర్సింలు, హన్మండ్లు, సద్దాం, రామకృష్ణ, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహేర్ అలీ, మాజీ ఎంపిటిసిలు పండరి రెడ్డి, ముంతాజ్ సెట్, సత్యనారాయణ సెట్, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, సంజీవరెడ్డి, షారుఖాన్, సుబుర్, ఫాయాజ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర

గ్యారెంటీ చట్టం పార్లమెంట్‌లో చేయాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

వీపనగండ్ల, డిసెంబర్ 8 (జనంసాక్షి) : సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం పార్టీ మండల కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు రవి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో అనేక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చిందని వ్యవసాయాన్ని సంక్షోభంలో పెట్టేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో రైతులు ఉద్యమం చేపడుతున్న విషయం దేశ ప్రజలందరూ చూస్తున్నారని అన్నారు. రైతులు చేసిన పోరాటానికి మోడీ దిగివచ్చి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ రైతు పోరాటంలో ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఆ పోరాటంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఉద్యమ పోరాటంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. రైతులకు రుణ విమోచనం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అన్నారు. బిజెపి కేంద్ర మంత్రి కుమారుడు రైతులపై కారు నడిపి వారి మృతికి కారుకుడైన కేంద్ర మంత్రి కుమారుని పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని తగిన శిక్ష విధించాలని అన్నారు. రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రైతులతో పాటు కౌలు రైతులను కూడా రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండీ జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్ పాషా, మురళి, రవి ప్రసాద్, మండల కమిటీ సభ్యులు సి. హెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, ఖాజా హుస్సేన్, బాల గౌడ్, వి. కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించుమంటే ఫిర్యాదు చేస్తారా?

ఎంఈఓపై ఫిర్యాదును ఆక్షేపిస్తున్న గ్రామస్తులు

మాగనూర్ డిసెంబర్ 07 (జనంసాక్షి) : విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించిన మాగనూర్ ఎంఈఓ అనిల్ గౌడ్ పై యు టి ఎఫ్ నాయకులు డిఈఓకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని మండలంలోని నెరడుగాం గ్రామ ప్రజలు ఆక్షేపిస్తున్నారు. బుధవారం ఎం ఈ ఓ అనిల్ గౌడ్ పాఠశాలను ఆకస్మికంగా ఉదయం 8గంటల 50 నిమిషాలకు తనిఖీ చేశారు. అయితే అప్పటికి పాఠశాలకు తాళం వేసి ఉందనీ గ్రామస్తులు తెలిపారు. ప్రధానంగా స్కూల్ కాంప్లెక్స్ ఎచ్ ఎం గా ఉండి సకాలంలో హాజరు కాక పోవడం కనీసం పాఠశాలను శుభ్రం చేసే స్వీపర్ సైతం రాకపోవడంతో ఎం ఈ ఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ కాంప్లెక్స్ ఎచ్ ఎం ఉన్న ఎచ్ ఎం తన పాఠశాలకు సకాలంలో హాజరు కాకపోతే మిగతా పాఠశాలల పరిస్థితి ఊహించుకోవచ్చు అని వాపోతున్నారు. ఎం ఈ ఓ పాఠశాలను తనిఖీ చేయడాన్ని జీర్ణించుకోలేని యు టి ఎఫ్ నాయకులు ఎం ఈ ఓ పై డిఈఓకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. పాఠశాల పరిస్థితి ప్రతి రోజు ఇలాగే ఉంటుందని తెలిపారు. పాఠశాలను సక్రమదారిలో పెడదామని కృషి చేస్తున్న ఎం ఈ ఓ పై ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పోలీస్ స్టేషన్లలో కాంగ్రెస్ నాయకుల పెత్తనమేంది?

బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) : చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్దంగా పని చేసే పోలీసు స్టేషన్లలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పెత్తనమేంటని? బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చట్టప్రకారం పని చేసే పోలీసులు కాంగ్రెస్ పార్టీ కి బానిసలుగా ఉండాలా? అంటూ ప్రశ్నించారు. పోలీసు స్టేషన్లలో జరిగే విషయాలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పనందుకు మరికల్ ఎస్సై గారిని అధికార మదంతో బదిలీ చేయడమెంటన్నారు. అధికార మదంతో బహుజన ఉద్యోగుల పట్ల ఇష్టారీతిగా వేధిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. నారాయణ పేట గడ్డపై దొరల పెత్తనం ఇంకెన్నాలంటూ ప్రశ్నించారు. పార్టీ నాయకుల ఆగడాలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని,ఇలాగే కొనసాగితే ఎమ్మెల్యే కార్యాలయం ముందు బైటాయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అశోక్,అజయ్ కుమార్,నర్సింలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రభుత్వం ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

కలుషితమైన ఆహారం అందిస్తే కఠినమైన చర్యలు తప్పవు

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి (జనంసాక్షి) : రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలో భోజనం వికటించి ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ఘటనలు సందర్భంగా నాణ్యమైన భోజనం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం కల్వకుర్తిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలను ఆకస్మికంగా తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఆహారం కలుషితం కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారికి వివరించారు. ఏ వస్తువులు ఎన్ని రోజులకు ఒకసారి తీసుకోవాలి కూరగాయలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలను కూడా శుభ్రంగా ఏర్పాటు చేసుకోవాలని దానిద్వారా ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అన్నారు. వంటగదిలో వెలుతురు ఎక్కువగా ఉండాలి అని సరుకులను నాణ్యత పరిశీలించిన తర్వాతనే వండాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు . లేనియెడల కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంతో సమస్యల సాధనకు కృషి చేద్దాం

గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు

నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) : ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు సాధించుకోవచ్చని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య కేంద్రంలో శనివారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం నారాయణపేట జిల్లా శాఖ కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అనంతరం జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ 33 జిల్లాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈరోజు నారాయణపేట జిల్లాలో సామరస్య పూర్వకంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కొత్తగా ఏర్పడిన టీజీవో సంఘం ఉద్యోగుల కోసం నిరంతరం పనిచేయాలన్నారు. ముఖ్యంగా మహిళా కార్యవర్గానికి ఎక్కువ బాధ్యత ఉందని మహిళా అధికారులు,ఉద్యోగుల సమస్యలపై మహిళా కార్యవర్గం స్పందించి సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మన సంఘానికి వందల సంఖ్యలో ఆఫీస్ బేరర్లు ఉన్నారని తెలిపారు. నారాయణపేటలో జరిగిన సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర కమిటీ తరఫున ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో ప్రతి జిల్లాకు రెండుసార్లు వెళ్లానని, నారాయణపేటకు రావడం ఇదే మొదటిసారి అని అన్నారు. కొత్తగా ఏర్పడిన సంఘంతోపాటు, ప్రాథమిక సభ్యులతో ఒక వాట్సాప్ గ్రూపును తయారు చేయాలన్నారు. గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం తరఫున ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు 54 సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ వాహనాల బిల్లులు చెల్లించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ప్రతి ప్రభుత్వ వాహనానికి నెలకు 60 వేల చొప్పున ఖర్చు అవుతుందని, కానీ ఇంకా 2012 లోని పెట్రోల్ ధరల ఆధారంగా వాహనాల అద్దెలు చెల్లిస్తున్నారని, ఈ విషయంలోనూ రాష్ట్ర కమిటీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందన్నారు. ఎంపీడీవోలు తహసిల్దారుల బదిలీల గురించి చీఫ్ సెక్రటరీతో మాట్లాడతామన్నారు. ఒక డిఎ ఇచ్చి పెండింగ్ బిల్స్‌ను క్లియర్ చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు. నారాయణపేట జిల్లాలో టీజీవో భవన నిర్మాణానికి స్థలం కోసం జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించాలన్నారు. ఏడాదిలోపు సంఘానికి సంబంధించిన ఒక కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని, అందుకు రాష్ట్ర కమిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా రాష్ట్ర కమిటీ కార్యాలయ తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే అధికారులపై జరిగిన దాడుల గురించి ఆయన ప్రస్తావిస్తూ..రాజకీయ కుట్రతో జరిగే దాడులను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని సూచించారు.

టీజీవో జిల్లా అధ్యక్షునిగా మొగులప్ప : శనివారం టీజీవో జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా అధ్యక్షునిగా మొగులప్ప (డిఆర్డిఓ), అసోసియేట్ ప్రెసిడెంట్ గా హరి ప్రసాద్ (డిటిఓ) ఉపాధ్యక్షులుగా మల్లికార్జునరావు, నరేష్, జ్యోతి, కార్యదర్శిగా సతీష్ కుమార్ (తహసిల్దార్ మక్తల్), జాయింట్ సెక్రటరీలుగా హిరియానాయక్(ఈఈ పీ ఆర్), శ్రీధర్ (ఎంపీడీవో), రాణి (డిటి కలెక్టరేట్) , ట్రెజరర్ గా ధనుంజయ గౌడ్ (ఎంపీడీవో ఉట్కూర్), ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రామకృష్ణ, ప్రచార కార్యదర్శిగా ఎం ఏ రషీద్(డిపిఆర్ఓ), ఆఫీస్ కార్యదర్శిగా ఉదయ్ కుమార్ (ఎం పి ఓ), కల్చరల్ కార్యదర్శిగా మోహన్ కుమార్, స్పోర్ట్స్ గేమ్స్ కార్యదర్శిగా ఎండి జమీల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జాన్ సుధాకర్ (డి ఎ వో), బాలరాజ్ (డిటి), కే గోపాల్, విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం కార్యదర్శి సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కృష్ణ యాదవ్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ లక్ష్మణ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ గౌడ్, జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి, మహిళా కమిటీ రాష్ట్ర నాయకురాలు శిరీష పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్ టిలో చేర్చాలి

ఎమ్మెల్యేకు వినతి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి) : వాల్మీకి (బోయ) కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అందుకువిర్షి చేయాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి వాల్మీకులు వినతి పత్రం సమర్పించారు. మాకు ఎటువంటి కులావృత్తి లేక అనేక కుటుంబాలు వెట్టిచాకిరీ చేసుకుంటూ వారివారి జీవనము కొనసాగించుచున్నారనీ పేర్కొన్నారు. చదువులలో కూడా చాలా వెనకబడి పోయామని, మా కులస్థులు ఆర్థికంగా ఎదగలేనందున ఉన్నత చదువులు కూడా చదవక అనేక మంది లేబర్లుగా, వెట్టి చాకిరీ పనులు చేస్తున్నారంటు ఆవేదన వ్యక్తంచేశారు. ఆధునిక యుగంలో కూడా వాల్మీకి కులస్థులు దూర్భరమైన జీవితమును అనుభవించుచున్నారన్నారు. వాల్మీకి కులస్థులు అభివృద్ధి చెందాలంటే ఎస్ టి. జాబితాలో చేర్చాలని అందుకు అసెంబ్లీలో ప్రస్థావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

డిసెంబర్ 10న చలో వైద్య కమిషనరేట్

నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): ఆశా కార్యకర్తల రెండు సంవత్సరములుగా పెండింగ్ లో లెప్రసి, పల్స్ పోలియో బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కనీస వేతనం 18000 రూపాయలు డిసెంబర్ 9న జరిగే అసెంబ్లీ సమావేశంలోనే అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 10న చలో హైదరాబాద్ వెళుతున్నట్లు ఆశా యూనియన్ కోటకొండ పి హెచ్ సి నాయకులు కోటకొండ పిహెచ్సి వైద్యాధికారి ప్రతిభ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆశ యూనియన్ నాయకులు అంజమ్మ వెంకటేశ్వరి తదితరులు ఉన్నారు

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 7 (జనంసాక్షి) : చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండలంలో శనివారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించి కేజీబీవీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను, వంట గదిలోని కూరగాయలు, ఆకుకూరలు, వంట సరుకులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, వండే పదార్థాలలో సరుకుల పరిమాణాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం, సమయానుగుణంగా రుచికరమైన భోజనం అందించాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేయకుండా, నాసిరకం లేకుండా సరిచూసుకోవాలని, వంట గది, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే బోధనా నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వారి ప్రతిభా సామర్థ్యాలను పరీక్షించి, విద్యకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోందని, తదనుగుణంగా విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని తెలిపారు. ఈ పర్యవేక్షణలో తాసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

సైనికుల సహాయార్థం సైనిక పతాక దినోత్సవ నిధి

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) : దేశ సరిహద్దు రక్షణలో నిరంతరము ఎంతో బాధ్యతతో, త్యాగ నిరతితో, అంకిత భావముతో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న సైనికుల సహాయార్థం సైనిక పతాక దినోత్సవ నిధి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సైనికుల, వారి కుటుంబాల సంక్షేమం కోసం సాయుధ పతాక నిధికి కలెక్టర్ విరాళం అందచేసి నిధి విరాళాల సేకరణ ప్రారంభించారు. కళాశాలల నుండి ఎన్.సి.సి.క్యాడేట్లు డిసెంబర్ 7న హుండీ డబ్బాలతో మీ ముందు పతాకములు అమ్ము కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని, మీరు పతాకము స్వీకరించి, బదులుగా ఆర్థిక సహాయం హుండీ లో సమర్పించాలని ఆమె సూచించారు. ప్రతి స్టిక్కరు నామమాత్రపు విలువ 2 రూపాయలుగా, కారు ఫ్లాగ్ 5రూ.గా నిర్ణయించినట్లు తెలిపారు. ఉదారదాతలు, వారి విరాళం డిమాండ్ డ్రాఫ్ట్, చెక్కు రూపంలో అయినా డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్, తెలంగాణ, హైదరాబాద్ – 500032 పేరున చెల్లునట్లు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, 'మహబూబ్ నగర్ కార్యాలయమునకు పంపగలరని కోరారు. ఈ పతాక దినోత్సవ సందర్భములో ఉదార సహాయము అందించిన వారికీ సెక్షన్ 80%+(5) (vi), 1961 ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ సైనికులు వేణుగోపాల్ రెడ్డి, ఎస్.కె.వి.ప్రసాద్, రాములు, టి.రాజ వర్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్, ఎం.డి.సామ్యూల్, రహమత్ బేగ్, ఎన్ సిసి అధికారులు, ఎన్.సి.సి.విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్తు బాగుకోసం కష్టపడేతత్వం అలవర్చుకోవాలి

ఆడపిల్లలు అంటే అన్నం పెట్టేవారిని నిర్లక్ష్యం చేయవద్దు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) : భవిష్యత్తు బాగుకోసం విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రెండు సంవత్సరాలు కష్టపడితే జీవితం అంతా కూడా సంతోషంగా ఉంటుందని, అందుకు తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు అందించడం, పిల్లల చదువు పట్ల శ్రద్ధ వహించడం బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు మన పిల్లలు పోవాల్సిన అవసరం లేకుండానే, పాలమూరు యూనివర్సిటీ లోనే ఇంజనీరింగ్, లా కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ తరగతులను ప్రారంభించడం జరుగుతుందని, ఆల్ మదినా కళాశాలలో సైతం ఒక మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాల తెచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ అంటేనే చదువుల నిలయంగా పేరు తీసుకురావాలన్న ఉద్దేశంతో విద్యాభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలనే ఉద్దేశం తో నేను కృషి చేస్తున్నానని, మన మహబూబ్ నగర్ కు నవోదయ స్కూల్ కూడా సాధించామని, మహబూబ్ నగర్ ఫస్ట్ పేరుతో మహబూబ్ నగర్ పట్టణంలోని బికె రెడ్డి కాలనీ లో సొంత నిధులతో స్కిల్ డెవలప్మెంట్ లలో ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నామని, అక్కడ ఇచ్చే శిక్షణ వల్ల మంచి ఫలితాలు సాధించి వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడితే అంతకుమించిన ఆనందం మరొకటి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వ్యాపారం చేయాలి

నూతన బేకరీ ని ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

హుజూర్ నగర్ డిసెంబర్ 07 (జనంసాక్షి): తినుబండారలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ యాజమాన్యం వ్యాపారం చేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శనివారం పట్టణంలోని అద్దరోడ్డు సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఫేమస్ బేకరీ,పార్టీ హాల్ ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత అన్ని రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొట్టేముక్కుల రాములు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పిల్లి శివ, పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుబాటి బాబురావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి కస్తాల రవీంద్ర, బుల్లెద్దు అరుణ్ కుమార్, మాదుగుల దశరదు, కోల్లపూడి ప్రవీణ్, కామల్ల రాజా, ఉదారి రంజిత్, సాయి పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధికి సహకారం అందిస్తా

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం డిసెంబర్ 7 (జనం సాక్షి):

మహిళ సంఘాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. శనివారం ఇందిరా మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం లోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండల సమాఖ్యలు ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ సెంటర్ ను ప్రారంభించారు.

అనంతరం గిరిజనాభ్యుదయ భవనంలో జరిగే కార్యక్రమానికి హాజరై సభ్యులకు బ్యాంకు లింకేజీ చెక్కులు, (రూ. 5.50 కోట్లు) పంపిణీ చేశారు. పెరటి కోళ్ళ పెంపకం లో భాగంగా 8 మంది లబ్ధిదారులకు కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల మండల సమాఖ్య సభ్యులు, ఏపీఎం లు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

వర్షంతో.."పత్తి రైతు పరేషాన్"

న్యాల్ కల్, డిసెంబర్ 07, (జనంసాక్షి) :

ఈ ఏడాది ఖరీఫ్ లో కురిసిన భారీ వర్షాలతో ప్రధానంగా పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కురిసిన వర్షాలతో దిగుబడి భారీగా తగ్గింది. మరోవైపు పంటకు సాగు ఖర్చులు అధికంగా పెరిగాయి. ఎకరాకు 4/8 క్వింటాల మేరా దిగుబడి రావడంతో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. అసలే కూలీల కొరతతో సతమతమవుతుంటే తాజాగా కురుస్తున్న మోస్తారు అడపాదడపా వర్షంతో పత్తి రైతులు పరేషాన్ అవుతున్నారు. శుక్రవారం రాత్రి శనివారం మధ్యాహ్నం మండలంలోని ఆయా గ్రామాల్లో కురిసిన మోస్తారు వర్షంతో చేతికి వచ్చిన పత్తి పంటకు తీవ్ర నష్టం కలిగిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా మండలంలోని మామిడిగి, న్యాల్ కల్, చాల్కి, ఇబ్రహీంపూర్, రాఘవపూర్, కాకి జనవాడ, గంగ్వార్, తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. కురుస్తున్న వర్షాలతో కర్ణాటక, ఆంధ్ర, తదితర ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన కూలీలు పత్తి పంటను పంట పొలంలో నుంచి తొలగించలేని పరిస్థితి ఏర్పడింది.

గౌతమ్ నగర్ లో ఆర్ యూబీ నిర్మించండి

చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

మల్కాజిగిరి, డిసెంబర్ 7 (జనంసాక్షి)

గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్యుబి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన పలు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసి స్థానికులు ట్రాఫిక్ లో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, దయానందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, వాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే ను కలిసి గౌతమ్ నగర్ గేటు వద్ద నిత్యం గేటు పడడంతో రాకపోకలు సాగించే వాహనదారులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్ద కాలంగా రైల్వే గేటు ఐదు నిమిషములకు ఒకసారి మూయడంతో అత్యవసరమైన 108 అంబులెన్స్,ఫైర్ వాహనాలు, విద్యార్థులు,ఉద్యోగుల రాకపోకలకు ఆలస్యం అవుతుందని అలాగే కళాశాల మరియు పాఠశాల తోపాటు ఉద్యోగస్తులకు నిత్యం అవస్థలు తప్పడం లేదని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి గౌతమ్ నగర్ లో ఆర్యుబి లేదా ఆర్ఓబి నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, కిరణ్ పట్నాయక్, కందిబండ నరసింహారావు, అచ్యుతరావు, నర్సింగ్ రావు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలి

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు పిఆర్ టియు టిఎస్ సంపూర్ణ మద్దతు

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 7 (జనం సాక్షి):

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం జిల్లా కేంద్రంలో ఈ నెల 6,7, 8,9 తేదీలలో నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలకు రెండవ రోజు శనివారము మెదక్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు ఎదురుగా జరుగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10 నుండి చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు పిఆర్ టియు టిఎస్ మెదక్ జిల్లాశాఖ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ సామ్యా నాయక్ లు తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా 19,360 మంది ఉద్యోగులు పనిచేస్తురన్నారు. ఉద్యోగులు ఏళ్ళ తరబడి పనిచేస్తున్నప్పటికీ, పనికి తగిన వేతనం లభించడం లేదు, ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా సమ్మెను నివారించడానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, పే స్కేలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల రిలే దీక్షలకు మద్దతు ప్రకటించిన వారిలో పీఆర్టియురాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి, మెదక్ మండల ప్రదాన కార్యదర్శి సంతోష్ కుమార్, వివిధ నాయకులు సుభాష్ రెడ్డి, హరిబాబు, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సొంతఇంటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే..

- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం..
- దళారులను నమ్మొద్దు ..ఇది ప్రజా పాలన..
- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్..
- నిరుపేద కుటుంబాలకు రెండు పడకల గదుల ఇండ్లు పంపిణీ..

గోదావరిఖని, జనం సాక్షి:

ప్రజాపాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో , ఎక్కడ రాజీ పడకుండా పనిచేస్తున్న ప్రభుత్వం మన ఇందిరమ్మ ప్రభుత్వమని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీ లను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా శనివారం రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని ప్రాంతంలో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం కోసం , వారి సొంత ఇంటి కళ నెరవేర్చడం కోసం, అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ లను చాలా పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలియజేసారు.అలాగే పాలకుర్తి రైతుల కోసం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని రాజ్ ఠాకూర్ దృఢ సంకల్పంతో ఉన్నారు.రామగుండం నియోజకవర్గం లో ఎన్. టి. పి. ల నిర్మాణాలకు 100 కోట్లు, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్ల నిర్మాణానికి 100 కోట్లు, డి ఎం ఎస్ టి నిధుల ద్వారా 20 కోట్లు ఈజీఎస్ ద్వారా నాలుగు కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రారంభించారు.పదివేల కోట్లతో జెన్ కో విద్యుత్ ప్లాంటును నిర్మించా తలపెట్టమన్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.

అంతర్గం పాలకుర్తి మండలంలో ఉన్న గ్రామాలలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల కోసం 15 కోట్లు మంజూరు అయ్యాయాన్ని తెలిపారు.

రామగుండం మెడికల్ కళాశాలకు 140 కోట్లు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 360 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు.

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో గడిచిన ఏడాది కాలంలో 280 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఎమ్మెల్యే గా ఎన్నికై ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా గోదావరిఖని లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజక వర్గంలో ఎస్.టీ.పీ ల నిర్మాణాలకు 100 కోట్లు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్ల నిర్మాణానికి 100 కోట్లు, డి.ఎం.ఎఫ్.టీ నిధుల ద్వారా 20 కోట్లు, ఈ.జి.ఎస్ ద్వారా 4 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం అయినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు నర్సింగ్ కళాశాల, బండల వాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాల దృష్ట్యా సింగరేణి, జెన్ కో సంయుక్తంగా 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం, ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 2400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభించ నున్నామని అన్నారు. రామగుండం మెడికల్ కళాశాలకు 140 కోట్లు, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 360 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రాజీవ్ రహదారి పై సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి కాలేదని ఆరోపించారు. సింగరేణి నుండి రావల్సిన డి.ఎం.ఎఫ్.టీ నిధులను సిద్దిపేట, సిరిసిల్లకు తరలించారని అన్నారు. స్థానిక పరిశ్రమల నుంచి వచ్చే నిధులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు అలాగే రామగుండంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి 60 కోట్లతో ప్రతిపాదనలు పెట్టామన్నారు. నియోజకవర్గంలోని రెండు మండలాలలో ఉన్న గ్రామాలలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల కోసం 15 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకు వస్తామన్నారు అవినీతి అధికారుల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు అంతే కాకుండా పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి, ప్రభుత్వ సహకారంతో 10వేల కోట్లతో జన్ కో విద్యుత్ ప్లాంటును నిర్మించ తలపెట్టామన్నారు. తద్వారా స్థానికంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని అన్నారు. రామగుండం ఎన్టీపీసీ లో 2,400 మెగావాట్ల అదనపు విద్యుత్ ప్లాంట్ ను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఆర్డీవో సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,డబల్ బెడ్రూం లబ్ధిదారులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి...

మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయ్యాజ్...

జమ్మికుంట, డిసెంబర్ 7 (జనం సాక్షి):

జమ్మికుంట పట్టణ అభివృద్ధికి తోడ్పడుతున్న పట్టణ ప్రజల నుండి ఇంటి పన్నులు, నల్ల పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. పట్టణంలోని ప్రజలు పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. నేటికీ51.37 % పన్నులు మాత్రమే వసులు అయినాయని 100% పన్నులు వసులు చెయ్యాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్ , రెవెన్యూ అధికారి భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ కార్పొరేషన్

భారీ అక్రమ నిర్మాణాల కూల్చివేత

తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి కమిషనర్ రామలింగం స్పష్టీకరణ

బోడుప్పల్-జనంసాక్షి :

అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై బోడుప్పల్ కమీషనర్ రామలింగం కన్నెర్ర చేశారు. శనివారం కమీషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది చెంగిచర్ల 1వ డివిజన్ లోని ఏపి ఫుడ్స్ కాలనీలో అనుమతి లేకుండా నిర్మించిన 2వ అంతస్థుతో పాటు 14 డివిజన్లో వర్ఫ్ బోర్డు స్థలములో అనుమతులు లేకుండా చేపడుతున్న గ్రౌండ్ ఫ్లోర్ మొదటి అంతస్తులను కూల్చి వేశారు.అంతే కాకుండా 13వ డివిజన్ సర్వే నంబర్ 63లో ప్రభుత్వ భూమిలో అక్రమముగా నిర్మించిన ఇంటిని మండల రెవిన్యూ అధికారులు నేలమట్టం చె శారు. ఈ సందర్భంగా కమీషనర్ రామలింగం మాట్లాడుతూ.. కార్పొరేషన్ నుంచి ఎవరైనా ఎటువంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టప్రకారం ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా కూల్చివేస్తామని హెచ్చరించారు. ప్రతి నిర్మాణదారు తప్పకుండా కార్పొరేషన్ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ వెల్లడించారు.

సరస్వతీ పుష్కరాల అంచనా నివేదికలు అందచేయాలి..

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

వచ్చే సంవత్సరం మే నెలలో నిర్వహించే సరస్వతీ పుష్కరాల నిర్వహణకు అధికారులు అంచనాల నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కరాల నిర్వహణపై రెవెన్యూ, దేవాదాయ, పంచాయతి రాజ్, సమాచార, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మత్స్యశాఖ అధికారులతో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు 12 రోజుల పాటు పుష్కరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుద్య కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక కార్మికులను నియమించాలని డిపిఓ కు సూచించారు. గ్రామీణ మంచినీటి శాఖ ద్వారా పట్టంలోని ప్రధాన కూడళ్లు, గోదావరి, దేవాలయ పరిసర ప్రాంతాలలో సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు. భక్తులు స్నానాల కోసం నల్లాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కాళేశ్వరంలో అంతర్గత రోడ్లు, తాత్కాలిక రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని డిపిఆర్వో ను ఆదేశించారు. ఆర్ అండ్ బి ద్వారా ప్రధాన రహదారి ని మరమ్మతులు చేయాలని రోడ్డు ఇరువైపులా ముళ్ళ పొదలను తొలగించాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా వివిధ జిల్లాల నుండి భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవలకు మహాదేవపూర్, కాటారం లలో ప్రత్యేక రూములు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు నిబద్ధతతో పనిచేసి 12 రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయవంతం చేయాలన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కాలేశ్వరంలో అన్ని ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఓ నారాయణరావు, డిపిఆర్వో శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మారుతి, తహసిల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కప్ క్రీడలు ప్రారంభం

ఉర్కొండ, డిసెంబర్ 07 (జనం సాక్షి)

ముఖ్యమంత్రి కప్ 2024 ఆటల పోటీలు మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శనివారం రోజు కబడ్డీ, వాలీబాల్ పోటీలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఫిజికల్ డైరెక్టర్ అంజమ్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ శనివారం రోజు ఆటల పోటీలు నిర్వహించని గ్రామాల్లో ఆదివారం రోజు నిర్వహించుటకు అవకాశం ఉందని ,అలాగే గ్రామ స్థాయిలో గెలుపొందిన టీములు 10 తేది నుంచి 12 వరకు మండల స్థాయి ఆటల పోటీలు జిల్లా పరిషత్ హై స్కూల్ ఊర్కొండపేట యందు పాల్గొనాలని ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొన వచ్చాని వారి పేర్లను బి. జగన్ పీ డి ఊర్కొండపేట వారి దగ్గర నమోదు చేసుకోగలరని ఊరుకొండ ఎంపీడీవో తెలియజేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
08 డిసెంబర్ 2024
తెలంగాణ

అభివృద్ధి పథంలో పినపాక నియోజకవర్గం

- అందరి సహకారంతో అభివృద్ధి : ఎమ్మెల్యే పాయం..
- వరద ముంపు వల్ల చనిపోయిన వారికి తక్షణ సాయం కింద రూ.5 లక్షల అందజేత..
- భద్రాచలం క్రాస్ రోడ్ నుంచి మహారాష్ట్ర బార్డర్ వరకు ఫోర్ లైన్..
- కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి కృషి..
- పినపాక నియోజకవర్గం లో నవోదయ పాఠశాల ఏర్పాటు..

మణుగూరు,డిసెంబర్ 07 (జనంసాక్షి): పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మణుగూరు ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తైన సందర్భంగా పినపాక నియోజకవర్గం లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మంజూరు చేయించిన నిధులు శాఖల వారీగా వివరించారు. ప్రజా పాలనలో భాగంగా ఏడాది కాలంలో రెండు నెలలు ఎన్నికలకు, మూడు నెలలు వర్షాకాలం వలన అభివృద్ధి కుంటుపడింది. మిగతా ఏడు ఎనిమిది నెలల్లో చేసిన అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ. 630 కోట్లు మంజూరు చేయగా 52.32 లక్షల పనులు పూర్తయ్యాయి వాటికి సంబంధించి సీసీ రోడ్లు కాలువలు కల్వర్టులు అంగన్వాడి పాఠశాలలు పంచాయతీ భవనాలు వీటి రోడ్లు నిర్మించడం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి ఈ డబ్ల్యు ఐ డి సి) కింద సుమారు రూపాయలు 57.37 కోట్లు మంజూరు చేసి తరగతి గదులు, అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, శౌచలయాలు, నిర్మించారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం నుంచి సుమారు రూపాయలు 39.52 కోట్లు నిధులతో సిసి రోడ్లు, హాస్టల్స్, కాంప్లెక్స్, తరగతి గదులు నిర్మించారు. సుమారు రూ. 10 కోట్లు ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్లు కాలువలు మంచినీటి పైప్ లైన్, మంచినీటి ట్యాంకులు నిర్మించడం జరిగింది.నీటిపారుదల శాఖ ద్వారా రూ.89.30 కోట్ల తో చెక్ డ్యామ్ లు చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్, లిఫ్ట మరమ్మతులు, ఏర్పాటు చేసి సుమారు 1500 ఎకరాలకు నీరు అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 1.85 కోట్ల తో430 మందికి ఆపరేషన్ కోసం ఖర్చు చేయడం జరిగింది. ఆరోగ్యం బాగా లేని వారికి ఎన్ ఓ సి కింద రూ.1 కోటి ఇప్పించారు.మణుగూరు మున్సిపాలిటీకి రూ 40 కోట్లు మంజూరు చేసి కాలువల పూడికతీత కాలువ మరమ్మతులు చెత్త తొలగింపు కల్వర్టు నిర్మాణం చేపట్టారు సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు 2 కోట్లు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు రహదారుల , అంతర్గత రోడ్ల మరమ్మతులు రహదారులు భవనాల శాఖ కింద రూ. 9 కోట్ల 30 లక్షలతో రహదారుల మరమ్మతులు, ఐటిఐ మణుగూరు కృష్ణసాగర్ పాఠశాలల అప్గ్రేట్ కోసం రూ.9.34 లక్షలు ఖర్చు చేసింది.అంగన్వాడి భవనాల నిర్మాణానికి రూ.9 లక్షలు మంజూరు చేయడం జరిగింది. వర్షాకాలంలో వరద ముప్పు సహాయం కింద సుమారు 2600 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.16,500 చొప్పున 4.29 లక్షల నష్టపరిహారం చెల్లించామని అన్నారు. అలాగే వర్ష కాలంలో చనిపోయిన వారికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ముగ్గురికి తక్షణ సహాయం కింద వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేయడం జరిగింది. నూతనంగా అంగన్వాడి కేంద్రాలకు కరెంట్ మీటర్ ఏర్పాటు చేసి విద్యుత్తు లైట్లు ఫ్యాన్లు మంజూరు చేయటం జరిగింది.గౌడ కార్మికుల కోసం రూ.85 లక్ష ఖర్చు చేశారు కారుణ్య నియామకాలు, కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లించడం జరిగింది. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలని నియోజకవర్గంలో మహిళల చేత క్యాంటీన్ ప్రారంభించడం జరిగింది. అలాగే 257 మందికి 24.75 లక్షలు తో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళల కోసం 1091 మందికి రూ. 94.64 లక్షలతో ప్రాథమిక కేంద్రాలు ఇన్ఫ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేయడం జరిగింది. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం కింద 837 మందికి రూ. 8.37 లక్షల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. పినపాక అల్లపల్లి జానంపేట లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది. పినపాక నియోజకవర్గం లో ఎక్కువ మంది కార్మికులు ఉండటం వల్ల వారికోసం ఈఎస్ఐ హాస్పిటల్ మన జిల్లాలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా అన్నారు. ఈ ప్రాంతంలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయటం వల్ల ఎంతోమంది పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. అశ్వాపురం మణుగూరు ప్రధాన రహదారి పక్కన బస్సెల్టర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన..

- గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి..
- కలెక్టర్ జితేష్ వి పాటిల్..

బూర్గంపహాడ్ డిసెంబర్ 07 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి పరిశీలించారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కృష్ణసాగర్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. 10వ తరగతి వరకు చదివి పై చదువులు చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కోసం వసతిసౌకర్యాలతో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాలను నిర్మించేందుకు ఈ స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంటర్ చదవకుండా పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి ఇక్కడ అవకాశం లేకపోవడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషిచేయడంతో ఇక్కడ పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందని, ప్రస్తుతం మణుగూరులో నడుస్తున్నందున ప్రభుత్వ భూమి పదెకరాలు అవసరం కావడంతో గురుకుల కళాశాల సమీపంలో సిబ్బంది నివాసగృహాలు పురాతనంగా మారడంతో వాటిని కూలగొట్టి ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణా నికి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. వేగంగా కళాశాల నిర్మా ణాన్ని పూర్తిచేసి మణుగూరు నుంచి ఇక్కడకు కళాశాలను షిఫ్టింగ్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గురుకుల కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళా శాలలో మెనూ ఖచ్చితంగా అమలు చేస్తున్నారా అని అడిగి తెలుసుకుని విద్యార్థుల క్రీడలను పరిశీలించి క్రీడా పరికరాలను త్వరలో అందిస్తానని వారికి తెలిపారు క్రీడల్లో రాణించి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగమునినాయక్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ఎమ్మెల్యే జారే

డ్వాక్రా మహిళలకు ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె..

దమ్మపేట డిసెంబర్ 7 (జనంసాక్షి): దమ్మపేట మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నందు అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రజా విజయోత్సవాలలో భాగంగా డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసినటువంటి 37 లక్షలతో మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో స్వయం సహాయక సంఘాలకు మంజూరైనటువంటి కిరాణా ఫ్యాన్సీ షాపులు, చికెన్ సెంటర్లు, పెరటికోళ్ల పెంపకం, మసాలాలు పచ్చళ్ళ తయారీ,కాంక్రీట్ మిల్లర్, మొబైల్ షాప్, టిఫిన్ సెంటర్ తదితర యూనిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించినటువంటి రుణాలను సక్రమంగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, ఎంపీడీవో రాజేందర్ రెడ్డి, ఏపిఎం నాగేశ్వరరావు, సీసీలు జీ.వెంకటేశ్వరరావు, జి.సత్యనారాయణ, జే.శ్రీనివాసరావు,ఎస్ శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్,జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగ ఏసుమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వ సహకారం అందిస్తాం: కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

NATIONAL TB ELIMINATION PROGRAMME
NIKSHAY SHIVIR
100 Days Intensive Campaign

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లాలో క్షయ వ్యాధినివ్పూర్తిగా నిర్మూలించాలని అందుకుగాను వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో వంద రోజుల టీబి క్యాంపెయిన్ సమ్మిట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షయ నివారణకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, పిహెచ్ సి లలో మందులు అందుబాటులో ఉన్నాయని,క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా ఆరు నెలల కోర్సు ప్రకారం మందుల వాడి బలమైన న్యూట్రిషన్ ఫుడ్ తీసుకున్నచో క్షయాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు.కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ క్షయ నివారణకు ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని,అవసరమైతే జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పిస్తామని, రోగులకు కావాల్సిన బలమైన న్యూట్రిషన్ ఫుడ్ ను కూడా అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం నిక్షయ మిత్రులు జిల్లాలోని క్షయ రోగులను ఒక్కొక్కరు ఒక్కొక్క క్షయ వ్యాధిగ్రస్తుని ఆరు నెలల పాటు దత్తత తీసుకొని, వారికి కావాల్సిన న్యూట్రిషన్ ఫుడ్ను వారి సొంత ఖర్చులతో అందించడం జరిగింది. ఈ న్యూట్రిషన్ కిట్టులో మూడు కిలోల బియ్యం, లీటర్ ఆయిల్, కేజీన్నర అనుపాలిషుడు కందిపప్పు, కేజీ పల్లీలు, 30 గుడ్లు, మందులు ఉంటాయి.న్యూట్రిషన్ కిట్టులను ఎమ్మెల్యే చేతుల మీదుగా వ్యాధిగ్రస్తులకు అందించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గంలో క్షయ వ్యాధిని జయించిన రాజు, ప్రదీప్ తాము ఎలా క్షయ రోగాన్ని జయించారో అనుభవ పూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం,డీసిహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, నిక్షయ మిత్రలు, క్షయ వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే..

దమ్మపేట డిసెంబర్ 7 (జనంసాక్షి): దమ్మపేట మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ నందు సీఎం కప్పు క్రీడా పోటీలలోని భాగంగా పంచాయతీ స్థాయి క్రీడా పోటీలను అశ్వరావుపేట నియోజకవర్గం శాసన సభ్యులు నారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్పు క్రీడా పోటీలను ప్రారంభించి, క్రీడల్లో పాల్గొన్నారు. అనంతరం పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను రాణిస్తూ ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసి దృఢంగా ఉంచడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్,జిల్లా దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి,తెలంగాణ ఉద్యమ నాయకులు సేవా రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో వివిధ అభివృద్ధి పనులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.జిల్లాలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డితో అన్ని రంగాలలో వెనుకబడి గిరిజనులు అత్యధికంగా ఉండే దేవరకొండ నియోజకవర్గానికి నిధులు కేటాయించి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

ఏడాది పాలన విజయోత్సవాలకు ఏర్పాట్లు

సంగీత నాటక చైర్మన్ అలేఖ్య పుంజల బృందం చే అట్టహాసంగా కార్యక్రమాలు

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, డిసెంబరు 7 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సంగీత నాటక చైర్మన్ అలేఖ్య పుంజల బృందం చే కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పైన సంగీత, నాటక అకాడమీ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, బృందం అన్ని జిల్లాలో పర్యటించడం జరిగిందని ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో నేటి సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా లోని ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు,పెద్దలు, మీడియా ప్రతినిధులు, అందరు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

3000 బెడ్ షీట్ లను అందజేసిన గోపాల్ అగర్వాల్

పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 7 (జనంసాక్షి) : ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు గోపాల్ అగర్వాల్ ఉదార స్వభావంతో మూడువేల బెడ్ షీట్లను అందజేశారు. బెడ్ షీట్ లను శనివారం రోజు కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులకు పంపిణీ చేశారు.గోపాల్ అగర్వాల్ ఉదార స్వభావము తో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ ప్రభుత్వ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 3000 బెడ్ షీట్స్ ఉచితంగా అందించడము జరిగింది.జిల్లా కలెక్టర్ అన్ని సంక్షేమ శాఖల అధికారులకు బెడ్ షీట్స్ పంపిణీ చేయడము జరిగింది. ట్రైబల్ హాస్టల్ లకు 528 , బిసి వెల్ఫేర్ హాస్టల్ లకు 1007, ఎస్సీవెల్ఫేర్ హాస్టల్ లకు 100 మరియు కేజీబీవీ మోడల్ స్కూల్ లకు 1365 బెడ్ షీట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.,

మహనీయుల ఆశయాలు భావితరాలకు ఆదర్శం..

- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ
- ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 07 (జనంసాక్షి): మహ నీయుల ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రా యమని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తాపూర్ లో విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వ ర్యంలో నెలకొల్పిన మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్. బీఆర్ అంబేద్కర్, మాజీ జడ్పీటీసీ కొంగరి భాస్కర్ విగ్రహాలను ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగతో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్, పూలే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు, చైర్మన్ కొండమడుగు ఎల్లస్వామి, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్, మల్లేశ్ యాదవ్, భారత లవకుమార్, వైస్ చైర్మన్ దేవిగారి ధనుంజయ, నాయకులు మద్ది అంజిరెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, దారెడ్డి మల్లారెడ్డి, బాలచంద్రం, అరుణోదయ, పవర్ యువజన సంఘల సభ్యులు, మహిళలు, యువకులు. పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎంఎల్ఏ మట్టా రాగమయి

పెనుబల్లి, డిసెంబర్ 7 (జనంసాక్షి): పెనుబల్లి మండలంలో శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె రామచంద్ర బజర్, వి ఎం బంజర్, పెనుబల్లి, ఎడ్లబంజర్, కుప్పెనకుంట్ల, చింతగూడెం, గణేష్ పాడు, లంకాసాగర్, ముత్తగూడెం గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, పెనుబల్లి గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ రాగమయి ఏడాది కాలంలో తెలంగాణ రాష్ట్ర%శీ% లో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన పథకాలు గురించి గ్రామ ప్రజలకు వివరించారు, ఏడాది పాలనలో జరిగిన గ్రామ అభివృద్ధి ని ప్రజలకు వివరించారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని త్వరలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు జరుగుతాయని అన్నారు, ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మహాలక్ష్మి, తాసిల్దార్ ప్రతాప్, కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ , వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్,పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు, వంకాయలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, సోమరాజు సీతారామారావు, కీ సర శ్రీనివాసరెడ్డి, బొర్రా కోటేశ్వరావు, చిన్న స్వామి,గూడూరుమాధవ రెడ్డి,బుక్కా కృష్ణవేణి,వంగా ఝాన్సీ, వంగా దామోదర్ , యడ్ల వెంకటేశ్వరరావు,దొంతు మాధవ, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా నిరంజన్, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

లోన్ వడ్డీ రేట్లు పెంపు..

కొత్త ఏడాదిలో మీరు హెూమ్ లోన్, పర్సనల్ లోన్ వంటివి తీసుకోవాలని భావిస్తున్నారా? మీకో అలర్ట్. ఐసీఐసీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహా మరో రెండు బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచాయి. ఆయా బ్యాంకుల్లో కొత్త వడ్డీ రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. రుణాలు తీసుకునే వారికి పలు బ్యాంకులు ఝలక్ ఇచ్చాయి. ఎంపిక చేసిన టెన్యూర్లపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్లు పెంచాయి. దీంతో రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. అందులో ఐసీఐసీఐ బ్యాంక్ 10 బేసిస్ పేయింట్ల మేర ఎంసీఎల్ఆర్ రేటు పెంచింది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ 5 బేసిస్ పాయింట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచింది. ఈ క్రమంలో జనవరి 1, 2024 తర్వాత ఐసీఐసీఐ బ్యాంక్, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యెస్ బ్యాంకుల్లో లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం.

ఐసీఐసీఐ బ్యాంక్ లెండింగ్ రేట్లు..

ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్ సైట్ ప్రకారం.. ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. కొత్త రేట్ల ప్రకారం ఓవర్ నైట్ రేటు 8.6 శాతం, నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.6 శాతానికి పెంచింది. అలాగే మూడే నెలలో ఎంసీఎల్ఆర్ రేటు 8.55 శాతం నుంచి 8.65 శాతానికి పెంచింది. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 9 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 9.10 శాతానికి పెంచింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్.. బంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచింది. కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి తీసుకొచ్చింది.

దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతానికి పెంచింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.30 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.60 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 8.70 శాతానికి పెంచింది.

యెస్ బ్యాంక్.. యెస్ బ్యాంకులో ఎంసీఎల్ఆర్ కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 9.2 శాతంగా ఉంది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 9.45 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10.25 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 10.50 శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ ప్రకారం.. జనవరి 1, 2024 నుంచి ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బ్యాంక్ తెలిపింది. దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8 శాతానికి చేరింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతం, మూడు ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.60 శాతంగా ఉండగా.. ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.80 శాతంగా ఉంది.

డీమ్యాట్ అకౌంట్ ఉందా?

ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు తప్పనిసరిగా డీమ్యాట్ అకౌంట్ ఉండాలి. అయితే, డీమ్యాట్ ఖాతా కలిగిన వారు ఈ విషయం కచ్చితంగా తెలుసుకోవాలి. అలా జరిగినట్లయితే మీ అకౌంట్ ఇనాక్టివ్ గా మారిపోతుంది. దీంతో షేర్లు కొనడం, అమ్మడం చేయలేరు.

అప్పుడు ఏం చేయాలంటే?

డీమ్యాట్ అకౌంట్ లేదా ట్రేడింగ్ అకౌంట్ అనేవి స్టాక్ మార్కెట్లు, మల్టీ కమేడిటీ ఎక్స్ఛేంజీల్లో షేర్లు, సెక్యూరిటీలు కొనడం, అమ్మడం చేసేందుకు అవకాశం కల్పిస్తాయి. డీమ్యాట్ అకౌంట్ ద్వారానే ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టవచ్చు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ట్రేడింగ్ చేసేందుకు వీలవుతుంది. అయితే, మీ డీమ్యాట్ అకౌంట్ డార్మాంట్ గా మారిపోయే ప్రమాదం ఉంది. వరుసగా 12 నెలల పాటు మీ డీమ్యాట్ ఖాతా ద్వారా ఎలాంటి ట్రేడింగ్ జరగకపోతే మీ అకౌంట్ ఇనాక్టివ్ గా మారిపోతుంది. ఆ వివరాలు తెలుసుకుందాం. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) 2023, జూన్ 30న జారీ చేసిన సర్క్యూలర్ ప్రకారం.. ట్రేడింగ్ అకౌండ్ వరుసగా 12 నెలల పాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకుండా ఇనాక్టివ్ గా ఉంటే దానిని స్టాక్ బ్రోకర్లు డార్మాంట్ అకౌంట్ గా పరిగణిస్తారు. ఆ తర్వాత షేర్లు కొనడం, అమ్మడం వంటివి చేయలేరు. తిరిగి తమ ఖాతాను రీయాక్టివేట్ చేసుకునే వారుకు అకౌంట్ ఫ్రీజ్ లోనే ఉంటుంది. ఎన్ఎస్ఈ జారీ చేసిన ఈ సర్క్యూలర్ ఇతర స్టాక్ ఎక్స్ఛేంజీలకు సైతం వర్తిస్తుంది. ట్రేడింగ్ అంటే స్టాక్ ఎక్స్ఛేంజీల నుంచి సెక్యూరిటీలను కొనుగోలు చేయడం, అమ్మడం ఉంటుంది. అందులో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్, షేర్లు, బాండ్లు, కమోడిటీల వంటివి ఉంటాయి.

మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలి?

వరుసగా 12 నెలల పాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకపోవడం వల్ల మీ డీమ్యాట్ అకౌంట్ డార్మాంట్ అకౌంట్ గా మారిపోయినప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తిరిగి మీ ఖాతాను రియాక్టివేట్ చేసుకోవచ్చు. అయితే, ఇది ఎన్ని రోజుల పాటు ఇనాక్టివ్ స్టేజ్ లో ఉందో దానిపై ఆధారపడి ఉంటుందని స్టాక్ బ్రోకర్స్ చెబుతున్నారు. సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఇందులో రెండు రకాలుగా ఉన్నాయి. మొదటిది.. మీ డీమ్యాట్ ఖాతా 12 నెలల నుంచి 24 నెలల వలకు డార్మాంట్ అకౌంట్ గా మారడం. రెండోది 24 నెలలకుపైగా మీ ఖాతా నిద్రాణం లో ఉండిపోవడం. మొదటి కేసులో.. 12 నెలల నుంచి 24 నెలల మధ్య ఉన్నట్లయితే దానిని ఈజీగానే ఇ-మెయిల్ లేదా ఫోన్ కాల్ ద్వారా యాక్టివేట్ చేసుకోవచ్చు. ఇందులో వన్ టైమ్ పాస్ట్ వర్డ్ ప్రాసెస్ సైతం అందుబాటులో ఉంటుంది. ఇది పూర్తిగా స్టాక్ బ్రోకర్, ఇన్వెస్టర్ మధ్య జరుగుతుంది. 24 నెలల తర్వాత రియాక్టివేట్ కోసం రిక్వెస్ట్ చేస్తే మాత్రం రీ-కేవైస్ చేయాల్సి ఉంటుంది. అలాగే వ్యక్తిగతంగా వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా పూర్తి చేయవచ్చు.

క్రెడిట్ స్కోర్ చెక్ చేస్కుంటున్నారా?



లోన్ తీసుకునే వారికి, క్రెడిట్ కార్డులు పొందాలనుకున్నా.. తక్కువ వడ్డీకి రుణం కావాలన్నా.. క్రెడిట్ స్కోరు కీలక పాత్ర పోషిస్తుందన్న సంగతి తెలిసిందే. ఇది 750 కంటే ఎక్కువ ఉంటే.. మెరుగైన క్రెడిట్ హిస్టరీ ఉన్నట్లు భావిస్తారు. అయితే దీనిని ఎలా చెక్ చేసుకోవాలో చాలా మందికి తెలియదు.

ఇప్పుడు ఫోన్పే యూపీఐ యాప్లోనే క్రెడిట్ స్కోరు చెక్ చేసుకునే వీలుంది.

ప్రముఖ ఫిన్టెక్ సంస్థ ఫోన్పే యూజర్ల అవసరాలకు అనుగుణంగా కొత్త కొత్త ఫీచర్లు తీసుకొస్తోంది. తాజాగా క్రెడిట్ అనే ఒక కొత్త ఫీచర్ లాంఛ్ చేసింది. దీంట్లో సిబిల్ స్కోరుతో పాటు క్రెడిట్ స్కోరు బిల్లు.. రుణ చెల్లింపుల సమాచారాన్ని సమర్థంగా నిర్వహించుకోవచ్చు. ఇంకా క్రెడిట్ కార్డుల నిర్వహణ, బిల్ పేమెంట్స్, రుణ వాయిదాల చెల్లింపుల వివరాల్ని కూడా ఈ ఫీచర్తో సమర్థంగా మేనేజ్ చేసుకోవచ్చని తెలిపింది ఫోన్పే. ఇప్పుడు ఈ యాప్లో ఉచితంగానే సిబిల్ స్కోరు చెక్ ఎలా చేసుకోవాలనే దాని గురించి తెలుసుకుందాం. ఫోన్పే యాప్ ఓపెన్ చేయగానే.. హెూం పేజీలోనే క్రెడిట్ అనే ట్యాబ్ కనిపిస్తుంది. ఒకవేళ అది కనిపించకుంటే యాప్ అప్డేట్ చేసుకోవాలి. క్రెడిట్పై క్లిక్ చేస్తే.. క్రెడిట్ స్కోరు ఫర్ ఫ్రీ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాని కింద చెక్ నౌ అనే బటన్పై క్లిక్ చేయాలి. క్రెడిట్ స్కోరు మీకు అక్కడ కనిపిస్తుంది. ఈ స్కోరును ఎక్స్పీరియెన్ క్రెడిట్ బ్యూరో అందిస్తుంది. ఈ స్కోరుతో పాటు సకాలంలో పేమెంట్స్, క్రెడిట్ వినియోగ పరిమితి, క్రెడిట్ ఏజ్, క్రెడిట్ మిక్స్, లోన్ ఎంక్వైరీలు వంటి ఇతర సమాచారం కూడా చూసుకోవచ్చు.

ఈ ఫీచర్లో మేనేజ్ క్రెడిట్స్, లోన్ ప్రొఫైల్, పేమెంట్ డ్యూస్ వంటి 3 ఆప్షన్లు కనిపిస్తాయి. వీటితో క్రెడిట్ కార్డుల మేనేజ్మెంట్, రుణ చెల్లింపులు వంటి సమాచారం సమర్థంగా నిర్వహించుకోవచ్చని తెలిపింది ఫోన్పే. సంబంధిత సమాచారాన్ని ఎంటర్ చేసి ఎప్పటికప్పుడు బిల్, ఈఎంఐ పేమెంట్ స్థితి సమీక్షించుకోవచ్చు కూడా. అయితే ఫోన్పేలో లాగిన అయ్యాక.. ఫోన్ నంబర్.. పాన్ కార్డుతో లింక్ అయిన నంబర్ ఒకటే అయి ఉండాలి. ఇక సిబిల్ స్కోరు లోన్ రావడంలో.. క్రెడిట్ కార్డుల్ని పొందడంలో కీలకంగా వ్యవహరిస్తుంటుందన్న సంగతి తెలిసిందే. 750 ఆపైన క్రెడిట్ స్కోరు ఉంటే.. మెరుగైనదిగా భావిస్తుంటారు. అంతకంటే తక్కువ ఉంటే యావరేజ్, బిలో యావరేజ్ కేటగిరీల కింద ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే ఈజీగా లోన్లు రావడమే కాకుండా.. ఎక్కువ లిమిట్తో క్రెడిట్ కార్డులు పొందొచ్చు. ఇంకా.. లోన్ వడ్డీ రేట్లలో రాయితీ కూడా ఉండొచ్చు. దీంతో తక్కువ వడ్డీకే రుణాలు పొందే వీలుంటుంది.

ఆ స్కీమ్తో అధిక లాభం!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ న్యూఇయర్ గిఫ్ట్ అందించింది. తమ కస్టమర్లకు డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచింది. ఈ స్పెషల్ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది. అయితే మరో స్కీమ్ లో వడ్డీ రేటు కోత పెట్టింది. తాజా వడ్డీ రేట్ల సవరణ వివరాలు ఇప్పుడే తెలుసుకోండి. ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) తమ కస్టమర్లకు నూతన సంవత్సర గిఫ్ట్ అందించింది. రూ.2 కోట్ల లోపు ఉండే ఫిక్స్డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. తాజాగా పలు టెన్యూర్లపై వడ్డీ రేట్లను ఏకంగా 45 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఇదే సమయంలో మరికొన్నింటిపై తగ్గించింది. ఈ సవరించిన కొత్త వడ్డీ రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చినట్లు వెల్లడించింది. వడ్డీ రేట్లు పెరిగిన టెన్యూర్లు ఇవే.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తాజాగా వివిధ టెన్యూర్లపై వడ్డీ రేట్లు పెంచింది. అందులో 180 రోజుల నుంచి 270 రోజుల మెచ్యూరిటీ టెన్యూర్ పై జనరల్ కస్టమర్లకు వడ్డీ రేటు 5.5 శాతంగా ఉండగా దానిని 6 శాతానికి పెంచింది. అలాగే 271 రోజుల నుంచి ఏడాది లోపు ఉండే డిపాజిట్లపై వడ్డీ రేటును గరిష్ఠంగా 45 బేసిస్ పాయింట్లు పెంచింది.

punjab national bank
शाखा : अम्बावाडी
NO ARMS PERMITTED INSIDE

దీంతో ప్రస్తుతం 5.80 శాతంగా ఉన్న వడ్డీ రేటు 6.25కి చేరింది. అలాగే 400 రోజుల టెన్యూర్ గల డిపాజిట్లపై వడ్డీ రేటును 45 బేసిస్ పాయింట్లు పెంచి 6.80 శాతం నుంచి 7.25 శాతానికి చేర్చింది. అయితే, ఇదే సమయంలో 444 రోజుల స్పెషల్ స్కీమ్ వడ్డీ రేట్లను తగ్గించింది. 45 బేసిస్ పాయింట్లు కోత పెట్టి ప్రస్తుతం 7.25 శాతం ఉన్న వడ్డీ రేటును 6.80 శాతానికి తగ్గించింది.

తామూ కోరుకుంటున్నది అదే

మమత వ్యాఖ్యలపై సంజయ్ రౌత్ స్పందన

న్యూఢిల్లీ: అవకాశం ఇస్తే ఇండియా కూటమి సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే. దీదీ ప్రకటనపై శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ తాజాగా స్పందించారు. తాము కోరుకుంటున్నది కూడా అదే అని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై మాట్లాడేందుకు త్వరలో కోల్కతా వెళ్లనున్నట్లు చెప్పారు. 'మమతా జీ అభిప్రాయం మాకు తెలుసు. ఆమె భారత కూటమిలో ప్రధాన

భాగస్వామి కావాలనే మేమూ కోరుకుంటున్నాం. దీదీ అయినా, అరవింద్ కేజ్రీవాల్ అయినా, శివసేన అయినా.. మేమంతా కలిసే ఉన్నాం. ఈ విషయంపై మమతా బెనర్జీతో మాట్లాడేందుకు మేము త్వరలో కోల్కతా వెళ్తాం' అని సంజయ్ రౌత్ విలేకరుల సమావేశంలో అన్నారు. కాగా, ప్రతిపక్ష ఇండియా కూటమి పనితీరు పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బెంగాల్ వార్తా చానెల్ న్యూస్ 18 బంగ్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష కూటమికి సారథిగా వ్యవహరిస్తూ రెండు బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలనని చెప్పారు. ఇండియా కూటమిని తాను ఏర్పాటు చేశానని, అవకాశం ఇస్తే కూటమి సజావుగా నడిచేలా చూసుకుంటానని మమత చెప్పారు. బెంగాల్ నుంచే కూటమిని నడిపించగలనని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించిన సీఎం ఫడ్నవీస్



ముంబై: మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్నాథ్ షిండే , అజిత్ పవార్ లు కూడా ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర శాసనసభ శనివారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎంలతోపాటు ఎమ్మెల్యేలంతా శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు విధాన్ భవన్ కాంప్లెక్స్ ఆవరణలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి సీఎం, డిప్యూటీ సీఎంలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు.

అజిత్ పవార్కు భారీ ఊరట



న్యూఢిల్లీ: డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే అజిత్ పవార్కు భారీ ఊరట లభించింది. గతంలో సీజ్ చేసిన కోట్లు విలువైన బినామీ ఆస్తులను ఆదాయపన్ను శాఖ తాజాగా క్లియర్ చేసింది. అజిత్ పవార్, అతని కుటుంబ సభ్యులు బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను ఆదాయ పన్నుశాఖ (ఇన్కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్)కు చెందిన బినామీ ఆస్తుల లావాదేవీల నిరోధక అప్పీలెట్ ట్రిబునల్ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఊరట కల్పించింది. కాగా, బినామీ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై 2021 అక్టోబర్ 7న అజిత్ పవార్కు చెందిన సుమారు 1000 కోట్ల ఆస్తులను ఆదాయపన్ను శాఖ సీజ్ చేసిన విషయం తెలిసిందే. ముంబైలోని నారీమన్ పాయింట్ వద్ద ఉన్న నిర్మల్ టవర్తో పాటు మొత్తం ఐదు ప్రాపర్టీలను ఐటీ శాఖకు అటాచ్ చేసింది. వాటిలో నిర్మల్ టవర్తోపాటు సతారాలోని షుగర్ ఫ్యాక్టరీ, ఢిల్లీలోని ఫ్లాట్, గోవాలోని రిసార్ట్ సహా పలు ఆస్తులు ఉన్నాయి. బినామీ ప్రాపర్టీల లబ్ధిదారుల్లో అజిత్ పవార్, ఆయన కుటుంబం ఉన్నట్లు ఆదాయపన్ను శాఖ అధికారులు అప్పుడు ఓ ప్రకటనలో తెలిపారు. అజిత్ ఫ్యామిలీపై యాంటీ బినామీ చట్టం కింద కేసు బుక్ చేశారు. అజిత్ తన ఆస్తులను న్యాయమైన పదప్తిలో ఆర్జించలేదని ఐటీశాఖ తెలిపింది. అయితే తనకు లింకు ఉన్న అన్ని సంస్థలు క్రమ పద్ధతిలో పన్నులు చెల్లించినట్లు అజిత్ పవార్ చెప్పారు. ప్రతి ఏడాది పన్నులు చెల్లిస్తామని, ఆర్థిక మంత్రి అయినప్పటి నుంచి ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నానని, తనతో లింకున్న అన్ని కంపెనీలు పన్నులు చెల్లించినట్లు అజిత్ వెల్లడించారు.

కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు

కొచ్చి: కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు అయ్యాయి. కువైట్కు చెందిన గల్ఫ్ బ్యాంక్ నుంచి కోట్ల రుణం తీసుకుని ఉడాయించారు. సుమారు 1400 మంది మలయాళీలు.. దాదాపు 700 కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. సాలరీ సర్టిఫికేట్లను గ్యారెంటీగా పెట్టి .. గల్ఫ్ బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేరళలో దర్యాప్తు మొదలైంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ బ్యాంక్కు చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ కేరళను విజిట్ చేశారు. లా అండ్ ఆర్డర్ ఏడీజీపీకి ఆయన ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇప్పటికే 10 కేసులు నమోదు చేశారు. ఎర్నాకుళం, కొట్టాయం జిల్లాల్లో ఆ కేసులు నమోదు అయ్యాయి. ఒక్కొక్క నర్సు సుమారు 50 లక్షల నుంచి 2 కోట్ల వరకు రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ బ్యాంక్ కువైట్ షేర్హెూల్డింగ్ కంపెనీ లో మోసం జరిగినట్లు గుర్తించారు. నిందితుల్లో ఎక్కువ శాతం మంది నర్సులే ఉన్నట్లు తేలింది. డిఫాల్టర్ల వివరాలను పోలీసులకు బ్యాంకు వెల్లడించింది. ఆ వివరాల ఆధారంగా కేసులను రిజిస్టర్ చేస్తున్నారు. మూడు నెలల క్రితం బ్యాంకులో ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించారు. తొలుత చిన్న రుణాలను తీసుకుని.. వాటిని సకాలంలో చెల్లించేవారు. దీంతో బ్యాంకు నమ్మకాన్ని గెలుచుకునేవారు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో ఈ ఫ్రాడ్ జరిగింది. ఆ తర్వాత భారీ మొత్తంలో లోన్ తీసుకుని .. విదేశాలకు లేదా స్వంత దేశాలకు వెళ్లిపోతున్నట్లు బ్యాంక్ ఆరోపించింది. రుణం తీసుకున్న వారి లోకల్ అడ్రెస్సులు బ్యాంక్ వద్ద ఉన్నాయి. ఆ వివరాలను పోలీసులకు అందజేశారు. చాలా ప్లాన్ ప్రకారం ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించిన బ్యాంకు అధికారులు.. ఈ కేసులో దర్యాప్తు కోసం కేరళ పోలీసుల్ని ఆశ్రయించారు.

స్వల్పకాలంలోనే మూడుసార్లు భూకంపం

న్యూఢిల్లీ: హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

కింగ్ఫిషర్ టవర్స్లో ఫ్లాట్ను కొనుగోలు

ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి

న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్మెంట్ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరులోని ప్రఖ్యాత కింగ్ఫిషర్ టవర్స్లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్రూమ్ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్ఫిషర్ టవర్స్లో మూడు బ్లాక్లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్మెంట్లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయాలి..

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి సమావేశపు హాలులో ఇందిరమ్మ మొబైల్ యాప్ వినియోగం, సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా లబ్ధిదారుల వివరాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీవోలు, కార్యదర్శులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం

సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఆర్డిఓ మంగిలాల్ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ ను పర్యాటక కేంద్రం గా మారుస్తాం

పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు..

నిజాంసాగర్ డిసెంబర్ 7(జనంసాక్షి)

నిజంసాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ఆయన శనివారం నాడు నిజంసాగర్ ప్రాజెక్టు పరిసరాలు సందర్శించారు. ఈ సందర్భంగా గోల్ బంగ్లాల, గులుగొస్తా, పార్కు, స్విమ్మింగ్ పూల్ తదితర ప్రదేశాలను జూకల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తో కలిసి సందర్శించారు. పర్యాటక కేంద్రానికి సంబంధించిన అంశాలను సంబంధిత శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నిజాంసాగర్ ప్రాజెక్టు

కట్టడాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. గోల్ బంగ్లా సమీపంలో 12 ఎకరాల రెవిన్యూ స్థలాన్ని పర్యాటక కేంద్ర అభివృద్ధికి కేటాయించినట్లు అధికారులు వివరించారు. పర్యాటక కేంద్రానికి సంబంధించిన ప్రణాళికను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం హసన్ పల్లి గ్రామ శివారులోని ఏడు స్లూయిస్ పవర్ స్టేషన్ ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ త్వరలోనే పవర్ స్టేషన్ ద్వారా 10 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు మరమ్మత్తులు చేస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లాల వరప్రదాయని అయినా నిజం సాగర్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ,అడిషనల్ కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటిపారుదల శాఖ సి ఈ శ్రీనివాస్, ఎస్ ఈ వాసంతి, ఈ ఈ సులేమాన్,
జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, ఏవో అమర ప్రసాద్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, రవీందర్ రెడ్డిలు, పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వకీల్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ప్రజా పండరి, మల్లయ్య గారి ఆకాష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దగ్ధమైన కాటన్ మిల్లును పరిశీలించిన ఎంపి.అరుణ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లా ధన్వాడలో ఎంపీ డీకె. అరుణ పర్యటన సందర్భంగా శనివారం లింగంపల్లి వద్ద ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన భాగ్యలక్ష్మీ కాటన్ మిల్లును బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ డీకె. అరుణ పరిశీలించారు.-అగ్ని ప్రమాదానికి దారితీసిన కారణాలపై కాటన్ నష్టం వివరాలు యాజమాని శ్రీనివాస్ లాహెూటిని అడిగి తెలుసుకున్నారు.పరిహారం అందేలా చూస్తామని భరోసానని యజమానికి ఎంపి భరోసా ఇచ్చారు.ఎంపి వెంబడి బిజెపి రాష్ట్ర నాయకుడు కే. రతంగ్ పాండురెడ్డి,జిల్లా బిజెపి అద్యక్షుడు పి.శ్రీనివాసులు,నర్సన్ గౌడ్,రామచంద్రయ్య, తిరుపతి రెడ్డి,మల్లయ్య తదితరులు ఉన్నారు.

సీఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

రెగ్యులర్ సాధనకై దీక్షలు చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగాలకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 (జనం సాక్షి)

సమగ్ర శిక్ష విద్యా శాఖ లో పని చేస్తున్న 19600 కాంట్రాక్టు ఉద్యోగాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రలో నిరసన దీక్షల సందర్భంగా 2వరోజు కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్ష శిబిరానికి ఉపాధ్యాయ సంఘం టిపిడిఎఫ్, అధ్యక్షులు సిహెచ్. అనిల్ కుమార్, ఎస్సీ, ఎస్టి సంఘం అధ్యక్షులు వెంకట్ దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు..విద్యా పట్టుకొమ్మలుగా ప్రభుత్వ ఉద్యోగుల సమాన పనికి చేస్తున్న జీతం వ్యత్యాసం ఎందుకు అని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల వెట్టి చాకిరి వైఖరి సరి కాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే పరిశీలించాలని లేదంటే సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారి వెంట ఉంటాము తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు సోనియా గాంధీ బర్తే

గిఫ్ట్ గా డిసెంబర్ 9 నాడు ప్రభుత్వం నుండి తీపి కబురు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ. తమ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి పేస్కేల్ అమలు చేయాలని కోరారు. ప్రతి ఉద్యోగికి రూ.20 లక్షల జీవిత బీమా, రూ. 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.ముఖ్య మంత్రి పైన, ప్రభుత్వం పైన పూర్తి విశ్వాసం వుంది. లేదంటే డిసెంబర్ 10 తేదీన నుండి నిరవధిక సమ్మెకు వెళ్లి బోధన బోధనేతర పనులు నిలిచివేసి విద్యా వ్యవస్థను స్తంభింప చేస్తామని ప్రభుత్వని డిమాండ్ చేశారు.కార్యక్రమలో రాష్ట్ర అధ్యక్షులు టి పి టి ఎఫ్ అనిల్ కుమార్, ఎస్సీ, ఎస్టి , ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు కొంగల వెంకట్ గారు, ఉపాధ్యాయ సంఘ నాయకులు సంగయ్య, పి ఆర్ టి యు స్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు, తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బాబాయ్య, పాల్గొన్నారు. సమగ్ర శిక్ష సంఘ నాయకులు రాములు,సాయిలు శైలజ,సంధ్య,సంతోష్ రెడ్డి, గంగప్రసాద్, మాధవి,అజీజ్, కాళిదాసు, కృష్ణం రాజ్, రాజు,లింగం నందు ,రాజు దినేష్,విజయ్,సాయిరెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్ధం ఎస్పీ ఆఫీస్ సెంట్రల్ కాంప్లైంట్స్ సెల్: 8712686142 ఏర్పాటు. జిల్లా ఎస్పీ వెల్లడి

జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 (జనం సాక్షి)

కామారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి , బాన్సువాడ డివిజన్ పరిదిలోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఫిర్యాదు ఉన్నచో సంబందిత పోలీస్ అధికారులను సంప్రదించాలని. అట్టి ఫిర్యాదు పై చర్యలు తీసుకోనియెడల సంబందిత సి.ఐ కి అక్కడ ఫిర్యాదు గురించి తెలియజేయాలని. అక్కడ కూడా చర్యలు తీసుకోనియెడల సంబంధిత డి.ఎస్.పి కి అట్టి ఫిర్యాదు గురించి తెలియచేయాలని. అక్కడ కూడా తగు చర్యలు తీసుకోనట్లయితే చివరికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సెంట్రల్ కాంప్లైంట్స్ సెల్ నెంబర్ 8712686142 కు ఫోన్ కాల్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని సంప్రదించగలరు. ఇందుకోసం అన్ని పోలీస్ స్టేషన్స్ ముందు భాగంలో ఒక బోర్డు మీద సంబంధిత పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ పొందు పరుచుతూ బోర్డు రూపంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు దారులకు సంబంధించిన ఏలాంటి ఫిర్యాదును అయిన సంబంధిత పోలీస్ స్టేషన్స్ సంప్రదించగలరు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదతో మాట్లాడి వారి ఫిర్యాదును త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ,ఆదేశాలు జారీచేయడం జరిగింది.

రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న విద్యార్థిని

మంథని, (జనంసాక్షి)

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన పొన్నం సాయి కీర్తి గౌడ్ అరుదైన గౌరవం దక్కింది. ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ వ్యవసాయ కాలేజీలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది మురము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్ అందుకుంది. సాయి కీర్తి ఎమ్మెస్సీ అగ్రికల్చర్ విభాగంలో ప్రథమ శ్రేణి సాధించి బంగారు పతకం అందుకుంది. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ. . తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు గురువుల అత్యుత్తమ బోధన వల్లే తన గౌరవం దక్కిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పొన్నం రేణుక ముక్తేశ్వర్ గౌడ్లు మాట్లాడుతూ.. తమ కూతురు విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తమ కూతురు పీజీ చదువులు ప్రాక్టికల్లో క్షేత్రస్థాయిలో కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించడం జరిగిందని దీనికి సహకరించిన అప్పటి సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాయి కీర్తికి ఈ గౌరవం దక్కడం పట్ల గ్రామస్తులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బాల వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రీమాన్ గౌడ్ రాష్ట్ర స్థాయికి ఎంపిక.

సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 7 (జనం సాక్షి)

సిరిసిల్ల కు చెందిన భూమిళ్ళ శ్రీమాన్ గౌడ్ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. సిరిసిల్లలోనికుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి భూమొల్ల శ్రీమాన్ గౌడ్, గైడ్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ సహకారంతో తయారుచేసిన డ్రైవర్ స్లీప్ అలెర్ట్ సిస్టం రాజ్య స్తరియా బాల వైజ్ఞానిక ప్రదర్శన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ట్రాన్స్పోర్ట్ మరియు కమ్యూనికేషన్ విభాగం లో ఎంపిక అయింది. ప్రమాదాల బారి నుండి ప్రజలను రక్షించే ఈ పరికరాన్ని ఆరో తరగతి విద్యార్థి తయారు చేయడం జ్యూరి మెంబర్లను ప్రత్యేకంగా ఆకర్షించింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ తరఫున అభినందించి సన్మానం చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతిలాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

సెయింట్ జార్జ్ - సీబీఎస్ఈలో వెజిటబుల్ మార్కెట్..

FRUITS
MARKET

కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 07 (జనంసాక్షి)

రేకుర్తి కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ సీబీఎస్ఈ లో శనివారం చిన్నారులకు ఫలాలు, కూరగాయల ప్రాముఖ్యతను తెలపడానికి మార్కెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాలైన ఫలాలు, కూరగాయలు తీసుకొచ్చి వాటిని విక్రయించే విధంగా వేషధారణలతో కూరగాయల మార్కెట్ నిర్వహించారు. తద్వారా విద్యార్థులకు జీవనశైలిలో ముఖ్యమైన భాగమైన మార్కెట్ తాజా, పోషక పదార్థాలతో నిండిన పండ్లు, కూరగాయలు అందుబాటులో ఉంటాయని, రైతులు తమ పండ్లను, కూరగాయలను ప్రత్యక్షంగా విక్రయించడంతో వినియోగదారులకు నాణ్యత గల ఉత్పత్తులు తక్కువ ధరలకు లభిస్తాయని, ప్రోగ్రామ్ తరువాత ఈ కూరగాయలను శ్రీ శివ సాయి వృద్ధుల సేవా కేంద్రంలో విద్యార్థుల ద్వారా అందించడం జరిగిందని ఇంచార్జ్ సంగీత గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి విభిన్నమైన జీవనశైలికి కావలసినటువంటి కార్యకలాపాలు చాలా అవసరమని ఇందులో భాగంగా ఈరోజు విద్యార్థులు ఫలాలు, కూరగాయల మార్కెట్ గురించి తెలుసుకోవడం జరిగిందని వ్యాఖ్యానించారు.

రైతన్నలకు ఫెంగల్ ఫీవర్ ..!

మంథని, (జనంసాక్షి) :

నైరుతి బంగాళాఖాతంలోని పెంగల్ తుఫాను తీరం తాకడంతో దీని ప్రభావం వల్ల తమిళనాడు రాష్ట్రం తో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురుస్తున్నాయి. ఓ వైపు తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఫెంగల్ తుఫాను బీభత్సం సృష్టిస్తుంది. ఇక దీని ప్రభావం తెలంగాణా రాష్ట్రంపై పడింది. శుక్రవారం రాత్రి, శనివారం మంథని నియోజకవర్గ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షం పడింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి తీసుకువచ్చిన వరి ధాన్యం రాశులు పెద్ద ఎత్తున తడిసి ముద్దయ్యాయి. అలాగే ఇంకా కోతలు పూర్తి కాని వరి పొలాలు కొన్నిచోట్ల నేలకొరిగాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే దశలో తుఫాను ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాల పట్ల రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



తుఫాను ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాలు లబోదిబోమంటున్న అన్నదాతలు

ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం

మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ప్రభుత్వ మార్గదర్శకాలను పారదర్శకంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

జిల్లా బ్యూరో, డిసెంబర్ 7 (జనం సాక్షి):

ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లోని శంకరంపేట ఏ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్

యాప్ లో నమోదు చేస్తున్న తీరును శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఇదివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఈ సందర్భంగా ఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంఈఓ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ, స్వయం ఉపాధి కల్పించే దిశగా రుణాలివ్వాలి

దిశ సమావేశము
తేది: 07-12-2024, ఉ. 10:30 ని.లకు
RICT

నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 7 (జనంసాక్షి)

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు అందించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు,జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వము నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలను గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గంలో రుణమేళాలు నిర్వహించి ఎక్కువ మందికి రుణాలు అందించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ఈ నెల 21న వనపర్తిలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా వృత్తి నైపుణ్యం, రుణ మేళా, జాబ్ మేళాలు నిర్వహించి స్వయం ఉపాధి కల్పించినట్లు తెలిపారు. విద్యా శాఖలో మధ్యాహ్న భోజనం, పాఠశాలలో మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. మిషన్ భగీరథ నీటిని అన్ని పాఠశాలకు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, డి సి సి బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేశవులు,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత, జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు, కౌన్సిలర్లు దిశ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

అధికారులు, కలెక్టర్లు గ్రామాల్లో పర్యటించాలి

ఉద్యోగులను సమన్వయం చేసుకొని వేగంగా పనులు పూర్తి చేయండి

నేషనల్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 7 (జనం సాక్షి)

అధికారులు , కలెక్టర్లు గ్రామాలను విస్తృతంగా పర్యటిస్తే గ్రామాల్లో సమస్యలు అధికారులకు తెలుస్తాయని వాటికి చాలా వరకు పరిష్కరించవచ్చుని లాల్ బహదూర్ నేషనల్ ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి, శ్రీరామ్ తరణికంటి అన్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న ఐఏఎస్ అధికారుల శిక్షణను పరిశీలించడానికి తెలంగాణలో పర్యటిస్తున్న ఆయన శనివారం సంగారెడ్డిలో శిక్షణలో ఉన్న ఐఏఎస్ శిక్షణ అధికారి మనోజ్ శిక్షణను పరిశీలించడానికి సంగారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆయనకు స్వాగతం పలికారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని గురించి కలెక్టర్ వివరించారు.
జిల్లాలో పలు అంశాల గురించి ఆయన ట్రైని కలెక్టర్ మనోజ్ కు బోధించారు. జిల్లాలో సమస్యలు తెలుసుకోవడానికి

గారెడ్డి జిల్లా
GAR DDY DIST CT

అధికారులు కలెక్టర్లు గ్రామాల్లో తరచు పర్యటించాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలను గురించి ఆరా తీశారు శానిటేషన్, పార్కింగ్, పబ్లిసిటీ, పట్టణ లలో ప్రధాన కూడళ్ళ వద్ద చెత్త వేసే స్థలాలు తగ్గించడానికి తీసుకున్న చర్యలను గురించి, మురికి వ్యర్థాలు చెరువులకు చేరకుండా తీసుకున్న జాగ్రత్తలు పై జిల్లా కలెక్టర్ కు,ట్రైని కలెక్టర్ కు, అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. మున్సిపల్ కార్మికులను ప్రోత్సహించే విధానం విధి నిర్వహణలో ఉద్యోగులతో ఎలా మసులుకోవాలి, వారితో సమన్వయంతో పనిచేసి వారికి అర్థమయ్యే విధంగా వివరించడం ద్వారా సత్ఫలితం పొందవచ్చు అన్నారు.జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, డిసెంబరు 07(జనంసాక్షి)

లోవోల్టేజీ సమస్యను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండల విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్నినిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ లోవోల్టేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను తొలగించాలని అన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్య జటిలమైందని దానిని నివారించేలా అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు, గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించి, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు, వ్యవసాయ కనెక్షన్లు లేకపోవడంతో వైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ స్తంభాలు నాటాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డిఈ గణేష్, ఏ డి ఈ అనిల్ కుమార్, ఏఈ నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి దేవరుప్పుల కాంగ్రెస్ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరామ్, పాల్గొన్నారు,

కర్ణాకర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి

పెబ్బేరు డిసెంబర్ 7 (జనం సాక్షి)

పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సోషల్ మీడియా వారియర్ కర్ణాకర్ నాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం సోషల్ మీడియా మండల కన్వీనర్ వడ్డే రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు . బాధ్యత కుటుంబానికి పార్టీ తరఫున వారి కుటుంబ సభ్యులను అన్ని విదాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.వారికి నగదు రూపేనా ఆర్థిక సహాయాన్ని అందించారు. మాజీ మంత్రి తో పాటు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి రఘుపతి రెడ్డి ముఖ్యనాయకులు పెద్దింటి వెంకటేష్ రాజశేఖర్ సాయినాథ్ మధు మొగులయ్య గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు బీచుపల్లి మద్దిలేటి అంజి రవి గుణసాగర్ భాస్కర్ అంజి శ్రీనివాసులు మన్యం కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వివరాలను నమోదు చేయడం కీలకం...

ఎలాంటి పొరపాట్లు తావివ్వద్దు... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు బ్యూరో,డిసెంబర్ 7 (జనం సాక్షి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులను గుర్తించడానికి ఇండ్ల స్థలాల వివరాల నమోదు కీలకమని, నమోదు సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఇంచార్జ్ సంపత్ రావు తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లు,ఎంపీడీవోలు,ఎంపీఓలు,గ్రామ కార్యదర్శులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి స్థలాన్ని పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను,లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలను సేకరించాలని సూచించారు.లబ్ధిదారులు ఇండ్ల వద్ద లేని పక్షంలో వలస వెళ్లిన వారికి సెల్ ఫోన్ ద్వారా వివరాలను సేకరించాలని,వివరాల సేకరణను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు.నిర్దేశించిన గడువు లోగా వివరాలను సేకరించాలని,ఎలాంటి తప్పులు లేకుండా పూర్తిచేయాలని అన్నారు. సేకరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని,ఆన్లైన్లో నమోదు చేసే సమయం లో ఎలాంటి సమస్య తలెత్తిన సంబంధిత ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామాలలో చేపట్టిన వివరాల సేకరణ పూర్తి సమాచారాన్ని ఎప్పటికి అప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో తహసీల్దార్లు,ఎంపీడీవోలు,గ్రామ కార్యదర్శులు ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

బిజినేపల్లి (జనంసాక్షి)

తాండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్ర సమీపంలో గల తాండాలో ఎస్ డిఎఫ్ 8 లక్షల నిధుల నుండి నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అందరి సహకారంతో గిరిజన తండాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్దామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి రైతులకు రుణమాఫీ, ఉచిత బస్సు పథకం, ఉచిత విద్యుత్ పథకం, ప్రజలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా తదితర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు. తండాలలో ఉన్న మౌలిక వసతులను త్వరలో ఏర్పాటు చేస్తామని తాండవాసులకు భరోసా ఇచ్చారు. అనంతరం తండాలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ కవిత, తాసిల్దారు శ్రీరాములు, ఎంపీడీవో కథలప్ప, ఏఈ జిలాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, భగవంతు గౌడ్, వెంకట్ స్వామి, కొండ నాగేష్, తిరుపతయ్య, సైదులు, నసిర్. ముక్తార్, హరీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పండ్ల పష గోవిందు నాయక్, మస్కూరి బంగారయ్య, ఖలీల్, వాల్య నాయక్, తదితరులు ఉన్నారు.

కేంద్రప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి

ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 7 (జనం సాక్షి) :

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని కేసలాపూర్ గ్రామపంచాయతీలో ఎన్ఆర్ఇజిఎస్ నిధతో నిర్మించే అంగన్వాడి కేంద్రం, పాఠశాల ప్రహరీ గోడకు ఎమ్మెల్యే స్థానిక బిజెపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా దివాలా తెలిసిందని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక, చేతులు కట్టేసిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పోతురాజుల బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ నర్సింగరావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపర్తి ధనుంజయ్, నాయకులు పురుషోత్తం గౌడ్, చంద్రకుమార్ పాల్గొన్నారు.

మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి

చెన్నూర్, డిసెంబర్ 7 (జనం సాక్షి) :

పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రామగుండం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెఘ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎమ్మెల్యే వివేక వెంకట్ స్వామిని శాలువాతో సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గంలోని పేద ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని గ్రామాలలోని ప్రజలందరూ వినియోగించుకోవాలి అని కోరారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడం జరిగింది గోదావరిఖని మంచిర్యాలకు చెందిన వైద్య బృందం పరీక్షల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రామగుండం అధ్యక్షులు మల్లికార్జున్, సెక్రెటరీ ఎల్లన్న ,కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, జోన్ చైర్మన్ రాజేందర్ ,సీనియర్ సభ్యులు గంగాధర్, తిలక్ ,వీరేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిల్ట్ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదుకోవాలి

బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో మేము తీవ్రంగా నష్టపోయాం : బిల్ట్ కార్మికులు

మంగపేట, డిసెంబర్ 07(జనంసాక్షి)

: బిల్ట్ కర్మాగారం మూతపడంతో ఎటువంటి జీవనోపాధిలేక అనారోగ్య సమస్యలతో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికులు వాపోయారు. శనివారం మండలంలోని కమలాపురం అంబేద్కర్ విగ్రహం వద్ద బిల్ట్ కార్మికులు సమావేశమై తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక ప్రకటన విడుదల చేశారు.గత 2014 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని తిరిగి బిల్టు కర్మాగారాన్ని తెరిపిస్తామని ఎన్నో రకాల మోసపూరిత హామీలను ఇచ్చారని అలాగే తీరా అధికారంలోకి వచ్చి కూడా కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని కార్మికులు ఆవేదన వ్యక్తపరిచారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి కార్మికులకు చేసింది ఏమీ లేదని అన్నారు. బిల్ట్ కర్మాగారం మొత్తానికి మూత పడక ముందు అప్పటి బిఆర్ఎస్ నాయకులు కడియం శ్రీహరి, అజ్మీర సీతారాం నాయక్ లు వచ్చి బిల్ట్ గెస్ట్ హౌస్ లో కార్మికులతో సమావేశం అయ్యి కార్మికులు ఎవరు భయపడొద్దని కార్మికులను బిఆర్ఎస్ ఆదుకుంటుందని సమస్యను కెసిఆర్ వద్దకు తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారన్నారు. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 350 కోట్లు బిల్ట్ కర్మాగారాన్ని తెరిపించడానికి సబ్సిడీ కింద మంజూరు చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా కార్మికులకు గాని కార్మాగారానికి కానీ ఇవ్వలేదని ఆరోపించారు. పదేళ్లపాటు కార్మికులను తమ చుట్టూ తిప్పుకున్నారు కానీ కార్మికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తపరిచారు.గత 2023 సంవత్సరంలో వచ్చినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బిల్ట్ కర్మాగారాన్ని తెరిపిస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారంమే అధికారంలోకి రాగానే బిల్ట్ కార్మికులపై, కార్మాగారంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి కర్మాగారాన్ని ఐటిసి యాజమాన్యానికి విక్రయించినట్టు తెలిపారని అలాగే త్వరలోనే మళ్ళీ పరిశ్రమను పునరుద్ధరిస్తామని ప్రకటన చేశారని బిల్ట్ కార్మికులు తెలిపారు. అయితే బిల్ట్ కార్మాగారం పునరుద్ధరణ చేసే ముందే నష్టపోయిన 650 మంది కార్మికులను అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరారు. కొందరు నాయకులు తమ వక్రబుద్ధితో జేఏసీ ని ఏర్పాటుచేసి ఆ నాయకులు, బిల్ట్ యాజమాన్యంతో కలిసి తమకు రావాల్సిన డబ్బులను రానీయకుండా వాళ్లే పంచుకున్నారని అలా చేయడం వల్లనే మేము ఈరోజు తమ కుటుంబాలతో సహా రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంపై రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ చూపి మమ్ముల్ని ఆదుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు చేర్చాలి

మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వజ్రెష్ యాదవ్

శామీర్ పేట్ (జనంసాక్షి)

యువజన కాంగ్రెస్ మూడు చింతలపల్లి మండల అధ్యక్షుడిగా ర్యాకల శ్రీకాంత్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా శనివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత మరింత పార్టీ కోసం కష్టపడి యువతకు ఆదర్శం గా నిలబడాలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణుగోపాల్, మాజీ వార్డు సభ్యులు ర్యాకల రాజేంద్రప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జర్రిపోతుల నరసింహులు, వంగ భూపాల్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, రాంపల్లి హరి బాబు, మేడిపల్లి బాలరాజ్, శ్రీకాంత్ గౌడ్, మేడిపల్లి లచ్చయ్య, మేడిపల్లి రాజు, ఉద్దమర్రి శ్రీనాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)

: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 7వ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, డీఈఓ రాజేందర్, కౌన్సిలర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయక శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు పట్టుదలతో, ఇష్టంగా చదవాలని, ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. శాస్త్రీయ దృక్పథమే సమాజాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకుపోగలదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సాధించలేనిది ఏదీ లేదని, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాల ఉన్నతమైనదని అన్నారు. రానున్న వారం రోజుల్లో వసతి గృహ విద్యార్థులకు దాదాపు 10 వేల మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ, అలాగే వేడినీళ్ల సౌకర్యం అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. వసతి గృహాలు ప్రయివేటు భవనాల్లో నిర్వహించడం వల్ల అక్కడక్కడ కొన్ని సమస్యలు వస్తున్నాయని రానున్న రోజుల్లో ప్రభుత్వ భవనాల్లోకి మార్చనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కాలంలో పాలకులుగా కాకుండా ప్రజలకు సేవకులుగా జవాబుదారి తనంగా పని చేశామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు పేద విద్యార్థులను కొంతమందిని దత్తత తీసుకుని ఉచితంగా విద్యను అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాను శాస్త్రీయ మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు, క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించి ప్రయోగాలు చేసే దిశగా సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సైన్స్ ఫేర్ లో విద్యార్థులు దేశానికి ఉపయోగపడే ఇన్నోవేషన్లు తయారు చేయాలని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు నిర్వహణ వల్ల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ఇన్నోవేషన్ అంశాలు ప్రజలకు ఉపయోగపడేలా వినియోగిస్తామని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్సు రంగాలలో రాణించాలని సూచించారు. ఇక్కడ గెలుపొందిన విజేతలను రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో 57 ఇన్స్పైర్ ఎగ్జిబిషన్లు, 300 లకు పైగా సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. 8 నుండి 10 తరగతి విద్యార్థులకు సీనియర్ విభాగంలోను, 6,7 తరగతుల విద్యార్థులకు జూనియర్ విభాగంలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను వీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, కౌన్సిలర్లు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పాఠశాల విద్యాశాఖ జయశంకర్ భూపాలపల్లి
DLEPC 2023 & DLBVP 2024-25
జిల్లా స్థాయి విద్యా

రాజన్న కోడెలపై వివాదం

- పక్కదారి పట్టాయంటూ బిజెపి,బీఆర్ఎస్ ఆందోళన
- ఈవో కార్యాలయంలో బైఠాయించిన నాయకులు
- మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని డిమాండ్
- కోడెల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగలేదు : ఆలయ ఈవో

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 (జనంసాక్షి) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలకు చెందిన కోడెలు పక్కదారి పట్టాయి అంటూ బిజెపి, బిఆర్ఎస్ నాయకులు శనివారం ఈవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. బిజెపి నాయకులు ఈవో ఛాంబర్ లో బైఠాయించి నినాదాలు చేశారు. ఆగస్టులో వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మునుగొండ గ్రామానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర సొసైటీకి 60 కోడెలు ఇవ్వాలని మంత్రి కొండా సురేఖ లెటర్ ఎండార్స్ చేశారని నాయకులు తెలిపారు. రాంబాబు మంత్రి అనుచరుడికి 60 కోడెలను శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాల నుంచి అందించినట్లు తెలిపారు. అక్కడ విశ్వహిందూ పరిషత్ నాయకులు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా గోశాల్లో 11 కోడలు మాత్రమే ఉన్నాయని మిగిలిన కోడెలను విక్రయించినట్లు పోలీసులు గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భక్తులు అత్యంత విశ్వాసంతో స్వామివారికి కోడే మొక్కులు చెల్లించుకుంటారని, భక్తుల విశ్వాసాన్ని దెబ్బ తీసే విధంగా ఆలయ అధికారులు వ్యవహరిస్తున్నారని రైతుల పేరు చెప్పి ఇతరులకు కోడెలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కోడెలు ఇవ్వాలని లెటర్ ఎండార్స్ చేసిన మంత్రి కొండా సురేఖను భర్తరఫు చేయడంతో పాటు సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఎలాంటి అవకతవకలు జరగలేదు : రాజన్న ఆలయ ఈఓ వినోద్ రెడ్డి

శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ గోశాల నుంచి ఎలాంటి సొసైటీలకు కోడెలు ఇవ్వడం లేదని ఆలయ ఈవో వినోద్ రెడ్డి స్పష్టం చేశారు. కోడెలు పక్కదారి పట్టాయి అంటూ బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేయగా ఈవో వారితో మాట్లాడారు. కోడెలను రైతులకు ఉచితంగా అందించడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఉందన్నారు. కమిటీ ఆదేశాలకు అనుగుణంగా సంబంధిత మండల వ్యవసాయ అధికారి నివేదిక ప్రకారం రైతు నుంచి అండర్ టేకింగ్ తీసుకొని రెండు కోడెలను అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు అందించిన కోడెలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన ఆలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారించి వివరాలు తెలుసుకుంటున్నారన్నారు. రాజరాజేశ్వర సొసైటీకి గోవులు కావాలని ఎండార్స్ చేశారని గోశాలలో ఉన్న గోవులు ఎవరికి ఇవ్వమన్నారు. గోవుల పాలతో స్వామివారికి నిత్యం అభిషేకం నిర్వహిస్తున్నమని చెప్పారు. కోడెలు మాత్రమే భక్తులు మొక్కులు చెల్లించుకుంటారన్నారు. గీసుకొండ పోలీసులు అడిగిన సమాచారం వారికి అందిస్తామన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసి విచారణ చేయాలని కోరుతామన్నారు.

తెలంగాణ ప్లలెల్లో ఇంటర్నెట్ విప్లవం..

DIGITAL
TELANGANA

హైదరాబాద్, డిసెంబర్ 7 (జనంసాక్షి) : పల్లెలే దేశాభివృద్ధి సూచికలు. ఒక దేశం పురోగతిని గ్రామీణ ప్రాంతల్లో ప్రజల జీవన పరిస్థితులు నిర్వచిస్తాయి. తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రం రాష్ట్రం అనేక రకాలుగా ప్రగతి సాధించింది అనేది నిజం. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌళిక సదుపాయాల కల్పన రంగాలలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి సర్కార్ దీనిని ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలో తెలంగాణ గ్రామిణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ విప్లవాన్ని తీసుకురాబోతోంది. ప్రతి ఇల్లు ఇక ఇంటర్నెట్ సౌకర్యాన్ని పొందనుంది. రూ.300కే ఇంటర్నెట్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రంలోని లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించనుంది. ఇది వై÷ కనెక్షన్ లాంటిది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్వర్క్తో పాటు టెలిఫోన్, పలు తెలుగు ఓటీటీలను గ్రామిణ ప్రజలు చూడటానికి వీలుపడుతుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదివారం దీనిని ప్రారంభిస్తారు. తరువాత మిగిలిన గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో భారత్ నెట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రూ.2,500 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద గ్రామాల్లో ప్రతి ఇంటికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు ఫైబర్ నెట్ కనెక్షన్ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను టీ ఫైబర్ సంస్థ తీసుకుంది. ప్రతి ఇంటికి రూ.300కే ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్తో కనెక్షన్ ఇస్తారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చు. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నారు. టీవీనే కంప్యూటర్గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచి సీఎం నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి ఫైబర్ నెట్తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీసుస్టేషన్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్కు అనుసంధానమవుతాయి. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు హైస్పీడ్ బ్రాడ్బ్యాండ్ అనుసంధానంతో పాటు డిజిటల్ సేవలు అందించడమే టీ–ఫైబర్ లక్ష్యం. టీ ఫైబర్ నెట్వర్క్ ఆపరేషన్స్ సెంటర్(టీ–ఎన్వోసీ) నుంచి ఈ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నాం. 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు వీలుగా పనులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు తొలిదశలో 30 వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు చేశాం. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్(పీవోసీ)లో భాగంగా తొలిదశలో మద్దూరు, సంగుపేట్, అడవి శ్రీరామ్పూర్ గ్రామాల్లో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ఈనెల 8న సీఎం రేవంత్రెడ్డి ప్రారంభిస్తారు. నిజానికి, ఈ స్కీంకు సంబంధించి గత సెప్టెంబర్ నుంచే రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది.

తెలంగాణ తల్లి విగ్రహంపై వివాదం

- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి
- హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్
- ప్రజల మనోభావాలు దిబ్బతింటాయని పిటిషన్
- విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి
- హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!

హైదరాబాద్, డిసెంబర్7 (జనంసాక్షి) : తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ – ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది.

స్కూల్ బాత్ రూంలో యాసిడ్?

- రక్తపు వాంతులు చేసుకున్న విద్యార్థులు
- చింతల్లోని శ్రీచైతన్య పాఠశాలలో ఘటన

హైదరాబాద్, డిసెంబర్7 (జనంసాక్షి) : హైదరాబాద్ నగరంలోని చింతల్లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మూడో అంతస్తులో ఉన్న బాత్రూంలో కిందపడిన యాసిడ్ బాటిల్ ఘాటు వాసన రావడంతో విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా విద్యార్థులను స్కూల్? యాజమాన్యం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించింది. సకాలంలో స్పందించి వైద్యం అందించడంతో విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో పాఠశాల ముందు వారు ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో హుటాహుటిన పాఠశాలలో ఉన్న విద్యార్థులను శ్రీ చైతన్య యాజమాన్యం ఇంటికి పంపించింది. 40 నుంచి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతానికి పల్స్ ఆసుపత్రిలో కొందరు విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. మరికొంద మంది విద్యార్థులను ప్రాణాధార ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. పాఠశాల ముందు ఏబీవీపీ విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం, కుత్బుల్లాపూర్లోని చింతల్ శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల భవనం మూడో అంతస్తులో 7,8 తరగతుల విద్యార్థులు తరగతి గదిలో చదువుకుంటున్నారు. అదే సమయంలో బాత్ రూం శుభ్రం చేసేందుకు వాడే యాసిడ్ బాటిల్తో క్లాస్ రూమ్ గోడలు శుభ్రం చేయడంతో ఘాటైన వాసనలు చెలరేగి, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. దాదాపు 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఘాటైన వాసన తట్టుకోలేక కొందరు విద్యార్థులు రక్తంతో వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులకు కనీస సమాచారం ఇవ్వకుండా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆసుపత్రికి తరలించారు. కొందరు తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఇంత ఇబ్బంది కలుగుతున్నా, కనీసం సమాచారం ఇవ్వకపోగా జరిగిన విషయాన్ని దాచిపెట్టి ప్రిన్సిపల్ ఏం కాలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల సమయం ముగియక ముందే పిల్లలను ఇంటికి పంపించడంతో కొందరు తల్లిదండ్రులు ఏం జరిగిందో తెలియక అయోమయంలోకి వెళ్లిపోయారు. సాయంత్రం వరకు కొందరు విద్యార్థులు చికిత్స తీసుకొని, ప్రాణాపాయం లేదని వైద్యులు తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

రిటైర్ కార్మికులకు 33 కోట్ల రూపాయల లాభాల వాటా

- ఈనెల 12న కార్మికుల ఖాతాల్లో జమ
- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

సింగరేణి సంస్థలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో మరియు ఏప్రిల్ 1, 2024 నుంచి సెప్టెంబరు 30, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన అధికారులు, కార్మికులకు సంబంధించిన లాభాల వాటా సొమ్మును విడుదల చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఈనెల 12వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్ అయిన 2035 మంది కార్మికులకు లాభాల వాటా కింద మొత్తం 33 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 12న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆర్థిక , సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

ప్రజాపాలన విజయోత్సవాలు

- పివి మార్గ్లో ఫుడ్ ఫెస్టివల్

హైదరాబాద్, డిసెంబర్ 7 (జనంసాక్షి) : ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పీవీ నర్సింహారావు మార్గ్లో నగరంలోని ప్రముఖ హుటల్స్ ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నాయి. ఇవి 9 తేది వరకు కొనసగుతాయి. హైదరాబాద్, మొగలాయి, తెలంగాణా, ఆంధ్ర వంటకాలతో పాటు బేకరి ఐటమ్స్ ఐస్ క్రిమ్ పార్లర్లను విజయోత్సవాల్లో పాల్గోనే సందర్శకుల సౌకర్యార్థం వందకు పైగా ఫుడ్ స్టాళ్లను అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయంగా పేరొందిన హైద్రాబాదీ దమ్ బిర్యానితోపాటు మొగలాయి, జఫ్రాని బిర్యాని పర్యాటకులకు అందిచేదుంకు ప్రముఖ హోటళ్ళయిన ప్యారడైజ్, పిస్తా హౌజ్, షాదాబ్, డేమియా కబాబ్ తదితర హోటళ్లు తమ బ్రాండ్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. వీటితోపాటు తెలంగాణ వంటకాలుగా పేరొందిన పాలమార్ గ్రీల్, తెలంగాణ విందు, అంకాపూర్ నాటు కోడి, చికెను, ఫుడ్ జాయింట్స్ ను అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ కెఫె, బ్రౌన్ బేర్ బేకరిలు ప్రాంకిల్ మ్యాగి హాట్స్పాట్ కాంటినెంటల్ కాఫీ, ప్రాంకి అండ్ రోల్స్, మొమోస్ అండ్ ప్రైస్ తో పాటు గోకుల చాట్ కూడ తమ సంస్థ ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేసారు. వీటి,తో పాటు ఆగ్రా చాట్ అండ్ స్వీట్స్ ఐస్ కంనష్పన్ ఎం బైట్స్ కూడా ఉంటాయి.

పదేండ్లు అడ్డగోలుగా ప్రజాధనాన్ని లూటీ చేసి

ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు

- కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, డైనమిక్ లైటింగ్ సిస్టం, ఇందిరా చౌక్ నిర్మాణ పనుల్లో కోట్లాది.. అవినీతి
- గడచిన ఐదేళ్లు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూపాయి నిధులు తీసుకురాని దద్దమ్మ బండి సంజయ్
- కలిసికట్టుగా ఉండి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం.
- కేంద్రమంత్రి బండి సంజయ్ , ఎమ్మెల్యే గంగుల కమలాకర్లపై సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఫైర్

TELANGANA RISING
ప్రజాపాలన
ప్రజా విజయోత్సవాలు

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07 (జనంసాక్షి) : గడచిన ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక కుళ్లు కుతంత్రాలతో చేస్తున్నటువంటి అబద్ధాల ప్రచారాలను ఖండించాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. డిసిసి కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలన విజయసంకల్ప సభ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన నరేందర్ రెడ్డి బిఆర్ఎస్, బిజెపి నాయకుల పై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి కార్పొరేటర్లు గతంలో కాంగ్రెస్ వారేనని మీకు ఉన్నటువంటి అనుభవాన్ని పార్టీ ఆయా డివిజన్లో బలోపేతం దిశగా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా ఉన్న గంగుల కమలాకర్ రూపాయి పనికి 100 రూపాయలు ప్రభుత్వ ధనాన్ని లూటీ చేసిన ఘనుడే ఈరోజు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నాడని, మున్సిపల్ కార్పొరేషన్ సొమ్మును పందికొక్కుల మెక్కి కూర్చున్న చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చూడలేకపోతున్నాయని దుయ్యబట్టారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జ్, డైనమిక్ లైటింగ్ సిస్టం ఈరోజు కళా విహీనంగా మారడానికి కాంగ్రెస్ పార్టీ కారణం కాదని, గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్నప్పుడు, అశాస్త్రీయంగా, నాసిరకంగా జరిగిన పనులేనని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పాపాలకు నిదర్శనమన్నారు. ఇందిరా చౌక్ సుందరీకరణ నిర్మాణాల్లో ఇష్టానుసారంగా అంచనాలు పెంచేసి కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని గుమ్మి కింద పందికొక్కుల మెక్కిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులదన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని తెలిపారు. అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం పని చేద్దామని, మన లక్ష్యం ఒకటేనని టిఆర్ఎస్ పార్టీ గత 9సంవత్సరాలలో చేసిన అవినీతి భాగోతాలను ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ఎంపీగా ఉన్న బండి సంజయ్ గడచిన ఐదు సంవత్సరాలలో ఒక్క రూపాయి నిధులు తేకపోగా, ఇప్పుడు ఏడాది కాలంగా మంత్రిగా ఉండి కూడా కరీంనగర్ జిల్లాకు ఏం నిధులు తీసుకొచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీగా ఉన్నప్పుడు నిధులు తీసుకురావడం సాధ్యం కానీ బండి సంజయ్ కి, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కూడా సాధ్యం కాదా అని ప్రశ్నించారు. లేకుంటే దేశానికి ప్రధానమంత్రి అయ్యాక తీసుకువస్తావని అనుకుంటున్నావా అని ఎద్దేవా చేశారు. కరీంనగర్ జిల్లాకు రూపాయి నిధులు తీసుకురాని ఎంపీగా ఘనత దక్కించుకున్న బండి సంజయ్, కాంగ్రెస్ పార్టీ మీద చార్జిషీట్ పేరుతో రావడం సిగ్గుచేటన్నారు. గడచిన ఏడాది కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ సైనికులు అహర్నిశలు కృషి చేసి కలిసికట్టుగా పదునైన మెట్టుగా ప్రజల తరికి చేర్చాలని పిలుపునిచ్చారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఏడాది ప్రజా పాలనలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని మాజీ మంత్రి ప్రజా పాలన విజయోత్సవాల కరీంనగర్ ఇన్చార్జ్ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన విజయ సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ... త్వరలో చేయూత కింద సామాజిక పింఛన్లను పెంచడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లను సైతం ప్రభుత్వం ఒక నియోజకవర్గానికి 3500 చొప్పున దాదాపు తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల 6వేల ఇండ్లను మంజూరు చేయబోతుందన్నారు. రాబోయే 15సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వ పనితీరే నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ , మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఏండి తాజ్, సమద్ నవాబ్, పులి ఆంజనేయులు గౌడ్, కొరివి అరుణ్ కుమార్, మడుపు మోహన్, గడ్డం విలాస్ రెడ్డి, పురం రాజేశం, రాచకొండ ప్రభాకర్, మల్యాల సుజిత్ కుమార్, అబ్దుల్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

అశ్రునివాళి
అనురాగం, ఆప్యాయత, మంచితనానికి
మారుపేరుగా నిలిచిన
మీ నిష్క్రమణం మాకు తీరని లోటు
మీ జ్ఞాపకాలు మా మదిలో
ఎల్లప్పుడు మెదులుతూనే
ఉంటాయి. మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరలని
భగవంతున్ని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో...
కుటుంబ సభ్యులు
కీ।।శే।। గరికపాటి రాఘవయ్య గారు
మరణం : 28-11-2024
సహచరిణి :
గరికపాటి వెంకటరత్నమ్మ
కుమార్తెలు - అల్లుళ్లు :
చల్లా సత్యావతి - వెంకటరామారావు
బోయపాటి నాగశిరోమణి-అప్పారావు(లేటు)
మునగాల సంధ్యారాణి - వెంకటేశ్వరరావు
కుమారులు - కోడళ్లు :
గరికపాటి వెంకటరావు-అన్నపూర్ణ
గరికపాటి ఆంజనేయప్రసాద్-నాగమణి
మరియు మనుమలు, మనుమరాండ్రు
పెద్ద కర్మ : ది.08-12-2024 ఆదివారం
స్థలం : మా స్వగృహం సాయిబాబా టెంపుల్ రోడ్, కరుణగిరి ఎదురుగా, కేంద్రీయ విశ్వవిద్యాలయం దగ్గర, ఖమ్మం.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370